ఈనాడు విశాఖపట్నం

సిటీ | మంగళవారం 2 జనవరి 2018 | 16 పేజీలు



ఫలం సిద్ధిరస్తు...

ఎంవీపీ కాలనీ సెక్టార్-6లోని వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఫలాలతో అలంకరణ

మద్యం మత్తులో ఘర్షణ

అక్కిరెడ్డిపాలెంలో రాడీషీటర్ హత్య

2లో

'తెల్ల'బోతున్నారా?



మధ్య పేజీల్లో

ఇటీవల విశాఖ నుంచి హైదరాబాదుకు వెళ్లాల్సిన బస్సు ఆలస్యంగా బయల్దేరిందని డ్రైవరును ప్రయాణికులు ప్రశ్నించారు. అంతే అతను ఎన్‌ఏడీ కూడలిలో బస్సును వదిలేసి వెళ్లిపోయాడు. అత్యవసర పనులున్నవారు వేరే బస్సులను పట్టుకుని వెళ్లగా.. మిగిలినవారు ఇంటికెళ్లిపోవాల్సి వచ్చింది.



ఇటీవల ఎన్‌ఏడీలో నిలిచిపోయిన బస్సు

కాసులు వారికి.. కష్టాలు జనానికి

ఈనాడు - విశాఖపట్నం

✦ హైదరాబాద్ నుంచి విశాఖ వస్తున్న ఓ ప్రైవేటు బస్సు వేకువజామున రాజమహేంద్రవరంలో మొరాయించింది. ప్రత్యామ్నాయం చూపాల్సిన సిబ్బంది చేతులెత్తేశారు. డబ్బులు వెనక్కి ఇమ్మంటే విశాఖలోని రామాటాకీస్ సమీపంలోని కార్యాలయాన్ని సంప్రదించాలన్నారు. ఎలాగోలా విశాఖ చేరుకున్న బాధితులు.. తీరా కార్యాలయానికి వెళ్తే.. రేపు.. ఎల్లుండని.. తిప్పించి వారం పోయాక.. డబ్బులిచ్చారు.

✦ విశాఖ నుంచి హైదరాబాద్‌కు ప్రయాణికులు ఓ ప్రైవేటు బస్సు టిక్కెట్లు తీసుకున్నారు. సాయంత్రం 5.30 గంటలకు రావాల్సిన బస్సు 7.30 గంటలైనా రాలేదు.. 8.30.. 9 ఇలా ప్రయివేటు నిర్వాహకులు సమయం పెంచుకుంటూపోయారు. చివరకు బస్సు రాలేదు. ఇదేంటని ప్రయాణికులు అడిగితే.. బస్సు మరమ్మతుకు గురైందని, ప్రత్యామ్నాయం చూసుకోవాలని.. ఛార్జీ బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తామని తీరిగ్గా సెలవిచ్చారు. పలుమార్లు నిర్వాహకులను అడిగితే నెల రోజులకు డబ్బు జమ చేశారు.

ప్రయివేటు ఆపరేటర్ల నిర్వాకం కారణంగా ప్రయాణికులకు ఎదురవుతున్న ఇబ్బందుల్లో ఇవి కొన్ని మాత్రమే. సాధారణ రోజుల్లోనే ఇలా ఉంటే.. పండగ రోజుల్లో అయితే చుక్కలు చూపిస్తున్నారు. అనుమతుల్లేని, సామర్థ్యం లేని బస్సులతో ప్రయాణికుల సహనాన్ని పరీక్షిస్తున్నారు. చివరి నిమిషంలో ఇష్టానుసారం ధరలు పెంచేస్తున్నా.. అధికారుల సాదాసీదా చర్యలు వారినేమీ అడ్డుకోలేకపోతున్నాయి.

మా రూటు.. సప'రేటు'

విశాఖ నుంచి విజయవాడ, గుంటూరు, హైదరాబాద్ తదితర దూర ప్రాంతాలకు 60 వరకు కాంట్రాక్టు క్యారేజీ బస్సులు (ప్రైవేటు) తిరుగుతున్నాయి. పండగ రోజుల్లో ఈ సంఖ్య 70 నుంచి 80కు చేరుతోంది. అప్పటివరకు పక్కన పెట్టేసిన వాహనాలను డిమాండును అడ్డం పెట్టుకుని బయటకు తెస్తున్నారు. అనుమతుల్లేని ఇతర రాష్ట్ర సర్వీసులను కూడా రప్పిస్తున్నారు. ఈ క్రమంలో నిబంధనలను అతిక్రమిస్తున్నారు.

★ గతేడాది నిబంధనల అతిక్రమణపై రవాణా శాఖ 1,743 కేసులు నమోదు చేసి రూ. 36.71 లక్షలు కాంపౌండింగ్ రుసుము వసూలు చేసింది. రూ. 26.01 లక్షలను పన్ను రూపంలో వసూలు చేసింది.

★ సంక్రాంతి రద్దీ దృష్ట్యా ఆన్‌లైన్ టిక్కెట్లను కొన్ని ఏజెన్సీలు బ్లాక్ చేయించి అధిక ధరలకు విక్రయిస్తున్నాయి. బుక్ చేసిన ...మిగతా 10లో

నేటి నుంచి జన్మభూమి మా ఊరు

● రెవెన్యూ డివిజన్లకు నలుగురు ప్రత్యేక అధికారుల నియామకం

● గ్రామసభల్లో 21 వేల రేషనుకార్డులు, 30 వేల పింఛన్ల పంపిణీ



న్యూస్‌టుడే - వన్‌టౌన్

నగరం సహా జిల్లా వ్యాప్తంగా మంగళవారం నుంచి జన్మభూమి - మా ఊరు అయిదో విడత కార్యక్రమం మొదలవుతోంది. 925 పంచాయతీలు, జీవీఎంసీ, అనకాపల్లి, యలమంచిలి, నర్సీపట్నం పురపాలక సంఘాల్లోని 190 వార్డుల్లో యంత్రాంగం గ్రామసభలను నిర్వహించనుంది. ఈ మేరకు కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ కార్యాచరణ సిద్ధం చేశారు. గ్రామసభల్లో అనుసరించాల్సిన విధానాలు, నిర్వహణ తీరుపై ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలను యంత్రాంగం క్షేత్ర స్థాయికి చేరవేసింది.

★ గత నాలుగు విడతల జన్మభూమి సభల్లో జిల్లావ్యాప్తంగా యంత్రాంగానికి అందిన వినతులు 3,65,544. ఇందులో పరిష్కారమైనవి 3,63,667. పెండింగులో ఉన్నవి 1877.

★ అత్యధికంగా గృహనిర్మాణశాఖ పరిధిలో 97198 వినతులందాయి. పౌరసరఫరాల ...మిగతా 10లో

ప్రత్యేకతలు

✦ ఉదయంపూట గ్రామ సభ, మధ్యాహ్నం నుంచి రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలపై సదస్సులు

✦ వీటిల్లో ప్రజలను భాగస్వాములుగా చేయడం

✦ సభల కోసం మండలస్థాయిలో ప్రత్యేకాధికారుల నియామకం

✦ మండలానికి రెండు చొప్పున ప్రత్యేక బృందాల ఏర్పాటు

✦ నగర పరిధిలో జోనల్ కమిషనర్ల ఆధ్వర్యంలో ఆరు బృందాల నియామకం

✦ మొత్తం 94 బృందాల ఆధ్వర్యంలో 2936 రెవెన్యూ గ్రామాలు, 190 వార్డుల్లో గ్రామసభలు

✦ కార్యక్రమ నిర్వహణ కోసం ప్రభుత్వం విడుదల చేసిన మొత్తం రూ. కోటి

✦ పేదలకు 21 వేల రేషన్‌కార్డులు, 30 వేల సామాజిక పింఛన్ల పంపిణీ

✦ గత నాలుగు విడతల జన్మభూమి సభల్లో వచ్చిన వినతులు, పరిష్కారంపై అధికారులు గ్రామస్థాయి నివేదికలను సిద్ధం చేశారు. వీటిని తాజా సభల్లో వెల్లడిస్తారు.

✦ అర్హులైన వారికి పట్టాల పంపిణీ.

జాతీయ మెరైన్ మ్యూజియంగా మారనున్న యుద్ధనౌక

15 నెలల్లో ప్రాజెక్టు పూర్తికి సర్కారు కసరత్తు



విరాట్ వస్తోంది

ఈనాడు - విశాఖపట్నం

కురుసుర జలాంతర్గామి... టీయూ 142 యుద్ధ విమానం.. పర్యాటకంగా విశాఖ నగర కీర్తిని రెపరెపలాడిస్తున్నాయి...

ఇక ఐఎన్ఎస్ విరాట్ యుద్ధనౌక కూడా విశాఖ ఒడికి చేరనుంది. ఇందు కోసం రాష్ట్ర ప్రభుత్వం కార్యాచరణలోకి దిగింది. భారత నౌకాదళ సేవల నుంచి నిష్క్రమించిన ఈ యుద్ధ నౌకను విశాఖ సాగర తీరంలో పర్యాటక ప్రదర్శనశాలగా ఏర్పాటు చేసేందుకు 15 నెలల గడువును నిర్దేశించుకుంది.

ఈ నౌకను జాతీయ స్థాయి మెరైన్ మ్యూజియంగా అభివృద్ధి చేయాలన్న ప్రతిపాదనకు పర్యాటక వారసత్వ బోర్డు ఆమోద ముద్ర వేసింది.

మహా నగర పరిధిలోని రుషికొండ.. భీమిలి.. మంగమూరిపేట, మూలకుద్దు.. తదితర సాగర తీర ప్రాంతాలు విరాట్‌ను కొలువుదీర్చేందుకు అనువైన ప్రాంతాలుగా పర్యాటకశాఖ ప్రాథమిక అంచనాకు వచ్చింది. ఇక్కడి భౌగోళిక, వాతావరణ పరిస్థితులపై ప్రత్యేక అంచనాకు వచ్చేందుకు సర్వే కూడా చేసింది. దిల్లీలోని కేంద్ర సాంస్కృతిక, పర్యాటక మంత్రిత్వశాఖ ఉన్నతాధికారులతో పలుమార్లు సమావేశమైన రాష్ట్ర అధికారులు విశాఖ ...మిగతా 10లో

అక్కిరెడ్డిపాలెంలో రౌడీషీటర్ హత్య

★ మద్యం మత్తులో ఘర్షణ
★ పోలీసుల అదుపులో నలుగురు అనుమానితులు

అక్కిరెడ్డిపాలెం, న్యూస్‌టుడే: నూతన సంవత్సర వేళ ఆదివారం అర్ధరాత్రి దాటాక ఒంటిగంట సమయంలో అక్కిరెడ్డిపాలెంలోని మల్లమ్మ పేరంటాల గుడి ప్రాంతంలో రౌడీషీటరు షేక్ కుమార్ (24) హత్యకు గురయ్యాడు. మద్యం మత్తులో ఘర్షణ ఈ హత్యకు దారి తీసిందని పోలీసులు చెప్పారు. గాజువాక పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గాజువాకకు చెందిన షేక్‌కుమార్ ఆదివారం రాత్రి మద్యం సేవించి అక్కిరెడ్డిపాలెం వైపు వెళ్తుండగా గాజువాక పోలీసులు డ్రంకన్ డ్రైవ్‌లో పట్టుకుని వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. అనంతరం అతను తన స్నేహితుడి మోటారు సైకిల్‌పై అక్కిరెడ్డిపాలెంలోని మల్లమ్మ పేరంటాల గుడి పక్కకు వెళ్లాడు. అక్కడ మద్యం సేవిస్తుండగా.. అదే సమయంలో మరో నలుగురు యువకులు మద్యం మత్తులో ద్విచక్ర వాహనంపై వేగంగా వచ్చి సడన్ బ్రేక్ వేశారు. దీంతో షేక్‌కుమార్ వారితో వాగ్వాదానికి దిగాడు. ఇది ఘర్షణకు దారి తీసింది. ఆ యువకులు కుమార్ తలపై రాళ్లతో బలంగా కొట్టడంతో భారీగా రక్తస్రావమయింది. స్థానికులు వెంటనే స్పందించి కుమార్‌ను కేజీహెచ్‌కు తరలించారు. అక్కడ అతను మృతి చెందాడు. విషయం తెలుసుకున్న గాజువాక పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని విచారణ ప్రారంభించారు. ఏసీపీ రామ్మోహన్‌రావు, సీఐ ఇమ్మానుయేల్ రాజు, ఎస్ఐలు శ్రీనివాస్, మన్మధరావు, అశోక్‌చక్రవర్తి పరిసర ప్రాంతాల వారిని విచారించారు. సీఐ ఇమ్మానుయేల్‌రాజు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



ప్రమాద స్థలంలో షేక్‌కుమార్



షేక్ కుమార్ (పాతచిత్రం)



సంఘటన స్థలంలో పరిశీలిస్తున్న క్లూస్‌టీం సిబ్బంది

కుమార్‌పై మూడు స్టేషన్లలో కేసులు

షేక్ కుమార్‌పై 2010 నుంచి పలు కేసులున్నాయని సీఐ ఇమ్మానుయేల్ రాజు తెలిపారు. గాజువాక, కంచరపాలెం, హార్బర్ స్టేషన్లలో దొంగతనాలు, హత్యాయత్నాల కేసులు నమోదయ్యాయన్నారు. చాలాకాలంపాటు కంచరపాలెంలో ఉన్న కుమార్ ప్రస్తుతం గాజువాకకు మకాం మార్చాడని చెప్పారు. తల్లి లంకెలపాలెంలో ఉంటోందన్నారు. కుమార్ నేర ప్రవృత్తితో సైకోలా ప్రవర్తించేవాడన్నారు. ఇటీవల కుమార్‌పై రౌడీషీట్ తెరిచామని చెప్పారు. 20 రోజుల క్రితం అతనిపై హత్యాయత్నం జరిగిందని, ఇప్పుడిప్పుడే గాయాల నుంచి కోలుకుంటున్నాడని సీఐ చెప్పారు. మద్యం మత్తులో జరిగిన ఘర్షణ వల్లనే అతను చనిపోయాడని తెలిపారు. నలుగురి అనుమానితుల్ని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నామన్నారు.

తాగుబోతులకు అడ్డా...

అక్కిరెడ్డిపాలెం మల్లమ్మ పేరంటాల గుడి ఆవరణ తాగుబోతులకు అడ్డాగా మారిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వేర్వేరు ప్రాంతాలకు చెందిన వారు సాయంత్రమైతే చాలు ఆవరణకు చేరుకొని మద్యం సేవిస్తుంటారని చెప్పారు. మహిళలు, పిల్లలు తిరగలేని పరిస్థితి ఉంటోందని, మహిళలను అసభ్యపదజాలంతో తాగుబోతులు దూషిస్తున్నారని ఆవేదన చెందారు. ఒక పక్క విశాఖ డెయిరీ గోడ, మరో పక్క తుప్పలు ఉండటంతో జనసంచారం తక్కువగా ఉంటుందని దీంతో తాగుబోతుల స్థలంగా మారిందన్నారు. రౌడీషీటర్లు కూడా ఇక్కడికి వస్తుండడంతో భయాందోళన చెందుతున్నామని ఒక మహిళ ఆవేదనతో చెప్పారు. పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేసి స్థానికులకు రక్షణ కల్పించాలని కోరారు.

భద్రతలో విశాఖ ఉక్కు భేష్

ఉక్కునగరం, న్యూస్‌టుడే: విశాఖ ఉక్కు కర్మాగారం 2017 సంవత్సరంలో ప్రమాద రహిత కర్మాగారంగా రికార్డు సృష్టించడం భద్రాత విభాగం పనితీరుకు నిదర్శనమని ఉక్కు ఈడీ (వర్క్స్) ఒ.ఆర్.రమణి ప్రశంసించారు. నూతన సంవత్సరం సందర్భంగా సోమవారం తనను కలిసిన భద్రత విభాగం అధికారులనుద్దేశించి ఆయన మాట్లాడారు. 2017లో ఎవరూ మృతి చెందకపోవడం అభినందనీయమన్నారు. 2004లో ఇలాంటి ఘనత సాధించామని, మళ్లీ ఇన్నాళ్లకు అది సొంతమైందని పేర్కొన్నారు. భద్రత విషయంలో అంతర్జాతీయ ప్రమాణాలకు చేరువగా విశాఖ ఉక్కు చేరుకోనుండటం హర్షణీయమన్నారు. కార్యక్రమంలో ఎం.ఎస్.వి.కృష్ణయ్య, బయ్యే మల్లయ్య, రంగారావు, శివప్రసాద్, శ్రీనివాసు, ఎస్.శ్రీనివాసు తదితరులున్నారు.



భద్రత విభాగం అధికారులను అభినందిస్తున్న ఈడీ(వర్క్స్) ఒ.ఆర్.రమణి

అందుబాటులో 38 సేవలు

ఈ ప్రగతి ద్వారా లభ్యం


ఆన్‌లైన్‌లో రవాణా

ప్రజా సేవలో ఉన్న ప్రతి శాఖనీ ఆన్‌లైన్ దిశగా రాష్ట్ర ప్రభుత్వం తీసుకువెళుతోంది. దీనివల్ల వివిధ పనుల కోసం కార్యాలయాల చుట్టూ వృథాగా తిరగక్కర్లేదు. అనవసర, అధిక చెల్లింపులు చేయక్కర్లేదు. దళారుల చేతిలో మోసపోనక్కర్లేదు. ఈ ప్రక్రియలో భాగమే... రవాణా శాఖలో అమలవుతోన్న ఈ-ప్రగతి విధానం. గత ఏడాది నుంచీ ఒక్కో సేవను ఆన్‌లైన్‌కు అనుసంధానం చేసుకుంటూ వస్తున్నారు.

మాధవధార, న్యూస్‌టుడే

రవాణా శాఖలో గత ఏడాదిన్నరగా ఆన్‌లైన్ సేవల్ని ప్రారంభించారు. వాహనాల రిజిస్ట్రేషన్ ప్రక్రియ తొలుత ఆన్‌లైన్ అయ్యింది. ఈ పద్ధతి అందుబాటులోకి వచ్చాక, రిజిస్ట్రేషన్‌కు నెలల తరబడి రవాణాశాఖ కార్యాలయం చుట్టూ తిరగాల్సిన బాధ తప్పింది. ఇప్పుడు వాహనాన్ని కొన్నచోటే రిజిస్ట్రేషన్ చేసేస్తున్నారు. ఈ విధానానికి ప్రజల నుంచి మంచి స్పందన వచ్చింది. గత నెల రోజుల నుంచీ లైసెన్సును ఆన్‌లైన్ ప్రక్రియ ద్వారా నమోదు చేసుకునే వెసులుబాటు కలిగింది. ముందుగా ఎల్‌ఎల్‌ఆర్ పొందిన తర్వాత శాశ్వత లైసెన్సును పొందవలసి ఉంటుంది. గతంలో కేవలం మీ-సేవ కేంద్రాల్లో మాత్రమే స్లాట్ నమోదు చేసుకునే అవకాశం ఉండేది. ఇప్పుడు ఏ నెట్ సెంటర్‌లోనైనా, లేదా మన ఇంట్లోనైనా ఆన్‌లైన్ ద్వారా స్లాట్ నమోదు చేసుకునే అవకాశం కల్పించారు. వివరాల నమోదు, ఫీజుల చెల్లింపు, ఫొటో అప్‌లోడ్... ఇలా ప్రతీదీ ఆన్‌లైన్‌లో నమోదు చేసుకునే అవకాశం గత పక్షం రోజుల నుంచీ కల్పించారు.

మొత్తం 38 సేవలు పూర్తిస్థాయిలో ఆన్‌లైన్‌లో అందుబాటులోకి వచ్చాయి. ప్రజలు ఆన్‌లైన్ ద్వారానే ఫీజులు చెల్లించి వారికి కావలసిన సేవలను పొందవచ్చు. దాదాపు అన్ని సేవలను ఆధార్‌కార్డు అనుసంధానంతో చేశారు. ప్రతి సేవకు సంబంధిత వాహనదారుడి వేలిముద్రను రవాణా శాఖ డివైజ్‌లో తీసుకోవాల్సి ఉంటుంది. దీనిని అంతటా అందుబాటులోకి తెచ్చారు.



ఈ- ప్రగతి ద్వారా

రవాణా శాఖ ఆన్‌లైన్‌లో అందిస్తున్న సేవలన్నింటినీ ఈ- ప్రగతి ద్వారానే చేసుకోవల్సి ఉంటుంది. గతంలో మాదిరిగా విభిన్న పోర్టల్స్‌లో కాకుండా ఈ-ప్రగతి పోర్టల్‌లో సిటిజన్ సర్వీసెస్ ఖాతాలోకి వెళ్లి మనకు కావలసిన సేవలను ఓపెన్ చేసి, దరఖాస్తును పూర్తి చేసుకోవాలి. ప్రతి పనికీ సంబంధిత వాహనదారుడి వేలిముద్రను అనుసంధానం చేశారు. వేలిముద్ర అనుసంధానించే పనిలేకపోతే రవాణా శాఖ సేవలను ఎవరికి వారు తమ స్మార్ట్ ఫోన్ నుంచి, తమ సొంత కంప్యూటర్ల నుంచి చేసుకోవచ్చు. అయితే ఇంకా ఈ విధానం అందుబాటులోకి రాలేదు. రవాణా శాఖకు సంబంధించిన ఆన్‌లైన్ సేవలను ప్రజలకు అందించాలకున్న నెట్ సెంటర్ నిర్వాహకులు రవాణాశాఖ అధికారుల నుంచి డివైజ్‌లను తీసుకోవాల్సి ఉంటుంది. అయితే ప్రస్తుతానికి కొన్ని చోట్ల నెట్ నిర్వాహకులకు రవాణా శాఖ డివైజ్‌లను ఇచ్చామని అధికారులు చెబుతున్నారు. త్వరలో మరి కొంతమందికి ఇవ్వనున్నట్లుగా తెలిపారు.

రవాణాశాఖలో

మొత్తం సేవలు	83
ఆన్‌లైన్ చేసినవి	38

లైసెన్స్‌కు సంబంధించినవి	వాహనానికి సంబంధించినవి
18 సేవలు	20 సేవలు

ప్రజలకు అవసరమైన వాహనాలు, లైసెన్స్‌కు సంబంధించినవే ఎక్కువగా పూర్తిగా ఆన్‌లైన్ అయ్యాయి. త్వరలో మరికొన్ని సేవలు ఆన్‌లైన్‌లో కానున్నట్లుగా అధికారులు చెబుతున్నారు.

కార్యాలయానికి రాకుండా పొందే సేవలు

ఆన్‌లైన్ విధానం ప్రక్రియ ప్రారంభమవ్వడంతో వాహనదారుడు కార్యాలయానికి రాకుండా పలు సేవలను పొందవచ్చు. లైసెన్స్ పునరుద్ధరణ, పేరు, చిరునామా మార్పులు, వాహన బదిలీ, పర్మిట్, వాహన రిజిస్ట్రేషన్, యజమాని హక్కుల మార్పిడి వంటి పలు రకాల సేవల్ని కార్యాలయానికి రాకుండానే పొందవచ్చు. ఇంట్లో కంప్యూటర్‌లోనైనా, బయట నెట్ సెంటర్‌లో సంబంధించి సేవను ఆన్‌లైన్ తమ పూర్తి వివరాలను నమోదు చేసుకొని, వాటికి సంబంధించిన నగదును చెల్లిస్తే సరిపోతుంది. వారం రోజుల్లో మనం చేసుకున్న వివరాలు సక్రమంగా ఉన్నాయో, లేవో రవాణాశాఖ అధికారులు ఆన్‌లైన్‌లోనే పరిశీలించి, మనకు కార్డును ఇంటికి పోస్టల్ ద్వారా పంపిస్తారు.

గతంలో: ముందుగా మీ-సేవలో స్లాట్ నమోదు చేసుకొని వారిచ్చిన తేదీకి గంట ముందు కార్యాలయానికి వెళ్లి దరఖాస్తులను నింపి, ఫొటోలను అతికించి, జీరో చలానా పొంది, గుర్తింపు ఫొటో దిగి, ఆ తర్వాత ఎల్‌ఎల్‌ఆర్ పరీక్షకు హాజరుకావల్సి ఉండేది.

ప్రస్తుతం : గత నెల రోజుల నుంచి లైసెన్స్‌కు సంబంధించి 18 సేవలను ఆన్‌లైన్ చేయడం వల్ల వాహన చోదకుడు నేరుగా ఎల్‌ఎల్‌ఆర్ పరీక్ష కేంద్రానికి వచ్చి పరీక్షకి హాజరుకావచ్చు. ఆన్‌లైన్‌లో ఎల్‌ఎల్‌ఆర్‌కు స్లాట్ పొందాలంటే ఈ- ప్రగతిలో రవాణాశాఖ వెబ్‌సైట్‌ను ఓపెన్ చేసి, ఆధార్ సంఖ్య, పేరు, వివరాలు, చిరునామా నింపి, ఫొటోను అప్‌లోడ్ చేసి, మనకు కావలసిన తేదీకి స్లాట్ పొందవచ్చు. ఇచ్చిన తేదీ, సమయానికి నేరుగా ఎల్‌ఎల్‌ఆర్ పరీక్షకు కేంద్రానికి వచ్చి, మన వేలిముద్రను వేసి, మన వివరాలను సరిపోల్చుకుని పరీక్షకు హాజరై ఎల్‌ఎల్‌ఆర్ పొందవచ్చు. శాశ్వత లైసెన్స్‌కు ఇచ్చిన సమయానికి డ్రైవింగ్ పరీక్షకి హాజరై లైసెన్స్‌ను పొందవచ్చు. ఆన్‌లైన్ స్లాట్ నమోదు చేసుకున్న వాహనదారులు కార్యాలయంలో ఎటువంటి దరఖాస్తును నింపక్కర్లేదు. ఎటువంటి గుర్తింపు ఫొటోనూ దిగక్కర్లేదు.

కళాశాలల వద్ద శిబిరాల ఏర్పాటు

జిల్లాలో జరుగుతున్న రహదారి ప్రమాదాల్లో మృత్యువాత పడుతున్న వారిలో యువత, విద్యార్థులు ఎక్కువ మంది ఉండటంతో ఆన్‌లైన్ సేవలు ప్రారంభమైనప్పటి నుంచీ రవాణాశాఖ ఆధ్వర్యంలో కళాశాలల వద్ద శిబిరాలను ఏర్పాటు చేస్తున్నారు. చాలా మంది యువతీ, యువకులు నిబంధనలు తెలియక ప్రమాదాల బారిన పడుతున్నారు. దీంతో ముందుగా నగరంలో ఉన్న పలు ఇంజినీరింగ్ కళాశాలల్లో ఆన్‌లైన్ పరీక్ష విధానాన్ని అమల్లోకి తీసుకువచ్చారు. దీంతో వారంలో ఓ రోజు నేరుగా కళాశాలల వద్దకు వెళ్లి విద్యార్థులకు నిబంధనలపై అవగాహన కల్పించి, ఆన్‌లైన్ ద్వారా ఎల్‌ఎల్‌ఆర్ పరీక్షలను నిర్వహించి, మంజూరు చేస్తున్నారు.

అన్ని సేవలూ ఆన్‌లైన్‌లోనే..

వాహనదారుడు కార్యాలయం చుట్టూ తిరగకుండా, వారి సౌకర్యార్థం ఆన్‌లైన్ విధానాన్ని తీసుకువచ్చాం. ఇప్పటికే ఆన్‌లైన్ సేవల వల్ల మంచి ఫలితాలు వస్తున్నాయ్. రవాణా శాఖలో దాదాపుగా అన్ని సేవలూ ఆన్‌లైన్ అయ్యాయి. కార్యాలయానికి రాకుండానే సేవలను పొందేలా తగుచర్యలు తీసుకున్నాం. త్వరలో మరిన్ని సేవలు ఆన్‌లైన్ కాబోతున్నాయి. క్షేత్ర స్థాయిలో ఎదురవుతున్న పలు ఇబ్బందులను విశ్లేషించి వాటి పరిష్కారాలకు కూడా చర్యలు తీసుకుంటాం. జిల్లాలో ఉన్న పలు ఇంజినీరింగ్ కళాశాలల్లో ఆన్‌లైన్ ద్వారానే పరీక్షలు నిర్వహించి విద్యార్థులకు ఎల్‌ఎల్‌ఆర్‌ను జారీ చేస్తున్నాం. ముందుకు వచ్చిన పలువురు యువకులతో ఆన్‌లైన్ కేంద్రాలను ఏర్పాటు చేయిస్తున్నాం. రవాణాశాఖలో ఆన్‌లైన్ సేవలు అందించాలనుకున్న నిరుద్యోగులు ఎవ్వరైనా ఉంటే నేరుగా డీటీసీ కార్యాలయంలో సంప్రదించాలి.

– ఎస్.వెంకటేశ్వరరావు, డీటీసీ



ఇంటి నుంచి బయటకెళ్లి తిరిగి ఇంటికొచ్చే వరకు భద్రత లేని రోజులివి. ముఖ్యంగా ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో మహిళా ఉద్యోగులు పెరుగుతున్నారు. వారు విధుల కోసం బయటకు వచ్చినపుడు అనుకోని సంఘటన ఎదురైతే దాన్నుంచి వెంటనే కుటుంబ సభ్యులు, పోలీసులకు (వలంటీర్లు)కు వెంటనే సమాచారం వెళ్లేలా ఓ యాప్‌ను రూపొందించారు కెనడాలో స్థిరపడిన నగరవాసులైన భార్యాభర్తలు.

న్యూస్‌టుడే - ఎంవీపీకాలనీ



భద్రత మీ చేతిలో...

వాచ్‌మై యాప్‌ను రూపొందించిన ఎన్.ఆర్.ఐ.లు

అందరికి ఉపయుక్తంగా ఉండేలా...

విశాఖకు చెందిన భార్యాభర్తలు పి. హేమంత్‌కుమార్ కెనడాలో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లుగా స్థిరపడ్డారు. ఆయన భార్య శ్రీవిద్యాకిరణ్ కొంత కాలం సాఫ్ట్‌వేర్ రంగంలో పని చేసి, ప్రస్తుతం గృహిణిగా ఉన్నారు. ఇంటి నుంచి బయటకెళ్లిన వ్యక్తి అనుకోని పరిస్థితుల్లో చిక్కుకుపోతే.. వారికి రక్షణగా ఉండేలా ఏదైనా యాప్ తయారు చేయాలని భావించారు శ్రీవిద్యాకిరణ్. దీనికి భర్త సహకారం తోడవడంతో 'వాచ్‌మై సేఫ్టీ' పేరుతో ఒక యాప్‌ను రూపొందించారు. దీని విశేషాలను నగర సీపీ యోగానంద్‌కు వివరించారు.



మొబైల్‌లో యాప్‌ను చూపిస్తున్న హేమంత్‌కుమార్, శ్రీవిద్యాకిరణ్

10 నిమిషాల్లో...

ఈ యాప్‌లో కీలకంగా భావించేది వలంటీర్ విభాగం. మనం ఆపదలో ఉన్నట్లైతే వలంటీర్ అనే ఆప్షన్‌లో నమోదైన వారికి వెంటనే సంక్షిప్త సమాచారం అందుతుంది. సుమారు 10 నిమిషాల్లో 5 సందేశాలు వారికి చేరుకుంటాయి. వలంటీరు యాప్‌లో చూడగానే బాధిత వ్యక్తి ఎక్కడున్నది అనేది స్క్రీన్‌పై కనిపిస్తుంది. బాధితుడిని చేరుకోవటానికి మ్యాప్ చూపించటమే కాకుండా కింది భాగంలో చాటింగ్ చేయటానికి అవకాశం కల్పిస్తూ రెండో విండోను సైతం యాప్‌లో ఉంచారు. ప్రతీ రెండు నిమిషాలకు ఆడియో నమోదై అది కుటుంబసభ్యులకు, వలంటీర్లకు చేరుకుంటుంది. తద్వారా వారు తీవ్రతను తెలుసుకునే అవకాశం ఉంటుంది.

యాప్ పనితీరు...

ఈ యాప్‌ను స్మార్ట్‌ఫోనులో ఇన్‌స్టాల్ చేసుకోవాలి. ముందుగా యాప్‌లో మన గురించి ఎవరికి సమాచారం అందించాలో వారి ఫోన్‌నెంబర్లను, మనం నిత్యం ప్రయాణించే మార్గాలను ఇందులో నమోదు చేయాలి. ఉదాహరణకు ఎంవీపీ నుంచి ఆర్టీసీ కాంప్లెక్సుకు వెళ్లి ఉద్యోగం చేసి తిరిగి రావాలనుకోండి.. ఎంవీపీ నుంచి ఆర్టీసీ కాంప్లెక్సుకు రెండు మార్గాలున్నాయి. ఒకటి ఎంవీపీకాలనీ ఇసుకతోట కూడలి, మద్దిలపాలెం కూడలి మీదుగా కాంప్లెక్సుకు చేరుకోవటం ఒక మార్గమైతే, ఎంవీపీ ఉషోదయకూడలి, ఏయూ ప్రధాన గేటు, సిరిపురం మీదుగా ఆర్టీసీ కాంప్లెక్సుకు చేరుకోవటం మరో మార్గం. ఇలా మనం ప్రయాణించే మార్గాలను నాలుగు వరకు యాప్‌లో నమోదు చేసుకోవచ్చు. ఆయా మార్గాల్లో వెళ్లటానికి పట్టే సమయం కూడా నమోదు చేసుకోవచ్చు. ఇందులో నమోదు చేసిన నాలుగు మార్గాలు దాటినా.. నిర్ణీత సమయం దాటిపోయినా ఆ సమాచారం కుటుంబ సభ్యులకు, వలంటీర్లు (పోలీసులకు) వెళ్తుంది.

పోలీసులే.. వలంటీర్లయితే..

ఈ యాప్‌లో కుటుంబ సభ్యుల తర్వాత వలంటీర్ల విభాగానికే ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చారు. ఈ యాప్‌లో వలంటీర్లుగా పోలీసులు ఉన్నట్లైతే ఎక్కువ ప్రయోజనం ఉంటుందని భావించిన భార్యాభర్తలు పోలీసుశాఖను సంప్రదించారు. ప్రజలకు రక్షణ కల్పించే పోలీసుల వద్దే యాప్ ఉన్నట్లైతే ఎక్కువ మందికి ప్రయోజనం పొందుతారని భావించిన వీరిద్దరూ ప్రస్తుతం విశాఖ నగర పోలీసులకు యాప్ విశేషాలను వివరించారు. పోలీసు ఉన్నతాధికారులతో కూడా దీనిపై చర్చిస్తామని హామీ ఇచ్చినట్లు హేమంత్‌కుమార్ తెలిపారు.



యాప్‌లో మొదటి పేజీ

వచామా విశ్వవిద్యాలయంతో ఏయూ విద్యా ఒప్పందం



ఒప్పంద పత్రాలు మార్చుకుంటున్న దృశ్యం

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: ఇథియోపియా దేశానికి చెందిన వచామా విశ్వవిద్యాలయంతో ఆంధ్రవిశ్వవిద్యాలయానికి సోమవారం విద్యా ఒప్పందం కుదిరింది. ఆ దేశంలోని విశ్వవిద్యాలయాలకు అవసరమైన మార్గదర్శకత్వాన్ని అందించేందుకు ఏయూ సిద్ధంగా ఉందని ఏయూ వీసీ ఆచార్య నాగేశ్వరరావు పేర్కొన్నారు. వచామా విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు అదానేహైలే, ఏయూ రిజిస్ట్రారు ఆచార్య ఉమామహేశ్వరరావు విద్యా ఒప్పందంపై సంతకాలు చేసి పరస్పరం ఒప్పంద పత్రాలను మార్చుకున్నారు. అదానిహైలే మాట్లాడుతూ రెండు విశ్వవిద్యాలయాల ఆచార్యులు, పరిశోధన రంగాల్లో పనిచేస్తారన్నారు. కార్యక్రమంలో వచామా వర్సిటీ ఉపాధ్యక్షురాలు డాక్టర్ ఎర్‌గోగి, ఏయూ అంతర్జాతీయ విద్యార్థి వ్యవహారాల డీన్ ఆచార్య ధనుంజయ తదితరులు పాల్గొన్నారు.

భలే... రూ. 10 నోట్లు...!

❑ 010118 నోటు సేకరించిన గాజువాక అభిమాని

❑ కుటుంబ సభ్యుల పుట్టిన తేదీలతో నోట్లు..!



010118 సంఖ్య గల రూ. 10నోటు

గాజువాక, న్యూస్‌టుడే: కొత్త సంవత్సర వేడుకలు ఎవరికివారే విభిన్న రీతుల్లో చేసుకుంటుంటారు. గాజువాకకు చెందిన స్టిక్కరింగ్ దుకాణం నడిపే యాదగిరి చంటి వినూత్నంగా కొత్త సంఖ్యల రూ. 10 నోట్లు సంపాదించి అందరినీ ఆశ్చర్యపరుస్తున్నారు. గతేడాది (2017)లో 010117 నెంబరు, కుటుంబ సభ్యుల పుట్టిన తేదీల నోట్లు సేకరించిన ఆయన ఈసారి తన మిత్రుని కుటుంబ సభ్యుల పుట్టిన తేదీల నోట్లు సేకరించారు. ఇందులో ఒక నోటు 010118 కాగా, ఒక ఫార్మాకంపెనీలో ఏజీఎంగా పనిచేస్తున్న మిత్రుడు గంగిరెడ్డి పుట్టిన తేదీ 260798 పేరుతో రూ. 10 నోటు, కుమారుడు సాయితేజస్ పుట్టిన తేదీ 150900 నెంబరు నోటు, కుమార్తె చరిష్మా పుట్టిన తేదీ 119002 నోటు సేకరించారు. పాతకరెన్సీ సేకరణదారుల కోసం ఏర్పాటైన ది న్యూ మిస్‌మ్యాటిక్ అండ్ ఫిలాటెలిక్ సొసైటీ ఆఫ్ విశాఖలో చంటికి సభ్యత్వం ఉంది. భారతీయ రిజర్వు బ్యాంకుకు (ఆర్బీఐ) లేఖ పంపి ఈ నోట్లను సంపాదించినట్లు తెలిపారు. ఒక్కో రూ. 10 నోటుకు రూ. 250 వరకూ ఖర్చయిందని వివరించారు.



పుట్టిన తేదీల సంఖ్యతో కూడిన నోట్లతో చంటి

బలరాముడి అలంకరణలో అప్పన్న స్వామి



అప్పన్నస్వామి తిరువీధి ఉత్సవం

సింహాచలం, న్యూస్‌టుడే: శ్రీవరాహ లక్ష్మీనృసింహ స్వామి సోమవారం భక్తకోటికి శ్రీబలరాముడి అలంకరణలో దర్శన భాగ్యం కల్పించారు. రాపత్ ఉత్సవాల్లో భాగంగా దేవాలయంలో రాత్రి 7 గంటల తర్వాత భక్తులకు స్వామి దర్శనాలు నిలుపుదల చేశారు. అనంతరం స్వామిని పట్టు వస్త్రాలు, స్వర్ణాభరణాలతో చూడముచ్చటగా అలంకరించారు. ఆస్థాన మండపంలో పూజాధికాలు పూర్తి చేశారు. స్వామిని ముత్యాల పల్లకిలో అధిష్ఠింపచేసి, నాదస్వర, మంగళవాయిద్యాలు, వేద మంత్రాల నడుమ తిరువీధి ఉత్సవాన్ని వైభవంగా నిర్వహించారు.



గోడ పత్రిక ఆవిష్కరించిన మంత్రి పితాని

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే : సావిత్రిబాయి పూలే జయంతి వేడుకల గోడపత్రికను మంత్రి పితాని సత్యనారాయణ, ఏయూ రిజిస్ట్రారు ఆచార్య ఉమామహేశ్వరరావులు ఆవిష్కరించారు. సావిత్రిబాయి పూలే జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా నిర్వహిస్తున్నారు. ఏయూ పరిశోధక విద్యార్థులు పితాని ప్రసాద్, శ్యామ్‌సుందర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

గ్రామస్థాయి ప్రణాళికలను రూపొందించాలి

❑ ప్రతీ నియోజకవర్గానికి 2 వేల పింఛన్లు

❑ అధికారులకు కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ ఆదేశం

వన్‌టౌన్, న్యూస్‌టుడే: జన్మభూమి-మావూరు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం కలెక్టరేట్ నుంచి మండల స్థాయి అధికారులు, ప్రత్యేక అధికారులతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రతీ గ్రామాన్ని సందర్శించి, గ్రామసభలను నిర్వహించాలన్నారు. ఆయా గ్రామాల అభివృద్ధి కోసం ప్రణాళికలను రూపొందించాలని ఆదేశించారు. అర్హులైన వారికి రేషనుకార్డులు, పింఛన్లను పంపిణీ చేయాలన్నారు. అసెంబ్లీ నియోజకవర్గానికి 2 వేల పింఛన్లు చొప్పున మంజూరు చేశామని, జిల్లాకు 21 వేల రేషను కార్డులు ఇవ్వనున్నామన్నారు. ప్రజల నుంచి స్వీకరించే వినతులను ప్రతీరోజూ ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలన్నారు. సభల నిర్వహణలో ఎలాంటి ఒడిదొడుకులకు అవకాశం ఇవ్వరాదన్నారు. ఈ నెల 2 నుంచి 12వ తేదీ వరకు కార్యక్రమాలు జరుగుతాయని, 11న జరిగే ఆనందలహరి కార్యక్రమంతో సభలు ముగుస్తాయన్నారు. 12న మండల కేంద్రాల్లో సభలను నిర్వహిస్తామని చెప్పారు. గ్రామాల వారీ ప్రతీరోజూ ఏదో ఒక అంశంపై సదస్సు ఉంటుందన్నారు. వాటి నిర్వహణకు ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రజలను భాగస్వాములను చేస్తూ కార్యక్రమాలు చేపట్టాలన్నారు. చంద్రన్న బీమా బాండ్లు, క్రమబద్ధీకరణ పట్టాలను పంపిణీ చేస్తామన్నారు. అనంతరం జన్మభూమి ప్రచార సామగ్రిని కలెక్టర్ విడుదల చేశారు. కార్యక్రమంలో జేసీ డాక్టర్ జి.సృజన, ప్రత్యేక అధికారి, దేవాదాయ శాఖ కమిషనర్ వై.వి.అనూరాధ, ఐటీడీఏ పీవో రవి పట్టంశెట్టి, సీపీఓ రామశాస్త్రి, జేసీ-2 సిరి తదితర అధికారులు పాల్గొన్నారు.

సీఎం వీడియో కాన్ఫరెన్సు

ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అమరావతి నుంచి వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. కలెక్టర్‌తో పాటు ఇతర అధికారులంతా హాజరయ్యారు. జన్మభూమిని విజయవంతంగా నిర్వహించాలని సీఎం ఆదేశించారు. జిల్లాలో చేస్తోన్న ఏర్పాట్లను అడిగితెలుసుకున్నారు.



జన్మభూమి-మావూరు ప్రచార గోడపత్రికను విడుదల చేస్తున్న కలెక్టర్ ప్రవీణ్‌కుమార్, జేసీ సృజన, ప్రత్యేక అధికారి, కమిషనర్ అనూరాధ తదితరులు

4న ముఖ్యమంత్రి చంద్రబాబు రాక

వన్‌టౌన్, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఈ నెల 4న నగరానికి రానున్నారు. ఈ నెల 2 నుంచి జరగనున్న 'జన్మభూమి-మావూరు'లో భాగంగా శ్రీకాకుళం జిల్లాలో జరిగే కార్యక్రమంలో పాల్గొనేందుకు ఆయన ఆ రోజు నగరానికి రానున్నారు. విజయవాడ నుంచి ప్రత్యేక విమానంలో నగరానికి చేరుకుని కొద్దిసేపు మాత్రమే ట్రాన్సిట్ హాల్ట్ చేయనున్నారు. అనంతరం హెలికాప్టర్‌లో శ్రీకాకుళం వెళ్తారు. 5న ఉదయం నగరానికి చేరుకొని ప్రత్యేక విమానంలో తిరుగుప్రయాణమవుతారు.

7న జిల్లా పర్యటనకు...: జన్మభూమి-మావూరు కార్యక్రమాల్లో పాల్గొనేందుకు ఈ నెల 7న జిల్లా పర్యటనకు సీఎం రానున్నారు. ఆ రోజు నగరం, గ్రామీణ ప్రాంతాల్లో పలు కార్యక్రమాలకు హాజరయ్యే అవకాశం ఉంది.

పెందుర్తి

ఉచిత కంటి వైద్య శిబిరానికి స్పందన

చినముషిడివాడ (పెందుర్తి), న్యూస్‌టుడే: సరిపల్లిలోని రోటరీ నేత్ర గ్రామీణ కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో సోమవారం 70వ వార్డు పురుషోత్తపురంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. స్థానిక మందుల దుకాణం ఆవరణలో జరిగిన కార్యక్రమంలో కంటి వైద్యుడు వరంబాబు పాల్గొని 104 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. వీరిలో 11 మందికి కంటి సమస్యలు గుర్తించి ఉచితంగా శస్త్ర చికిత్సలు నిర్వహించేందుకు ఆసుపత్రికి తరలించారు.

అనాధ పిల్లలు, అంధ విద్యార్థులకు వితరణ

వేపగుంట: నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకుని ద్విచక్ర సంచార వర్తక సేవా సంఘం సభ్యులు ఎంఈఎస్ కాలనీలోని హెల్ప్ అంధుల పాఠశాలలోని విద్యార్థులకు టీషర్ట్‌లను పంపిణీ చేశారు. సంఘం సభ్యులు కె.అప్పారావు, ఎం.కె.ప్రసాదు, దామోదరరావు పాల్గొన్నారు. 72వ వార్డు శ్రీనివాసనగర్‌లోని మనసు అనాధ బాలికల ఆశ్రమంలోని పిల్లలకు నాయుడుతోటకు చెందిన వి.వి.రమణారావు, ఎస్.ఎస్.వి.దంపతులు రూ.15వేల విలువైన దుస్తులు వితరణ చేశారు.

పాడి రైతుకు దన్ను..

గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయం చేసే ప్రతి రైతుకు పాడి తోడుగా ఉంది. చాలా మంది రైతులు 5 నుంచి 10 లీటర్ల మేర పాలను విక్రయిస్తూ ఇంటి ఆర్థిక అవసరాలను తీర్చుకుంటున్నారు. అయితే ఇటీవల పాలఉత్పత్తి తగ్గడం, సరైన ధర లేక రైతులు పాడిపశువులను విక్రయిస్తున్న నేపథ్యంలో పశుసంవర్ధకశాఖ పలు ప్రోత్సాహకాలు ప్రకటిస్తూ వారికి అండగా నిలుస్తోంది.

– న్యూస్‌టుడే, పరవాడ



పరవాడలో ఆవుల నుంచి యంత్రంతో పాలు తీస్తున్న దృశ్యం

➡ రాయితీపై పలు పథకాలు అందజేత

➡ సద్వినియోగం చేసుకుంటే ఉత్తమ ఫలితాలు

నియోజకవర్గంలోని ఆవులు, గేదేల వివరాలు ఇలా

మండలం	సంకరజాతి ఆవులు	దేశవాళీ ఆవులు	గేదేలు	పాడిరైతులు	పాలఉత్పత్తి (రోజుకు)
పరవాడ	4177	1445	11250	6400	52 వేల లీటర్లు
సబ్బవరం	3879	236	12485	8600	58 వేల లీటర్లు
పెందుర్తి	4165	1139	13425	7239	53 వేల లీటర్లు
మొత్తం	12,221	2,820	37,160	22,239	1.63లక్షల లీటర్లు

పెందుర్తి నియోజవర్గంలో సుమారు 9వేల ఎకరాల్లో వరి సాగవుతోంది. మరో 30వేల ఎకరాల వరకు ఉద్యాన పంటలు పండుతున్నాయి. 3వేల మంది కౌలు రైతులు ఉన్నట్లు అంచనా. 12వేల మంది భూస్వాములు ఉన్నారు. వీరందరికీ పాడి సంపద ఉంది. నియోజకవర్గంలో మొత్తం 53వేలకు పైగా పశు సంపద ఉండగా 22,239 మంది పాడి రైతులు ఉన్నారు. ప్రతి ఇంటా ఒకటి కంటే ఎక్కువ గేదెలు ఉన్నాయి. వ్యవసాయంతో సమానంగా ఉన్న పాడిరంగాన్ని అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం పలు పథకాలను అమలులోకి తెచ్చింది.

వేసవి గ్రాసం..

రైతులకు పచ్చగడ్డి కొరత ఎక్కువగా ఉంది. అందుకే సైలేజ్ (మాగుడు గడ్డి) పథకాన్ని అమల్లోకి తీసుకొచ్చారు. మొక్కజొన్న పండిన తర్వాత మిగిలిన కంకులతో మాగుడు గడ్డిని తయారు చేస్తారు. విటమిన్స్, మినరల్స్ మిశ్రమం చేసి గడ్డిని కట్టలుగా అందిస్తారు. కేజీ గడ్డి ధర రూ.7 కాగా రాయితీ పోను రూ.2కి అందిస్తారు. కట్టల రూపంలో వచ్చిన గడ్డిని తెరిస్తే 15 నుంచి 20 రోజుల్లో పశువులకు వేయాలి. తెరవకుండా అయితే రెండేళ్ల వరకు నిల్వ ఉంచుకోవచ్చు. ఎండా కాలంలో పచ్చగడ్డికి ప్రత్యామ్నాయంగా అందిస్తున్నారు. రైతుకు అత్యధికంగా 3600 కిలోల గడ్డిని అందిస్తారు.

✦ లబ్ధి ఇలా: పరవాడలో 84, సబ్బవరంలో 102, పెందుర్తిలో 78 మంది రైతులు సద్వినియోగం చేసుకుంటున్నారు.

పాలు పితికే యంత్రాలు

పాలు పితికే యంత్రం ఖరీదు రూ.17,900 కాగా 50 శాతం రాయితీ పోను రూ.8,995కి అందజేస్తున్నారు. వీటి వల్ల సమయం వృథా కాకుండా పరిశుభ్రమైన పాలను నిర్ణీత సమయంలో పొదుగు నుంచి తీయవచ్చు.

✦ **లబ్ధి ఇలా:** ఇప్పటి వరకు పరవాడలో 07, సబ్బవరంలో 05, పెందుర్తిలో 4గురు రైతులు వినియోగిస్తున్నారు.

అజోల్లా యూనిట్..

ఇది నీటి మీద తేలియాడే ఆకుపచ్చని ఫెర్న్ జాతి మొక్క. యూనిట్ ధర రూ.3250 కాగా, 90 శాతం రాయితీ పోను రూ.325 చెల్లించాలి. అజోల్లాను శనగపండికి ప్రత్యామ్నాయంగా ఉపయోగించవచ్చు. 10 నుంచి 15 శాతం మినరల్స్, 7 నుంచి 15 శాతం అమైనో ఆమ్లాలు ఉండడంతో పాలలో వెన్నశాతం పెరుగుతుంది.

✦ లబ్ధి ఇలా: పరవాడలో 26 మంది, సబ్బవరంలో 53, పెందుర్తిలో 14 మంది సద్వినియోగం చేసుకున్నారు.

పశువుల దాణా పథకం

పశువుల దాణా కిలో రూ.18 కాగా రాయితీ పోను కిలో రూ.4కు కేవలం ఎస్సీ వర్గాల వారికి అందిస్తారు. ఈ విధానంలో షెడ్యూల్ కులాల వారికి 480 కిలోల దాణాను ఏడాదికి అందిస్తారు.

✦ **లబ్ధి ఇలా:** పరవాడలో 28, సబ్బవరంలో 28 మంది, పెందుర్తిలో 18 మంది రైతులు సద్వినియోగం చేసుకున్నారు.

క్షీరసాగర పథకం

పాలఉత్పత్తిని పెంచడానికి, చూడి పశువులను రక్షించడానికి ఎస్సీ వర్గాల వారి కోసం క్షీరసాగర పథకం అమలు చేస్తున్నారు. దీనిలో ఆరేడు మాసాల చూడి పశువులను ఎంపిక చేసి వాటికి 75 శాతం రాయితీపై 6నెలల పాటు 360 కేజీల దాణా, 9 కిలోల ఖనిజ లవణాల మిశ్రమం, ఏడాది పాటు రూ.20వేల బీమా సదుపాయం కల్పిస్తారు. ఈ పథకం యూనిట్ ధర రూ.9391 కాగా రాయితీ పోను రూ.2010 చెల్లించాలి.

✦ **లబ్ధి ఇలా:** పరవాడలో 50 మంది, సబ్బవరంలో 30, పెందుర్తిలో 30 మంది లబ్ధిదారులుగా ఉన్నారు.

సునందిని పథకం

ఆడ పెయ్యిలు, దూడల మరణాన్ని తగ్గించడానికి, పాల ఉత్పత్తిని పెంచడానికి ఈ పథకాన్ని ప్రభుత్వం అమలు చేస్తోంది. ఈ పథకంలో 3 నుంచి 8నెలల వయస్సు ఉన్న మేలుజాతి ఆడ పెయ్యిలను గుర్తించి వాటికి రెండేళ్లపాటు బీమా సౌకర్యాన్ని కల్పిస్తారు. తొలి ఏడాదిలో 75శాతం రాయితీపై 200 కిలోల దాణా, రెండో ఏడాదిలో 610 కిలోల దాణాతోపాటు నట్టల నివారణ మందులు, లవణ మిశ్రమం, లివర్‌టానిక్, కాల్షియం ఇస్తారు. తొలి ఏడాది యూనిట్ మొత్తం విలువ రూ.6330కాగా రాయితీ పోను రూ. 1675 చెల్లించాలి. రెండో ఏడాది యూనిట్ ధర రూ.11590 కాగా రాయితీ పోను రూ.2898 చెల్లించాలి. ✦ **లబ్ధి ఇలా:** పరవాడలో 14 మంది, సబ్బవరంలో 28, పెందుర్తిలో 12 మంది రైతులు ఈ పథకాన్ని పొందారు.

గడ్డి కత్తిరించే యంత్రాలు

గడ్డిని కత్తిరించే బ్రెష్ కట్టర్ యంత్రం ఖరీదు రూ.21వేలు కాగా, రాయితీ పోను రూ.5250 చెల్లిస్తే సరిపోతుంది. హెచ్.పి. సింగిల్‌ఫేస్ ఛాప్ కట్టర్ యూనిట్ ఖరీదు రూ.27,300 కాగా రాయితీపోను రూ.15,275 చెల్లిస్తే సరిపోతుంది. ఆసక్తి గల వారికి త్వరలోనే వీటిని అందజేయనున్నారు.

ఊరూరా పశుగ్రాస క్షేత్రాలు



ఉరూరా పశుగ్రాస క్షేత్రంలో ఏపుగా పెరిగిన గడ్డి

రైతులకు ఊరూరా పశుగ్రాస క్షేత్రాలపై అవగాహన కల్పిస్తున్నారు. యంత్రాలతో కోతల కారణంగా ఎండుగడ్డి కొరత ఏర్పడింది దీని నివారణకు పశుగ్రాస క్షేత్రాలు ఏర్పాటు చేస్తున్నారు. ఈ పథకంలో చేరే వారికి కనిష్ఠంగా 50 సెంట్ల భూమి, గరిష్ఠంగా ఎన్ని ఎకరాలైనా ఉండవచ్చు. ఎకరా భూమికి లీజు కింద ఏడాదికి రూ.23వేలు ప్రభుత్వం చెల్లిస్తుంది. పశుగ్రాసం పెంచడానికి అయ్యే పెట్టుబడిని భరిస్తుంది. ఎకరా భూమిలో పశుగ్రాసం పెంచడం వల్ల 3కోతల్లో ఏడాదికి 75 మెట్రిక్ టన్నుల గడ్డి వస్తుంది. కిలో గడ్డిని రూపాయికి విక్రయించడం ద్వారా ఏడాదికి రూ.75వేల ఆదాయం రైతుకు వస్తుంది.

✦ **లబ్ధి ఇలా:** ఈ ఏడాది పరవాడలో 14, సబ్బవరంలో 19, పెందుర్తిలో 08 మంది ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకున్నారు.

అవగాహన కల్పిస్తున్నాం..



రైతులకు ప్రభుత్వం పశుసంవర్ధ శాఖ ద్వారా పలు పథకాలను అమలు చేస్తోంది. ప్రతి పథకంపై రైతులకు అవగాహన కల్పిస్తున్నాం. పాడి రుణాలు తీసుకున్నవారికి శిక్షణ ఇస్తున్నాం. పాడి సంపద ద్వారా రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నదే ప్రభుత్వ లక్ష్యం.

– డబ్ల్యూ రాంబాబు, పరవాడ మండల పశువైద్యాధికారి

జన్మభూమికి హెచ్‌ఎంలు హాజరు కావాలి

సబ్బవరం, న్యూస్‌టుడే: ఈనెల 2 నుంచి జరిగే జన్మభూమి- మన ఊరు కార్యక్రమాలకు ఆయా క్లస్టర్లలోని ప్రధానోపాధ్యాయులు హాజరు కావాలని సబ్బవరం మండల విద్యాశాఖాధికారి ఆర్‌ఆర్‌కే నర్సింగరావు తెలిపారు. సోమవారం సబ్బవరంలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. జన్మభూమి నిర్వహణకు ఏ, బీ టీములు ఏర్పాటు చేశారన్నారు. వీటిలో ఒక బృందానికి ఎంఈవో ఆర్‌ఆర్‌కే నర్సింగరావు, రెండో బృందానికి ఉపాధ్యాయ ప్రతినిధి బీవీ రమణ విద్యాశాఖ నుంచి హాజరవుతారన్నారు. ఈసారి జరిగే జన్మభూమి గతంలో కంటే భిన్నంగా ఉంటుందన్నారు. ప్రధానోపాధ్యాయులు ఆయా పాఠశాలకు చెందిన పూర్తి సమాచారంతో హాజరు కావాలన్నారు. మౌలిక సదుపాయాలు ఉన్న పాఠశాలలు, లేనివి ఏమిటి, ఫైబర్ గ్రిడ్ సదుపాయం ఏయే పాఠశాలకు ఉంది.. ఇంకా ఏయే పాఠశాలలకు కల్పించాలి.. మరుగు దొడ్ల వివరాలు అందుబాటులో ఉంచుకోవాలన్నారు.



మాట్లాడుతున్న ఎంఈవో నర్సింగరావు

నేడు పెందుర్తి, పరవాడల్లో..

పెందుర్తి, న్యూస్‌టుడే: పెందుర్తి మండలంలోని గుర్రమ్మపాలెం, ఎస్‌ఆర్‌పురం పంచాయతీల్లో మంగళవారం జన్మభూమి సభలు జరగనున్నట్లు ఎంపీపీ రెడ్డి వరలక్ష్మీ నారాయణరావు తెలిపారు. ఎస్‌ఆర్‌పురంలో ఉదయం 10.30గంటలకు జరిగే కార్యక్రమంలో ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తి ముఖ్య అతిథిగా పాల్గొంటారని పేర్కొన్నారు.

పరవాడ, న్యూస్‌టుడే: పరవాడ మండలం పెదముషిడివాడ, ఈ.భోనంగి పంచాయతీల్లో మంగళవారం ఉదయం 9 గంటల నుంచి జన్మభూమి -మాఊరు కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో కరుణకుమారి సోమవారం తెలిపారు. పెందుర్తి ఎమ్మెల్యే బండారు ముఖ్య అతిథిగా హాజరవుతారన్నారు.

సబ్బవరంలో జన్మభూమి షెడ్యూలు..

సబ్బవరం, న్యూస్‌టుడే: జన్మభూమి కార్యక్రమాలకు సంబంధించి సబ్బవరం మండల షెడ్యూలును ఎంపీడీవో ఎస్. బాబూరావు విడుదల చేశారు. మండలంలో రెండు అధికార బృందాలు ఏర్పాటు చేశారు. మొదటి బృందానికి ఎంపీడీవో ఎస్.బాబూరావు, రెండో బృందానికి తహసీల్దారు పి.రామారావు నాయకత్వం వహిస్తారు. రోజుకు ఒక్కో బృందం రెండేసి గ్రామాల్లో జన్మభూమి కార్యక్రమాలను నిర్వహించాల్సి ఉంటుంది. 2న ఆరిపాక, బంగారమ్మపాలెం, గొట్టివాడ, గాలి భీమవరం, 3న నల్లరేగులపాలెం, బాట జంగాలపాలెం, అమృతపురం, తవ్వవానిపాలెం, 4న గుల్లేపల్లి, మల్లునాయుడు పాలెం, నారపాడు, వంగలి, 5న ఎల్లుప్పి, బోదువలస, టెక్కలిపాలెం, రాయపుర అగ్రహారం, 6న అంతకాపల్లి, అయ్యన్న పాలెం, అసకపల్లి, పైడివాడ అగ్రహారం, 7న ఇరువాడ, గొల్లలపాలెం, మొగలిపురం, 10న సబ్బవరంలో కార్యక్రమాలు జరుగుతాయి. 11న సబ్బవరంలో మహా పంపిణీ జరుగుతుందని షెడ్యూలులో పేర్కొన్నారు.

జోన్-6లో షెడ్యూల్..

వేపగుంట, న్యూస్‌టుడే : జన్మభూమి-మావూరు కార్యక్రమ షెడ్యూల్‌ను సోమవారం ఇన్‌ఛార్జి జడ్సీ చుక్కాల సత్యనారాయణరావు విడుదల చేశారు. జోన్-6 పరిధిలో పెందుర్తి, పశ్చిమ, భీమిలి నియోజకవర్గాల పరిధిలోని జీవీఎంసీ వార్డులు ఉన్నాయి. ఈనెల 2న వేపగుంట జడ్పీ పాఠశాల ప్రాంగణంలో, 3న 67వ వార్డు బాజీ కూడలిలో, 5న 70వ వార్డు పురుషోత్తపురంలోని హైఫీల్డ్ పాఠశాల ప్రాంగణంలో, 6న 66వ వార్డు వెంకటాపురంలో, 8న 71వ వార్డు పెందుర్తి వార్డు కార్యాలయం ప్రాంగణంలో, 9న 72వ వార్డు ప్రియదర్శిని కల్యాణ మండపం అడవివరంలో, 10న 72వ వార్డు సింహపురికాలనీ లేఅవుట్ పార్కుస్థలంలో, 11న 68వ వార్డు గోపాలపట్నం పైడిమాంబ అమ్మవారి ఆలయ సమీపంలోని ప్రశాంతి నగర్‌లోని జన్మభూమి కార్యక్రమాలు జరుగుతాయన్నారు.

ఏపీటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

సబ్బవరం, న్యూస్‌టుడే: సబ్బవరం మండల ఆంధ్ర ప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ (ఏపీటీఎఫ్) నూతన సంవత్సర క్యాలెండరును ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి సోమవారం ఆవిష్కరించారు. నూతన సంవత్సరాదిని పురస్కరించుకుని స్థానిక మండల ఏపీటీఎఫ్ నేతలు బి.నర్సింహమూర్తి, ఎల్.సుమంత్ సుదేవ్, రాష్ట్ర కౌన్సిలర్ సీహెచ్ కరుణాకరరావు, కేఏహెచ్ ప్రభాకర్, జగన్‌మోహనరావు, నాయుడు తదితరులు పరవాడ మండలం వెన్నెపాలెంలోని ఎమ్మెల్యే బండారు స్వగృహానికి వెళ్లి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నూతన క్యాలెండరును బండారు సమక్షంలో ఆవిష్కరించారు.



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి

పెందుర్తి

సినిమాలు

లక్ష్మీకాంత్ స్క్రీన్ 1: **ఎంసీఏ**
స్క్రీన్ 2: **హలో, ఒక్క క్షణం**

గోపాలపట్నంలో సినిమాలు
నరసింహా: **ఒక్క క్షణం,** శ్రీనరసింహా: **2 కంట్రీస్,** సుకన్య: **10 (టెన్),** సౌజన్య: **హలో,** శంకర: **ఎంసీఏ,** సత్యం: **ఒక్క క్షణం,** మౌర్య: **ప్రాజెక్ట్-2**

గాజువాకలో సినిమాలు
కన్య: **ఎంసీఏ,** శ్రీకన్య: **2 కంట్రీస్,** శ్రీకన్య హెవెన్ : **ప్రాజెక్ట్-2,** లక్ష్మీకాంత్: **ఒక్క క్షణం** లక్ష్మి: **ఒక్క క్షణం** విశేష్: **ఒక్క క్షణం,** మినీ మోహినీ: **మామ ఓ చందమామ,** మోహినీ (35ఎంఎం): **హలో,** మోహినీ (70ఎంఎం): **టైగర్ జిందాహై**

దీపాలకు వెలుగులు ప్రసాదించరూ..

న్యూస్‌టుడే - సుజాతనగర్, చినముషిడివాడ (పెందుర్తి), సబ్బవరం

వీధి దీపాలు వెలిగించండి



★ జీవీఎంసీ 70వ వార్డు చినముషిడివాడ పాత ఊరులో 1ఏ/6 స్తంభానికి ఉన్న వీధి దీపం గత కొన్నాళ్లుగా వెలగడం లేదు. ఈ ప్రాంతంలో అంధకారం నెలకొంది. సంబంధిత అధికారులు స్పందించి దీపం వెలిగేలా చర్యలు తీసుకోవాలి.

– ఎం.రవికుమార్, చినముషిడివాడ పాత ఊరు.



★ 71వ వార్డు పెందుర్తి పాత ఊరులోని రామాలయంలో వీధిలో 165ఏ/3 స్తంభానికి ఉన్న వీధి దీపం రెండు నెలలుగా వెలగడం లేదు. ఈ ప్రాంతమంతా చీకటిగా మారింది. చిన్నారులు, వృద్ధులు వీధుల్లో తిరిగేందుకు ఇబ్బంది పడుతున్నారు.

– శరగడం శేషు, పెందుర్తి పాత ఊరు.



★ జీవీఎంసీ 70వ వార్డు చినముషిడివాడ శ్రమశక్తినగర్‌లో 8ఏ/2/ఏ2 స్తంభానికి ఉన్న వీధి దీపం కొన్నాళ్లుగా వెలగడం లేదు. ఈ ప్రాంతంలో అంధకారం నెలకొంది.

– ఎంఏఆర్ షరీఫ్, శ్రమశక్తినగర్.



★ 70వ వార్డు కిశోర్ లేఅవుట్ సిద్ధార్థనగర్‌లో 38/4/6 స్తంభానికి ఉన్న వీధిదీపం కొన్నాళ్లుగా మిణుకు మంటోంది. గతంలో పలుమార్లు ఫిర్యాదు చేసినా ఇంత వరకు మరమ్మతులు చేయలేదు. దీపం సక్రమంగా వెలగకపోవడంతో తీవ్ర ఇబ్బందికరంగా ఉంది.

– యూఆర్ఎస్ ఆర్ పట్నాయక్, కిశోర్ లేఅవుట్.

సమాధానం: మీ ప్రాంతాల్లో వీధిదీపాలకు మరమ్మతులు చేయించి వెలిగేలా చర్యలు తీసుకోవాలని సిబ్బందికి ఆదేశాలు జారీ చేస్తాం.

– రాధిక, వీధిదీపాల నిర్వహణ ఏఈ, ఆరో జోన్.

6నెలలుగా వెలగని హైమాస్ట్ దీపాలు




★ సబ్బవరం ఈబీసీ కాలనీలో హైమాస్ట్ దీపాలు 6నెలలుగా వెలగడంలేదు. రాత్రివేళ పాముల సంచారం ఎక్కువగా ఉంది. దొంగల భయంతో స్థానికులు ఇబ్బంది పడుతున్నారు.

–పి.శ్రీను, ఈబీసీ కాలనీ, సబ్బవరం

సమాధానం: ఈ విషయం మా దృష్టిలో ఉంది. ఆర్ఈసీఎస్‌లో ఉన్న హైమాస్ట్ దీపాల స్థానంలో ఎల్ఈడీ దీపాలు ఏర్పాటు చేస్తున్నాం. త్వరలోనే సిబ్బంది వచ్చి ఎల్ఈడీ దీపాలు అమరుస్తారు.

–కొటాన అప్పారావు, ఆర్ఈసీఎస్ ఛైర్మన్, అనకాపల్లి

కాల్వలేక కంపు



★ సబ్బవరం పాత సినిమా హాలు సమీపంలో సీసీ డ్రైనేజీ లేక మురుగునీరు నిలిచిపోయి కంపుకొడుతోంది. దోమలు విజృంభిస్తున్నాయి


– కె.సత్యనారాయణ, గొర్లెవానిపాలెం కూడలి

సమాధానం: పరిశీలించి మురుగు పారుదల అయ్యేలా చర్యలు తీసుకుంటాం. కాల్వల నిర్మాణానికి ప్రతిపాదనలు చేస్తాం.

– డి.రఘునాథబాబు, గ్రామ కార్యదర్శి, సబ్బవరం

ఎట్టకేలకు మరమ్మతులు చేశారు





★ జీవీఎంసీ 70వ వార్డు సుజాతనగర్‌లో వీధి దీపం సరిగా వెలగడం లేదని స్థానికులు 'ఈనాడు' వాట్సాప్‌నకు సమాచారం అందించారు. ఆ మేరకు డిసెంబర్ 23వ తేదీన 'ఈనాడు మినీ'లో 'దీపం మిణుకుమంటోంది' శీర్షికన ప్రచురించిన కథనానికి జీవీఎంసీ వీధి దీపాల నిర్వహణ ఏఈ రాధిక స్పందించారు. ఆమె ఆదేశాల మేరకు సిబ్బంది దీపానికి మరమ్మతులు చేసి వెలిగేలా చర్యలు తీసుకున్నారు. దీనిపై స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

మీ ప్రాంతంలోని పారిశుద్ధ్యం, రహదారి, వీధి దీపాలు, మురుగు, తదితర సమస్యలపై చిత్రాలను పంపాల్సిన వాట్సాప్ నెంబర్లు

పెందుర్తి, వేపగుంట **90598 98721**
సబ్బవరం **80085 74807**
పరవాడ **99890 07614**

ప్రజల సంక్షేమం, అభివృద్ధే లక్ష్యం



వెన్నెలపాలెంలో ఎమ్మెల్యే బండారును సత్కరిస్తున్న ఎంపీపీ మాసవరపు, తెదేపా నేతలు

పరవాడ, న్యూస్‌టుడే: నియోజకవర్గ ప్రజల సంక్షేమం, అభివృద్ధి తన లక్ష్యమని పెందుర్తి ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి అన్నారు. సోమవారం వెన్నెలపాలెంలో జరిగిన నూతన సంవత్సర వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. నియోజకవర్గం నలుమూలల నుంచి పెద్దఎత్తున నాయకులు, అభిమానులు తరలిరావడంతో సందడి వాతావరణం నెలకొంది. అభిమానుల నడుమ కేక్ కట్ చేసి కార్యకర్తలకు తినిపించారు. ఎంపీపీ మాసవరపు అప్పలనాయుడు, జడ్పీటీసీ సభ్యుడు పైలా జగన్నాథరావు, ఉపఎంపీపీ చింతకాయల సుజాత ముత్యాలు, భారత ఆహార సలహా మండలి సభ్యుడు పైలా సన్యాసిరాజు, మాజీ ఎంపీపీ మాదంశెట్టి నీలబాబు తెదేపా నాయకులు రౌతు శ్రీనివాసరావు, పాల అచ్చిలనాయుడు, బొండా సన్నిదేముడు, గండి ముత్యాలనాయుడు, తదితరులు బండారుకు పుష్పగచ్ఛాలు, పండ్లు, మిఠాయిలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

★ మంత్రులు గంటా శ్రీనివాసరావు, అయ్యన్నపాత్రుడు, ఎంపీ ముత్తంశెట్టి శ్రీనివాసరావు, అనకాపల్లి ఎమ్మెల్యే పీలాగోవింద సత్యనారాయణను పైలా జగన్నాథరావు, పైలా సన్యాసిరాజు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నేతలు పైలా రామారావు, పెదిశెట్టి సత్యారావు పాల్గొన్నారు.

పోలీసుల ఆధ్వర్యంలో వేడుకలు

వేపగుంట: ఆదివారం రాత్రి వేపగుంట కూడలిలో స్థానికులు బాలాజీ రాము ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో పెందుర్తి క్రైం ఎస్.ఐ. జీడీ బాబు పాల్గొని కేక్ కోసి అందరికీ పంచిపెట్టారు. ఈ సందర్భంగా జీడీబాబు మాట్లాడుతూ నేరాలను నివారించడానికి ప్రతీ ఒక్కరూ పోలీసుల్లాగే పనిచేయాలని కోరారు. స్థానిక నాయకులు శేశెట్టి అప్పారావు, గంట్ల దేముడు, బళ్ల సత్తిబాబు, తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ, ఎమ్మెల్యేలకు శుభాకాంక్షలు..

వేపగుంట: 69, 70వ వార్డులకు చెందిన తెదేపా నాయకులు ఎంపీ ముత్తంశెట్టి శ్రీనివాసరావు, ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తిలకు నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలియజేశారు. 69వ వార్డు నుంచి గంట్లపెంటారావు, మహేశ్, చుక్కా కృష్ణ, తదితరులు 57వ వార్డు నుంచి గంత కోరుమాధవరావు, చెరువుసంఘాల అధ్యక్షుడు పొలమరశెట్టి భూలిరాజు, తదితరులు ఎమ్మెల్యే బండారు ఇంటికి వెళ్లి శుభాకాంక్షలు తెలియజేశారు. 69, 70వ వార్డు తెదేపా నాయకులు శానాపతి శంకర్రావు, గంట్లపెంటారావు తదితరులు ఎంపీ ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఇంటికి వెళ్లి ఆయన్ను సత్కరించారు.



ఎంపీ ముత్తంశెట్టి దంపతులకు సత్కరిస్తున్న శానాపతి శంకర్రావు, గంట్లపెంటారావు తదితరులు

ఉత్సాహంగా వేడుకలు



వేడుకల్లో నృత్యం చేస్తున్న కాలనీవాసులు

సుజాతనగర్ (పెందుర్తి): నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ ఆదివారం అర్ధరాత్రి పలుకాలనీల వాసులు కేకులు కత్తిరించి సంబరాలు చేసుకున్నారు. సుజాతనగర్ ఏ జోన్ పార్కు, షటిల్ కమిటీ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. చిన్నారులు, మహిళలు, యువతకు ఆటల పోటీలు నిర్వహించారు. గెలుపొందిన వారికి కాలనీవాసులు జి.రామకృష్ణారావు, కె.అప్పారావు బహుమతులు అందజేశారు. సెంట్రల్ బ్యాంకు మేనేజర్ కోమల ముఖ్య అతిథిగా పాల్గొని కేకు కత్తిరించారు.

శ్రీనివాసుడికి వైభవంగా పూజలు



శ్రీవారి సన్నిధిలో ఎమ్మెల్యే పీలా గోవింద్ పూజలు

చినముషిడివాడ (పెందుర్తి): ధనుర్మాస ఉత్సవాలను పురస్కరించుకుని వేంకటాద్రిపై కొలువుదీరిన శ్రీనివాసుడి సన్నిధిలో సోమవారం ప్రత్యేక పూజలు, అర్చనలు జరిగాయి. ఆలయ ప్రధానార్చకులు మహర్తి రామానుజాచార్యుల నేతృత్వంలో అర్చకులు శ్రీవారికి ఆరాధన, సేవాకాలం నిర్వహించారు. ఆంగ్ల సంవత్సరాదిని పురస్కరించుకుని పెద్ద సంఖ్యలో భక్తులు స్వామిని దర్శించుకున్నారు. అనకాపల్లి ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ శ్రీవారిని దర్శించుకున్నారు. ఆలయవర్గాలు ఎమ్మెల్యేకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.

ప్రజలకు సత్వర సేవలందించాలి..



సత్యనారాయణరావుకి శుభాకాంక్షలు తెలుపుతున్న సిబ్బంది

వేపగుంట: జోన్-6 పరిధిలోని అన్ని వార్డుల ప్రజలకు సత్వర సేవలు అందించాలని ఇన్‌ఛార్జి జడ్సీ చుక్కాల సత్యనారాయణరావు జోనల్ కార్యాలయ సిబ్బందికి పిలుపునిచ్చారు. నూతన సంవత్సర వేడుకలను జోనల్ కార్యాలయంలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జీవీఎంసీ రెవెన్యూ విభాగ అదనపు కమిషనరు డి.లక్ష్మి, సూపరింటెండెంట్ నారాయణరావు, ఏసీపీ రామలింగారెడ్డి, తదితరులు సిబ్బంది కలిసి శుభాకాంక్షలు తెలిపారు. మంగళవారం నుంచి జరిగే జన్మభూమి కార్యక్రమానికి ప్రతీ ఒక్కరూ సన్నద్ధం కావాలని కోరారు.

జోన్-2 క్రీడా పోటీల విజేతలకు అభినందన



విజేతలను అభినందిస్తున్న హెచ్ఎం సురేఖ

పరవాడ: పరవాడ జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల విద్యార్థులు గత నెల 26 నుంచి 30వ తేదీ వరకు లంకెలపాలెం మైదానంలో జరిగిన జోన్-2 ఎస్‌జీఎఫ్ క్రీడాపోటీల సీనియర్ విభాగంలో ఓవరాల్ ఛాంపియన్‌షిప్‌ను కైవసం చేసుకున్నారు. ఖోఖో సీనియర్, జూనియర్ విభాగాల్లో ద్వితీయస్థానం, సీనియర్ వాలీబాల్ పోటీల్లో ప్రథమ, 400, 200, 800, 1500 మీటర్ల పరుగు, లాంగ్‌జంప్, షాట్‌పుట్‌లో పతకాలు సాధించారు. క్రికెట్ సీనియర్ విభాగంలో ప్రథమ, జూనియర్ విభాగంలో ద్వితీయస్థానం కైవసం చేసుకున్నారు. సోమవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో విజేతలతో పాటు పీడీ నాగేశ్వరరావును హెచ్.ఎం. సురేఖ అభినందించారు.

125 మంది విద్యార్థులకు స్టడీ మెటీరియల్ వితరణ



స్టడీ మెటీరియల్‌తో విద్యార్థులు

ఇస్లాంపేట(పరవాడ): జీవీఎంసీ 55వ వార్డు పరిధి ఇస్లాంపేట ఉన్నత పాఠశాలలో పదోతరగతి చదువుతున్న 125 మంది విద్యార్థులకు రావికమతం మండలం కొత్తకోట గ్రామానికి చెందిన కేదారశెట్టి చంటి (యుఎస్ఏ) రూ.15వేల విలువ చేసే స్టడీమెటీరియల్స్‌ను వితరణగా ఇచ్చారు. ఈ మేరకు 125 పుస్తకాలను హెచ్.ఎం. అప్పలరాజు చేతుల మీదుగా విద్యార్థులకు అందజేశారు.

సంక్రాంతి కానుకల పంపిణీ

పరవాడ, న్యూస్‌టుడే: సంక్రాంతి పండగను ప్రజలంతా ఆనందంగా చేసుకోవాలనే లక్ష్యంతో ప్రభుత్వం చంద్రన్న సంక్రాంతి కానుకలను ఉచితంగా అందిస్తోందని పెందుర్తి ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి అన్నారు. చంద్రన్న సంక్రాంతి కానుకల పంపిణీ కార్యక్రమాన్ని సోమవారం వెన్నెలపాలెంలో బండారు ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభించారు. సర్పంచి బండారు మాధవీలత, ఎంపీటీసీ సభ్యుడు పైలా రథాల సన్యాసిరావు, తదితరులు పాల్గొన్నారు. 56వ వార్డు పరిధి లంకెలపాలెంలో చంద్రన్న సంక్రాంతి కానుకులను జిల్లా తెదేపా కార్యనిర్వాహక కార్యదర్శి రౌతు శ్రీనివాసరావు చేతుల మీదుగా అందజేశారు.

పెందుర్తి: సంక్రాంతి చంద్రన్న కానుకలను సోమవారం సరిపల్లిలో పంపిణీ చేశారు. విశాఖ మార్కెట్ కమిటీ ఛైర్మన్ గొర్లె రామకృష్ణ ముఖ్య అతిథిగా పాల్గొని లబ్ధిదారులకు సరకులు అందజేశారు. కార్యక్రమంలో తెదేపా నాయకుడు రవిసుందర్, తదితరులు పాల్గొన్నారు.



చంద్రన్న కానుక అందజేస్తున్న రామకృష్ణ, తదితరులు

CLASSIFIEDS

REAL ESTATE

FLAT FOR SALE

3 BHK Apartment Flats available for Sale at Sheelanagar Cost per Sft.: 2500/- Cont: 9494166863, 0891-2574666.

JOBS

MNC Bank Oriented Parttime Job Opportunity for Housewives & Retired Persons Age above 40 Yrs, Qul: Inter. ✆ 89191 42305.

సూపర్‌వైజర్స్ కావలెను. ప్రభుత్వరంగ సంస్థ కాంట్రాక్టర్ వద్ద లైట్ వెహికిల్స్ (కార్స్) మెయింటెనెన్స్ చూసుకొనుటకు అనుభవం గలవారు కావలెను. ఆకర్షణీయమైన జీతం. ✆ 99121 26115.

కారు డ్రైవర్స్ కావలెను. ప్రభుత్వరంగ సంస్థ కాంట్రాక్టర్ వద్ద పనిచేయుటకు మంచి నడవడిక + LMV లైసెన్స్ + బాడ్జి కలిగిన డ్రైవర్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం. ✆ 99121 26115.

BUSINESS SERVICES

BUSINESS OFFER

Wanted Independent Buisness Assosiates to do Part/full time work in Our New Branch to Make Extra Income Age 25+ ✆ 78421 76975.

థర్మాకోల్ & పేపర్‌ప్లేట్స్, టీ కప్స్, అగరబత్తి తయారీ మెషిన్లు & రా మెటీరియల్ కలవు. నె॥ 20 వేలు ఆ॥, బై బ్యాక్ అగ్రిమెంట్, (నో ఛార్జెస్). స్కై ఇంజినీరింగ్, వైజాగ్ - 77940 62711.

బట్టలు షాపు (ఫర్నిచర్‌తో) G+1 1800 Sft (900+ 900) E/F గోపాలపట్నం మెయిన్ రోడ్‌లో అద్దెకు/ లీజుకు ఇవ్వబడును. 9581537250.

XEROX

న్యూఇయర్ స్పెషల్ ఆఫర్: A3 మరియు A4 జెరాక్స్ మిషన్లు మరియు ప్రింటర్లపై ప్రత్యేక డిస్కౌంట్. ఈ ఆఫర్ 31, 1, 2 తేదీలలో మాత్రమే. శ్రీలక్ష్మీ ఎంటర్‌ప్రైజెస్. ✆ 98666 81666.

EDUCATION

3 నెలల్లో 10th, Inter, Degree, PG, Diploma, B.Tech, B.Pharmacy, Ph.D, B.Ed, MBA, MCA, Hotel Management C-Cube, Vizag. ✆ 9573911146.

TUITIONS

Sunrise Engg. Tuitions: for BE, b.Tech, all Branches. All Universities. Result Guarantee Teaching. Home Tuyitions also available. ✆ 77025 75106, 0891-6695502.

HEALTH CARE

బొల్లి, తెల్లమచ్చలు, సోరియాసిస్‌లకు ఎటువంటి పత్యంలేని చికిత్స కలదు. మందులు ఉచితముగా ఇవ్వబడును. సంప్ర॥ 79953 92747, 96030 55647.

HOMEOPATHY

ఆస్తమా, ఎలర్జీ, సైనుసైటీస్, కిడ్నీలో రాళ్లు మొ॥ సమస్యలకు శ్రీకాంత్ హోమియో క్లినిక్ RTC కాంప్లెక్స్ ఎదురుగా, విశాఖ & మెయిన్‌రోడ్, పెందుర్తి. Ph: 98482 47737.

PILES

మూలవ్యాధి భగందరము ఫిషర్ (స్పెషలిస్ట్) రోగము ఎంత పాతదైనా గ్యారంటీ నివారణ Dr. ప్రేమ్‌కుమార్, B.Sc., BAMS, Dr. దీప్తి, Dip. సింగ్‌హోటల్ జం॥ వైజాగ్, న్యూగాజువాక, BC రోడ్ ✆ 9866070593, 8309200608.

WEIGHT LOSS CENTERS

5 వారాలలో డైట్ లేకుండా 8-10 KG ల బరువు, చేతులు, తొడలు, పొట్ట సైజు, మలబద్దకం, గ్యాస్ట్రిక్ ప్రాబ్లం, మోకాళ్ళనొప్పులు తగ్గుతాయి. Ph: 9059320974



నూతన సంవత్సర మరియు సంక్రాంతి స్పెషల్ ఆఫర్

ఆనందం ఆరోగ్యం ఇక మీ సొంతం

బరువు తగ్గడంలో ప్రపంచ వ్యాప్తంగా ఆదరించబడుతున్న నూతన విధానం

Slim... Simple...

ఎటువంటి మందులు, డైటింగ్ లేకుండా ఆరోగ్యంగా నెలకు 3-5 కిలోలు బరువు తగ్గండి

న్యూఇయర్ సందర్భంగా 50% డిస్కౌంట్

(మూడు రోజులు మాత్రమే)

PRANA GNANA

A.P., Telangana, Karnataka

94 94 55 30 30

94 94 77 30 30

HOME NEEDS

PEST CONTROL

No Smell, No Polution Genuine & Safe. Govt. Licenced Spl. in Termite & Cockroach Coastal Pest Control. Ph: 0891-6532121, 8121219307.

Pest Masters India (Bayer Network Partner & ISI Certified) Call: 9866544868 for Pest Control Services (Termite, Cockroach etc.).

Hari Pestcontrol: White Ants, Cockroaches, Rats, Lizards, Spider for Old & New Buildgs, Aptmt Services ✆ 9000253382, 9010001239.

PEOPLE CARE

OLD AGE HOME

SVS Old age Home, VZM. భోజన వసతి, 1st AID వైద్యం మంచం పట్టినవారిని కూడా వైద్యం చేయబడును. హోమ్ కేర్ సదుపాయం కలదు. 9440435006.

మదర్ & ఫాదర్ ఓల్డేజ్‌హోం & హోంనర్సింగ్ సర్వీసెస్ గురుద్వార జంక్షన్ వద్దవున్న మా ఓల్డేజ్‌హోంలో డాక్టర్ల పర్యవేక్షణలో వృద్ధులకు, బెడ్ పేషెంట్లకు ఆశ్రమసేవలు & మీ ఇంటివద్దకే నర్సింగ్ సేవలు. ✆ 7794948777.

మన గాజువాకలో గల సిటీఓల్డేజ్ హోంలో వృద్ధులకు, బెడ్ పేషెంట్స్‌కు మంచి వాతావరణంలో రుచికరమైన భో॥ 24 గం॥, డా॥ నర్సింగ్, ఆయా సేవలు మా హోంనందు అందించబడును. 7,000 నుండి మొదలు. ✆ 9100817761/ 62

రైల్వే న్యూకోలనీ & గాజువాకలో వృద్ధులకు, మంచాన ఉన్నవారికి మంచి వాతావరణంలో, రుచికరమైన భోజనం. డా॥ & 24 Hrs. నర్సుల పర్యవేక్షణలో మీ ఇంటి వద్దకు సేవలు కలవు. ✆ 8790449799.

REAL ESTATE

FLAT FOR SALE

3 BHK Flat 2270 Sft. N/F & S/F at Plot No.36 Doctors Colony, Seethammadhara. Ready to Start. Contact: 9866611179 / 9640755318.

2 BHK 1025 Sft 3rd Floor Gitam College Main Road, Lift, Car Parking, Yendada. ✆ 8099920300.

@ 34 Lacks 3BHK, 1420 Sft East Facing, 2 Car Parking Near Sheelanagar, 100% Vastu, Documents in Bank. 10K Rent. ✆ 9059119567

FLAT FOR SALE
Madhurawada Gated Community Flats, 2 BHK, 3BHK 1043 Sft to 1680 Sft . All Facings Available, 80% Loan, Ready to Occupy
Call: 7729065645

HOUSE FOR SALE

Individual G+1 House in 267 Sq.Yds, 2 Road Corner, West Gate, North Entrance, 2 BRTS Roads 2 Cars Park @ Gopalapatam (VUDA) Balaji Gardens. Price. 1.80 Crore. Cont: 98851 80930.

House with VUDA LP No. Construction Cost per Sft. Rs. 1499/- Plots Avl 90, 167, 180, 200, 267 Sq.Yds. (1) Near Vizag City at "Y" Jn., Near IIM Dorathota Bheemili Road (2) Atchutapuram (3) Pendurthi. In Gated Community. 65% Bank Loan. Venugopal, Director, Diamond Home Projects. 7995881655.

Independent House 3 Floors 100 Sq.Yds North Facing at BVK College Backside Road, Dwarakanagar, Vizag. ✆ 7995106813.

40 Lakhs independent Houses 1600 Sft, east facing 40 feet road, ready to occupy at Pendurthi and China Mushidiwada House Plot 5 Lakhs 2 KM new 6 lines bypass Road. 7661970899, 7661973283.

38 Lakhs 3 BHK independent House (1600 Sft) for sale at China Mushidiwada. Bank loan available. Contact: 7661970899, 7661973283.

LAND FOR SALE

3 Acres Land for Sale at Bheemili Bank Colony 200 Yds VUDA Plot for Sale at Sukhibhava Layout Bheemili. ✆ 99894 58845.

PLOT FOR SALE

VUDA LP No Plots At SONTYAM Highway & Gandigundam. Price Starts From 6.95 Lac. Loans Available. ✆ 8639273289

విజయనగరం, గంటస్తంభంకు 3 కి.మీ. సమీపంలో ఉడా అప్రూవ్డ్ Plots అతి తక్కువ ధరలకే అమ్మబడును. స్పాట్ రిజిస్ట్రేషన్. బ్యాంకు లోన్ కలదు. సంప్రదించండి. సెల్: 7386312528.

VZM to VSP హైవే ఆనుకొని బెటాలియన్ దగ్గర ఉడా అప్రూవల్ గేటెడ్ కమ్యూనిటీలో అన్ని సదుపాయాలతో ప్లాట్లు, అపార్ట్‌మెంట్స్, ఇండివిడ్యువల్ హౌసెస్ కలవు. స్పాట్ రిజిస్ట్రేషన్, లోన్ సౌకర్యం. 7702969356, 9603103764.

విజయనగరం కలెక్టర్ ఆఫీస్ దగ్గర 1250చ॥గ॥ Vuda ప్లాట్ E/N/W కార్నర్, అర్జెంట్ సేల్ ఓన్లీ డైరెక్ట్ పార్టీస్ @ Sq.yd. 5000/- ✆ 9052445644.

సిరివెంకటేశ్వరవారి VUDA ప్లాట్లు @ ఆనందపురం, భీమిలి, తగరపువలస, భోగాపురం, దాకమర్రి, అచ్యుతాపురం స్పాట్ రిజి॥ ✆ 9246667272, 9246267272.

అనకాపల్లికి అతి చేరువలో చినబాబు కాలనీ దగ్గర 3 సెంట్లు ఇండ్ల స్థలం అమ్మకంనకు కలదు. Cont: 7989814624.

తగరపువలసకు 1KMలో అతితక్కువ ధరలో ఉడా ప్లాట్స్ కలవు. చ॥గ॥ 8,500/- మాత్రమే. Contact: 7032776515.

కొత్తవలస టౌన్ పరిధిలో తక్షణమే ఇల్లు కట్టుకొనే ఫెసిలిటీతో బిల్డింగ్‌లకు ఆనుకొని రైల్వేస్టేషన్ దగ్గర్లో 30 ఫీట్ రోడ్స్‌తో స్థలం చ॥గ॥ 2900/-కే ✆ 9059334789.

విశాఖజిల్లాలో విలేజ్ ఆనుకొని 30 ఫీట్‌రోడ్స్, కన్వర్షన్‌తో, మార్కెట్, బస్‌స్టాప్, వెంటనే ఇల్లు కట్టుకొనే ఫెసిలిటీతో ఒక్కొక్క Bit 500 చ॥గ॥. చ॥గ॥ 1200/-కే. 9618885533.

REPAIRS

TV REPAIR

9989962939 TV రిపేరా? 1 ఫోన్ కాల్‌తో మీ ఇంటి వద్దనే Ex-Enggచే TV, LED, LCD, A/C, ఫ్రిజ్స్, వాషింగ్‌మెషిన్స్ స్పాట్ రిపేరు. (25 సం॥లు సంస్థ) 5 Yrs వారంటీ. చార్జీ 49/-. SS ఎలక్ట్రానిక్స్.

JOBS

Medical Transcription Medlines Provides Training cum Immediate Placement Assistance. ✆ 81062 24343, 0891-6646606.

Wanted Teachers to Tech Maths & Science for the Classes V, VI, VII & Telugu for the Classes VIII to X. Contact: MSM (EM) School, Akkayyapalem, VSP-16. ✆ 0891-2560985.

Wanted Telecallers (Female) & Male Executives for Airtel - Srinagar - Gajuwaka Freshers also apply. 9100056780 / 81.

Required 15 Yrs Exp. in HR & Admin Maager for Reputed Comapny in Duvvada Prefered Ex-Serviceman CV: ows.job@gmail.com

Wanted Exp. Salesman for Men's Wear Showroom (Experience Compulsory) Modern Point, Dwarakanagar, Vizag. Cont: 7995880376.

Office Assistant/ Production Supervisor for Tiles Manufacturing Company at Madhurawada, VSKP. With/without experience. Send resume to: kapparao_p@yahoo.com ✆ 8885504899.

SVL బ్యాంకులోన్స్‌లో ఆఫీస్ అసిస్టెంట్‌గా పనిచేయుటకు ఇంటర్ చదివిన 25 సం॥లోపుగల వారు కావలెను. ఫిక్స్‌డ్ జీతం: 8000+ 10,000/- ఇవ్వబడును. ✆ 9395111149.

విశాఖపట్నం నగరపరిధిలో జరుగుతున్న డోర్ to డోర్ హౌసింగ్ సర్వేకు అర్జెంట్‌గా డిగ్రీ/ ITI/ డిప్లమో ఫెయిల్ or పాస్ అభ్యర్థులు కావలెను. సంప్ర॥ 9603485698, 9603445562 (రవితేజ)

ప్రముఖ SFC సంస్థ నందు పనిచేయుటకు MBA, B.Tech., Dip., Degree / Inter చదివిన యువతి, యువకులు కావలెను. జీ॥ 8K - 12K + వసతి. ✆ 7013315740.

ప్రముఖ హోర్డింగ్ సంస్థకు ఆయా జిల్లాలలో వర్క్-సూపర్‌వైజర్లు కావలెను. (ఇంటర్/ITI Civil). అనుభవముబట్టి జీతము. ✆ 99634 71011. మెయిల్: kalyaniadsresumes.1986@gmail.com

మీసేవ కేంద్రంలో పనిచేయుటకు కంప్యూటర్ పరిజ్ఞానం కలిగిన అమ్మాయి కావలెను. మాధవధార. సంప్రదించండి. 7396881444.

వెంకోజిపాలెం ఏరియా హాస్పటల్లో పనిచేయుటకు హౌస్‌కీపింగ్, ఆయాలు మరియు వార్డు బాయ్స్ కావలెను. జీతం మగవారికి 10 వేలు, ఆడవారికి 9 వేలు. ✆ 0891-6644668, 9573377888.

నిరుద్యోగ యువతీయువకులకు DTP, Hardware కంప్యూటర్ కోర్సుల్లో ఉచిత శిక్షణ, వసతి మరియు ఉపాధి కల్పించబడును. ✆ 7032256333, 7680801780.

శ్రీగణపతి దుర్గాదేవి ఆటో ఫైనాన్స్ షోరూంలో పనిచేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్/ రికవరీ ఎగ్జిక్యూటివ్స్, సిస్టమ్ ఆపరేటర్ (M/F) కావలెను. ✆ 88850 66228, 79896 41110.

ఖాదీ గ్రామోద్యోగ్ (KVIC, Govt. of India) ఆధ్వర్యంలో పని చేయుటకు సేల్స్ ఆఫీసర్స్ మరియు ఏజెన్సీ నిర్వహించు నైపుణ్యం కలిగిన వ్యక్తులు కావలెను. ✆ 95335 55588

ప్రముఖ ఇంజన్ ఆయిల్ కంపెనీ డిస్ట్రిబ్యూటర్ దగ్గర అనకాపల్లి పరిదిలో పనిచేయుటకు డ్రైవర్, సేల్స్‌మెన్ కావలెను. ✆ 9848186929, 9848789656.

తుని వైభవ్ వెహికల్ ఫైనాన్స్‌నందు జాబ్స్ చేయుటకు ఎంప్లాయిస్ కావలెను. రికవరి ఎగ్జిక్యూటివ్స్-9 టీమ్‌లీడర్స్-4 సేల్స్ ఎగ్జిక్యూటివ్స్-5 ✆ 80747 67440, 93983 84544.

గాజువాక, గోపాలపట్నం, జగదాంబలో ప్రముఖ షాపింగ్‌మాల్‌లో పనిచేయుటకు యువకులు కావలెను. వయస్సు: 18 నుండి 35. జీతం: 10,000. ✆ 9618489173, 9603463555.

ఉచిత శిక్షణ Hardware / Networking, Animation, (Non-Voice Process) కోర్సుల్లో శిక్షణిచ్చి ఉపాధి కల్పించబడును. ✆ 7337333631, 9000140250.

Vizagలో Master Minds విద్యాసంస్థనందు పనిచేయుటకు Male Marketing Executives కావలెను. Working Period Jan-18 to June-2018, Qualification Inter/Degree, Two Wheeler Must. Salary 10000/- to 12000/-+Petrol Allowance. Cell. 80085 57071.

హైదరాబాద్‌లోని ఇళ్ళల్లో 24 గం.లు వృద్ధులకు సేవచేయడాన్కి, పిల్లలను చూస్కోవడాన్కి 100 మంది ఆడ/మగవారు కావలెను. జీతం:10 వేలు. భోజనం+వసతి ఫ్రీ. ✆ 7032025222

Amruta's 6teen to 6t wanted experienced qualified Hair Stylist n Beautician & House keeping for a family salon. C: 9640662999.

ప్రముఖ స్వీట్‌షాప్ హౌస్‌కీపింగ్‌లో సెక్యూరిటీగా పనిచేయుటకు పురుషులు కావలెను. జీతం: 8000/- Ph: 8106532652.

రిసెప్షనిస్టు M/F డిగ్రీ పాసై హిందీ మాట్లాడగలవారు కావలెను. 8th క్లాసు వారు రూమ్‌బాయ్స్‌గా కావలెను. జాబిలి, విశాఖ. ✆ 98483 59977, 90305 12553.

రాంబిల్లిలో ఎలక్ట్రికల్ & మెకానికల్ వర్క్స్ పనిచేయుటకు ITI మరియు డిప్లొమా (EEE & MEC) చదివి 0-1 Yr. అనుభవంగలవారు కావలెను. ✆ 90591 32562.

SECURITY GUARDS

తగరపువలస పరిసర ప్రాంతాలలో పనిచేయుటకు సెక్యూరిటి గార్డ్స్ కావలెను. 8 గం॥ డ్యూటి. జీతం: 8500/- PF, ESI, రూమ్, క్యాంటీన్ సదుపాయం కలదు. 9246984359, 9248084347, 7093066626.

TOURS & TRAVELS

గోవా, కర్ణాటక 20 క్షేత్రాల యాత్ర జనవరి 19న జనవరి 29న శిరిడి+ 5 జ్యోతిర్లింగాలతో 21 క్షేత్రాలు, శివరాత్రికి రామేశ్వరం+ 30 క్షే॥ ఫిబ్రవరి 7న. ✆ 98662 46466.

19రో॥ చార్‌ధామ్ యాత్ర:- కేదార్, బద్రి, గంగోత్రి, యమునోత్రి, హరిద్వార్, బ్రహ్మకపాలం, ఋషికేష్, ఆగ్రా, మధుర, బృందావన్, ఢిల్లీ, కురుక్షేత్ర, బ్రహ్మసరోవరం. రైల్లో యాత్ర తేది: 2-5-2018, మనిషి ఒక్కరికి 22999/- Sreeman Travels, VSP. ✆ 9949386768, 7989815744.

14 రో॥ నేపాల్- ముక్తినాథ్ యాత్ర. ఖాట్మాండ్, ముక్తినాథ్, జనక్‌పూర్, లుంబిని, పోఖ్రా, మనోకామ్న, కాశీ తే. 27.03.18 Rs @ 15,999/- పసుపతినాథ్ ట్రావెల్స్. ✆ 96767 43487.

శ్రీలంక శాంకరీదేవి యాత్ర * 23/1/18 * 8 రో॥ * కొలంబో * ట్రింకోమలి * జాఫ్నా * సీతాదేవి వనవాసం * ఆంజనేయస్వామి * సుబ్రహ్మణ్యంస్వామి * శ్రీ భువనేశ్వరి ట్రావెల్స్, విశాఖ ✆ 98496 56525/ 81215 56525.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారులు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తలు బ్లాక్- లిస్టులో ఉంచబడతారు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

ఏయూలో నూతన సంవత్సర వేడుకలు

ఏయూ ప్రాంగణం, ఎంవీపీకాలనీ, న్యూస్‌టుడే : విశాఖ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని భాజపా నాయకులు పెద్దఎత్తున వచ్చి ఎంపీ హరిబాబుకు నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్పారు. బీజేవైఎం రాష్ట్ర కార్యదర్శి భీశెట్టి నూకేశ్వరరావు నేతృత్వంలో జ్ఞానాపురం హోల్‌సేల్ మార్కెట్ కళాశీలు, మేస్త్రీలు వచ్చి ఎం.పి. హరిబాబును కలిసి శుభాకాంక్షలు చెప్పారు.

★ ఏయూలో నూతన సంవత్సర వేడుకలు సోమవారం ప్రతి విభాగంలోను ఆనందోత్సాహాల మధ్య నిర్వహించారు. వీసీ ఆచార్య నాగేశ్వరరావు దంపతులకు రిజిస్ట్రారు ఆచార్య ఉమామహేశ్వరరావు దంపతులు శుభాకాంక్షలు తెలిపారు. రెక్టార్ ఆచార్య గాయత్రిదేవి, పలువురు విభాగాల అధికారులు, బోధన, బోధనేతర సిబ్బంది, ఉద్యోగులు కూడా వీసీకి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.



ఎం.పి. హరిబాబుకు శుభాకాంక్షలు తెలియజేస్తున్న భాజపా నాయకులు

భవనంపై నుంచి పడి కార్మికుడి మృతి

మాధవధార, న్యూస్‌టుడే: 104 ఏరియా బాపూజీనగర్‌లో నిర్మాణం జరుగుతున్న నాలుగో అంతస్తు నుంచి కింద పడి ఒక కార్మికుడు మృతి చెందాడు. ఎయిర్‌పోర్టు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సీతమ్మధారకు చెందిన మృదుల వసంతరావు (46) కూలిపని చేస్తుంటాడు. సోమవారం ఉదయం బాపూజీనగర్‌లో నిర్మాణం జరుగుతున్న ఒక భవనం వద్దకు పనికి వచ్చాడు. పనిలో భాగంగా నాలుగో అంతస్తులో వేస్తున్న స్లాబ్ కోసం కర్రలను తీసుకువెళ్తుండగా ఒక్కసారిగా కాలు జారి అమాంతంగా కింద పడిపోయాడు. దీంతో తలకు, కాళ్ళకు తీవ్ర గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ఎయిర్‌పోర్టు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు ప్రమాదానికి గల కారణాలను నమోదు చేశారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కేజీహెచ్‌కు తరలించారు. మృతి చెందిన ఎం.వసంతరావుకు భార్య ఈశ్వరమ్మ, ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు. కుటుంబానికి పెద్దదిక్కు మృతి చెందడంతో కుటుంబ సభ్యుల్లో తీవ్ర విషాదం నెలకొంది.

'రేషన్ సరుకుల్లో నాణ్యత లోపిస్తే వెనక్కి ఇచ్చేయండి'


మాధవధార, న్యూస్‌టుడే: చౌక దుకాణాల్లో ప్రతి నెలా అందజేస్తున్న బియ్యం, చంద్రన్న కానుకల్లో నాణ్యత లేకపోతే వినియోగదారులు వెనక్కి ఇచ్చేయవచ్చునని, తక్షణమే వారికి డీలర్లు మంచి సరుకులను ఇస్తారని ఆంధ్రప్రదేశ్ ఆహార కమిషన్ సభ్యుడు ఎల్.బి.వెంకట్రావు తెలిపారు. సోమవారం మాధవధార, మర్రిపాలెంలో ఉన్న రేషన్ డిపోలు 53, 73లో చంద్రన్న సరుకుల నాణ్యతను, స్టాక్‌ను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా పలువురు వినియోగదారులతో మాట్లాడి సరుకుల్లో నాణ్యత ఎలా ఉందో అడిగి తెలుసుకున్నారు. ప్రతి నెలా వినియోగదారులకు ఇస్తున్న బియ్యాన్ని ఎవరైనా విక్రయించినట్లుగా తెలిస్తే వారి కార్డును రద్దు చేయడంతో పాటు, బియ్యాన్ని కొనుగోలు చేసిన వారిపై కేసులు నమోదు చేస్తామని తెలిపారు. డిపోల్లో ఉన్న సరుకుల నాణ్యత ఆయన పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. అనంతరం పలువురు వినియోగదారులకు చంద్రన్న సరుకులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్కిల్-1 ఏఎస్‌ఓ కె.మూర్తి, ఆర్.ఐలు భారతి, అనిల్, డిపో డీలరు జి.భాస్కరరావు పాల్గొన్నారు.



మాధవధారలో సరుకుల నాణ్యతపై వినియోగదారులను అడిగి తెలుసుకుంటున్న ఆహార కమిషన్ సభ్యుడు వెంకట్రావు

కళాంజలిలో 'మ్యారీగోల్డ్' వస్త్రశ్రేణి






ఈనాడు, హైదరాబాద్: చేనేతలకు, అల్లికలకు సరికొత్త డిజైన్లకు చిరునామాగా నిలుస్తున్న కళాంజలిలో ఇప్పుడు సంప్రదాయ మ్యారీగోల్డ్ డిజైన్లు అందుబాటులోకి వచ్చాయి. కార్యాలయాలకు వెళ్లేటప్పుడు, ఇంట్లో వేసుకునేందుకు అనువుగా.. కాటన్, సిల్క్ దుస్తులు ఆకట్టుకుంటున్నాయి. మంగళగిరి కుర్తీపైన నలుపు రంగు ముద్రలతో... కాలర్ దగ్గర పూల అల్లికలు మరింత ఆకర్షణగా కనిపిస్తున్నాయి. మంగళగిరి బాటమ్, కాటన్ దుప్పట్టాలు ఆకర్షణీయమైన రంగుల్లో ఉన్నాయి.

వివరాలకు www.kalanjali.com, www.facebook.com/kalanjali.com సందర్శించండి.

ముఖ్యమంత్రికి ఎమ్మెల్సీ మూర్తి శుభాకాంక్షలు



పెదవాల్తేరు, న్యూస్‌టుడే : రాష్ట్రం ప్రగతిపథంలో నడిపించడంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కృషిపై ప్రజలు సంతృప్తిగా ఉన్నారని శాసనమండలి సభ్యులు ఎం.వి.వి.ఎస్.మూర్తి అన్నారు. నూతన సంవత్సరం పురస్కరించుకొని అమరావతిలో ముఖ్యమంత్రిని కలిసి అభినందనలు తెలిపారు. దేశంలో నవ్యాంధ్రప్రదేశ్ అగ్రగామిగా నిలవాలని ఆకాంక్షించారు.

సామాజిక కార్యక్రమాలకు పెద్ద పీట



అరుణోదయ ప్రత్యేక పాఠశాలకు బస్సును అందజేస్తున్న ఉక్కు సీఎండీ పి.మధుసూదన్

ఉక్కునగరం, న్యూస్‌టుడే: సామాజిక కార్యక్రమాలకు చేయూతనివ్వడంలో విశాఖ ఉక్కు పెద్ద పీట వేస్తోందని ఉక్కు సీఎండీ పి.మధుసూదన్ అన్నారు. ఉక్కునగరంలోని అరుణోదయ ప్రత్యేక పాఠశాలకు సీఎస్ఆర్ విభాగం ద్వారా సమకూర్చిన రూ. 17 లక్షల విలువైన 51 సీట్ల సామర్థ్యంగల బస్సును సోమవారం అందజేశారు. ఈ పాఠశాల ద్వారా వందమంది విభిన్న ప్రతిభావంతులైన పిల్లలకు విద్యనందించడం అభినందనీయమని ప్రశంసించారు. విశాఖ ఉక్కు ఏటా వీరి కోసం రూ. 30 లక్షలు వెచ్చిస్తోందని అధికారులు తెలిపారు. కార్యక్రమంలో డైరెక్టర్లు పి.సి.మహాపాత్ర, పి.రాయ్ చౌదరి, కె.సి.దాస్, వి.వి.వేణుగోపాలరావు, పి.కె.రథ్, విఎంఎస్ అధ్యక్షురాలు బిందు మహాపాత్ర, కార్మిక సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మద్యం తాగి వాహనం నడిపిన వారిపై కొరడా

రెండు రోజుల్లో 974 మందిపై కేసులు

పూర్ణామార్కెట్: నూతన సంవత్సర వేడుకల్లో మద్యం తాగి వాహనాలు నడిపిన చోదకులను అధిక సంఖ్యలో అదుపులోకి తీసుకున్నామని నగర ట్రాఫిక్ ఏసీపీ కింజరాపు ప్రభాకర్ అన్నారు. సోమవారం ఉదయం నగర పోలీసు కమిషనర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కౌన్సెలింగ్ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ డిసెంబరు 30, 31 తేదీల్లో మద్యం తాగివాహనాలు నడుపుతోన్న 974 మంది చోదకులు పట్టుబడ్డారని వివరించారు. 30న నిర్వహించిన తనిఖీల్లో 324 మందిని, 31న 650 మందిని అదుపులోకి తీసుకొని వాహనాలను స్వాధీనం చేసుకున్నామన్నారు. దీంతో పాటుగా మైనర్ చోదకులను కూడా అదుపులోకి తీసుకొని, వారికి అవగాహన కల్పించామన్నారు. కార్యక్రమంలో ఈస్టు ట్రాఫిక్-1 సీఐ సీహెచ్ శ్రీనివాసరావు సిబ్బంది పాల్గొన్నారు.



అవగాహన కార్యక్రమంలో ప్రసంగిస్తున్న ట్రాఫిక్ ఏసీపీ కె.ప్రభాకర్

పిచ్చికుక్క దాడి.. పలువురికి గాయాలు

గోపాలపట్నం: పిచ్చికుక్క స్వైరవిహారం చేసి పలువురిని గాయపరచిన ఘటన గోపాలపట్నం పరిసర ప్రాంతాల్లో సోమవారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే.. జీవీఎంసీ 66వ వార్డు నాగేంద్రకాలనీకి చెందిన పి.కళాజ్యోత(8), సాయినగర్‌కు చెందిన జ్ఞానేష్(11), ఆశీష్‌కుమార్(11)లతోపాటు మరో నలుగురిపై కాళ్లు, చేతులు ఎక్కడిబడితే అక్కడ చీల్చి తీవ్రంగా గాయపరచింది. బాధితులు జ్వరం, నొప్పులతో బాధపడుతున్నారు. వీరితోపాటు ఇతర ప్రాంతాలనుంచి ఇక్కడికి వచ్చిన పలువురిపై కూడా దాడికి పాల్పడినట్లు నివాసితులు ఆరోపిస్తున్నారు. క్షతగాత్రులు పలువురు గోపాలపట్నం 30 పడకల ఆసుపత్రి, సింహాచలం గ్రామీణ ఆరోగ్యకేంద్రం, ప్రైవేట్ ఆసుపత్రులను ఆశ్రయించారు. గతేడాది నవంబర్ 10వ తేదీన కూడా ఇదే మాదిరిగా కొత్తపాలెం, వెంకటాపురం, పద్మనాభనగర్ పరిసర ప్రాంతాల్లో 20మందిపై పిచ్చికుక్క దాడి చేసింది. అయినా జీవీఎంసీ అధికారులు కుక్కల నియంత్రణపై పట్టించుకోలేదని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. గోపాలపట్నం పరిసర ప్రాంతాల్లో కుక్కలు గుంపులు గుంపులుగా రాత్రీ, పగలు తేడా లేకుండా తిరుగుతుంటాయి. వాటికి ఎదురుపడితే వెంటపడి గాయాలు చేస్తున్నాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

కేంద్రానికి భూగర్భ విద్యుత్తు లైన్ల ప్రతిపాదనలు

సింహాచలం: విద్యుత్ శాఖలో కొత్తవాహనాలు కొనుగోలు చేయాలని ప్రతిపాదించామని ఏపీఈపీడీసీఎల్ మేనేజింగ్ డైరెక్టర్ హెచ్.వై. దొర అన్నారు. సోమవారం ఆయన అప్పన్న స్వామిని దర్శించుకున్నారు. అనంతరం మాట్లాడుతూ సంస్థలో 50 కొత్త వాహనాల కొనుగోలుకు ప్రభుత్వం కూడా ఆమోదం తెలిపిందన్నారు. వీటిని రాష్ట్రంలో అవసరమున్న అయిదు జిల్లాలో వినియోగిస్తామన్నారు. భూగర్భ విద్యుత్తు లైన్ల ప్రతిపాదనలు కేంద్ర ప్రభుత్వానికి పంపించామన్నారు. అక్కడి నుంచి అనుమతులు రాగానే పనులు ప్రారంభిస్తామన్నారు. తొలుత ఆయనకు ఆలయ అధికారులు స్వాగతం పలికారు. కప్ప స్తంభం ఆలింగనం చేసుకుని బేడ మండపం ప్రదక్షిణ చేశారు. అంతరాలయంలో స్వామికి పూజలు నిర్వహించారు.

కప్ప స్తంభం వద్ద పూజలు చేస్తున్న హెచ్.వై. దొర దంపతులు →



అప్పన్న సేవలో ప్రముఖులు

సింహాచలం, న్యూస్‌టుడే: ఆంగ్ల సంవత్సరాదిని పురస్కరించుకుని సోమవారం శ్రీవరాహ లక్ష్మీ నృసింహ స్వామిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గణబాబు, ముంబాయి దిల్లీ కారిడార్ సీఈవో అఖిలేష్ కుమార్ శర్మ, సినీ సంగీత దర్శకుడు తమన్ స్వామిని దర్శించుకున్నారు. కప్ప స్తంభం ఆలింగనం చేసుకుని అంతరాలయంలో స్వామికి పూజలు నిర్వహించారు. పండితులు వేద మంత్రాలతో ఆశీర్వదించారు.



కప్ప స్తంభం వద్ద పూజలు చేస్తున్న ఎంపీ ముత్తంశెట్టి శ్రీనివాసరావు దంపతులు, ముంబయి-దిల్లీ కారిడార్ సీఈవో అఖిలేష్ కుమార శర్మ దంపతులు, సింహాచలంలో సంగీత దర్శకుడు తమన్

లవ్ విశాఖ.. VIZAG వెలుగుల శిఖ..



- రాబోయే పదేళ్లలో సమకూరే ఆధునిక సదుపాయాలెన్నో
- ఇప్పటికే పునాదులు వేసిన యంత్రాంగం
- చక్కటి ఆరోగ్యకర జీవనంపైనే ఎక్కువ దృష్టి


ఈనాడు- విశాఖపట్నం

కొత్త సంవత్సరం వేళ సరికొత్త ఆకాంక్షలు మొగ్గ తొడగడం సహజం. ఆ ఆశలకు పక్కా ప్రణాళిక తోడైతే అద్భుత ఫలితాలు కళ్లముందు సాక్షాత్కరిస్తాయి. ఒక కుటుంబానికైనా.. ఒక వ్యవస్థకైనా ఇదే వర్తిస్తుంది. మన నగరాన్ని కూడా అద్భుత స్థాయిలో వెలిగించేందుకు మనవైన ఆలోచనలతో ముందుకెళ్లాల్సిన అవసరాన్ని ఈ నూతన సంవత్సరం గుర్తుచేస్తోంది. విశాఖ ప్రగతి శిఖ మరింత వెలుగులీనేలా... మన నగరం ప్రజలకు అద్భుత అవకాశాలను, ఆహ్లాద జీవన విధానాన్ని అందించేలా తీర్చిదిద్దాలంటే స్థిరమైన మార్గాన్ని ఇప్పుడే నిర్మించాలి.

ఇళ్ల సంఖ్య పెరిగేదిలా...

2021 : 8.17 లక్షలు
2031 : 10.66 లక్షలు
✦ ప్రస్తుతం ఒక్కో ఇంట్లోని వ్యక్తుల సగటు : 4






ప్రకృతికి ప్రాధాన్యం

రానున్న దశాబ్ద కాలంలో నగరంలో ప్రకృతి రమణీయ మరింత ఉట్టిపడాలంటే ఇప్పటినుంచే పక్కా ప్రణాళికతో ముందడుగు వేయాలి.

✦ నగర భూభాగంలో ఇప్పుడున్న హరిత ప్రాంతం 15,673 హెక్టార్లు.

✦ ఏటా 3శాతం ప్రాంతంలో మొక్కలు, పచ్చికల్ని పెంచి హరితహారంగా మార్చాలని జీవీఎంసీ అధికారులు ప్రతిపాదిస్తున్నారు. ✦ ఆయా ప్రాంతాల్లో కట్టడాలు, ఆక్రమణల్లాంటివేవీ ఉండకుండా చూడాలనేది వ్యూహం.

ఆరోగ్య సవారీ..



నగరవాసులు నడక సాగించేందుకు అనువుగా కొన్ని ప్రత్యేక ప్రాంతాల్ని ఎంపికచేసేందుకు జీవీఎంసీ అధికారులు ప్రణాళికలు రచిస్తున్నారు.

★ చక్కటి మొక్కలు నాటి, నడకబాటల్ని వేసి.. చుట్టుపక్కల కుటుంబాల వారంతా అక్కడికొచ్చి ఆహ్లాదంగా గడిపేలా ఏర్పాట్లు చేస్తారు.

★ జీఐఎస్ ద్వారా ఇలాంటి ప్రాంతాల్ని ఎంపికచేసేందుకు జీవీఎంసీ కార్యాచరణ రూపొందిస్తోంది. ఆయా ప్రాంతాల్లో నడకబాట దూరం కిలోమీటరు లోపే ఉండేలా ఆలోచిస్తున్నారు.

★ ఇప్పటికే నగరంలో 50 శాతం మంది నడకకు అలవాటుపడినట్లు సర్వేలు చెబుతున్నాయి.

★ సైకిల్‌సవారీని కూడా విస్తృతంగా పెంచాలనే ఆలోచనలు చేస్తున్నారు. ప్రస్తుతం స్మార్ట్‌సిటీలో భాగంగా పలు కీలక మార్గాల్లో సైకిల్‌ట్రాక్‌లు వేస్తున్నారు.

మెట్రో పరుగులు

విశాఖ మెట్రో ప్రాజెక్టు ప్రస్తుతం టెండరు దశలో ఉంది. మంచి ఆలోచనలతో వచ్చిన సంస్థకు ఈ పనుల్ని అప్పగించనున్నారు. పనులు అప్పగించిన నాటి నుంచి ఆరేళ్లలో ప్రాజెక్టు పూర్తిచేయాలనే నిబంధన పెట్టుకున్నారు. రానున్న 10 ఏళ్ల విశాఖ మెట్రో మంచి ప్రగతి సాధిస్తుందనే అంచనాలు ఉన్నాయి.



కంపెనీల గని..



దేశంలోని తూర్పు తీర ప్రాంతాల్లో పారిశ్రామిక వసతుల్ని కల్పించేందుకు ప్రభుత్వాలు నడుంబిగించాయి. ఇందులో భాగంగా విశాఖలో కూడా ఆ స్థాయి వృద్ధి తొణికిసలాడేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. తూర్పు తీరప్రాంతమంతా రూ. వేల కోట్ల సామర్థ్యం గల వాణిజ్యం జరిగేందుకు ఆస్కారం ఉన్నట్లుగా అంచనాలు వేస్తున్నారు. ఇందుకోసం నైపుణ్యాలున్న కార్మికుల్ని తయారుచేయాలనే తలంపుతో ఉన్నారు. ఇందులో భాగంగానే కోల్‌కతా-చెన్నై పారిశ్రామిక కారిడార్‌లో విశాఖను చేర్చినట్లుగా చెబుతున్నారు. ఈ అవకాశంతో విశాఖ అగ్రగనగరంగా రూపుదిద్దుకునే అవకాశం ఉంది. ఇదేస్థాయిలో ఐటీని కూడా వృద్ధి చేయాలని ప్రభుత్వం ప్రాధాన్యంగా పెట్టుకుంది. ఇప్పటికే కంపెనీలు రావడం మొదలుపెట్టాయి. భవిష్యత్తులో రాష్ట్రంలోనే ఐటీనగరంగా మారనుంది.

నగర జనాల మాట..

జీవీఎంసీ పలుచోట్ల నమూనాగా నిర్వహించిన సర్వేలో స్థానికుల వివరాల్ని సేకరించింది. దీన్ని బట్టి వారేం కోరుకుంటున్నారో చెప్పిన విషయాలు ఇవీ...

రవాణా సదుపాయాలు పెరగాలి	78 శాతం
బస్సుల సమాచారం పక్కాగా ఉండాలి	72శాతం
నగరం కాలుష్యపరంగా ఇబ్బందుల్లో ఉంది	68శాతం
పార్కింగ్ సదుపాయాలు ఏమాత్రం బాగాలేవు	53శాతం
నగరంలో ఏటా పెరుగుతున్న వాహనాలు	9 శాతం

విద్యుత్తు వాహనాల సందడి

సింహాద్రి ఎన్టీపీసీ నుంచి 4వేల మెగావాట్ల విద్యుత్తును తెచ్చే ఆలోచనలు సాగుతున్నాయి. దీనికి తోడు మరో 4 వేల మెగావాట్ల ప్లాంటును పరవాడలో ఏర్పాటుచేస్తున్నారు. ఈ అవకాశాన్ని అందిపుచ్చుకొనేలా నగరంలో విద్యుత్తు ఛార్జింగ్ వాహనాల్ని ప్రవేశపెట్టాలనే ప్రతిపాదన ఉంది. అనుబంధంగా విద్యుత్తు ఛార్జింగ్ స్టేషన్లను వీలైనన్ని పెంచాలనేది ఆలోచన. తొలిగా ద్విచక్ర, త్రిచక్ర విద్యుత్తు ఛార్జింగ్ వాహనాల్ని ప్రవేశపెట్టాలని యోచిస్తున్నారు. ఎలక్ట్రిక్ బస్సుల్ని కూడా తీసుకురావాలని ఈ మధ్యే ముఖ్యమంత్రి కూడా ప్రకటించారు.

6 మిలియన్లు దాటొచ్చు..

ప్రస్తుత నగర జనాభా 20 లక్షలకు పైనే ఉంది. అదే విశాఖ మెట్రోపాలిటన్ రీజియన్ మొత్తం కలిపి 53 లక్షల జనాభా ఉందని గణాంకాలు చూపిస్తున్నారు. ఈ సంఖ్య 2021 నాటికి 61 లక్షలకు (6.1 మిలియన్లు) దాటొచ్చని అంచనాలు వేస్తున్నారు. అదే 2030నాటికి 75 లక్షలు దాటే అవకాశాలున్నాయని చెబుతున్నారు. ఇందులో సగం జనాభా కేవలం నగరంలోనే ఉండే అవకాశం ఉంది.



కాలుష్యంపై కన్ను



నగరంలో విస్తరించిన కాలుష్యం ఇప్పటికే ఇబ్బందులకు గురిచేస్తోంది. కాలుష్యాన్ని పూర్తిస్థాయిలో అంచనా వేసే వ్యవస్థ లేవీ నగరంలో లేవు. 2020లోపు జీవీఎంసీ ఆధ్వర్యంలో సూక్ష్మస్థాయిలో కాలుష్యాన్ని పసిగట్టే యంత్రాల్ని నగరంలో అక్కడక్కడా ఏర్పాటుచేయాలనేది ఒక ప్రతిపాదనగా ఉంది. ఈ గణాంకాలు ప్రతీ ఇంటికీ చేరేలా ఆన్‌లైన్ మాధ్యమాల్నీ వినియోగించనున్నారు.

మీ ఫిర్యాదు ఏమైందో చూడొచ్చు

ఇప్పుడు నగరవాసులు గ్రీవెన్స్‌లో ఫిర్యాదు ఇస్తున్నా.. ఏ దరఖాస్తు ఎవరి దగ్గర ఉందో? అది ఏమైందో? అసలు విచారణ కోసం ఎప్పుడు ఫోన్లు చేస్తారో అని పడిగాపులు కాయాల్సివస్తోంది. చాలామంది తమ ఫిర్యాదు ఏమైందో తెలియక రెండోసారి, మూడోసారి కూడా అర్జీలు ఇస్తున్నారు. అలాకాకుండా ప్రతీ ఫిర్యాదును ఆన్‌లైన్‌లో వాటిస్థితిని చూసుకునే విధంగా ఒక వ్యవస్థను జీవీఎంసీ తీసుకురానుంది. రానున్న 5 ఏళ్లలో దీని అమలు ఉంటుందని అధికారులు చెబుతున్నారు.

డిజిటల్ చదువు..

జీవీఎంసీ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ తరగతులు మొదలయ్యాయి. ఇప్పటికే 17 ఉన్నతపాఠశాలల్ని ఈ తరహాలో మార్చారు. విడతలవారీగా ప్రతీ ఏటా కొన్ని పాఠశాలల్ని ఇలా మార్చాలనేది లక్ష్యంగా పెట్టుకున్నారు. స్మార్ట్‌సిటీలో భాగంగా పాఠశాలలకు కొత్తహంగులు తీసుకొచ్చే ప్రయత్నాలూ చేస్తున్నారు. ప్రధానంగా ప్రభుత్వ పాఠశాలల మీద ఆసక్తి పెంచడం, పిల్లల సంఖ్యను వృద్ధి చెందడంపైనే జీవీఎంసీ నిధులు ఖర్చుపెడుతోంది.



నీటి లెక్క పక్కా

నగరంలో 20 నుంచి 40 శాతం పైగా నీరు లీకుల ద్వారానే బయటికి పోతోంది. పైపులైన్లలో ఎక్కడ సమస్యలున్నాయో గుర్తించడం కష్టమవుతోంది. దీనికి 'స్మార్ట్' మార్గాన్ని జీవీఎంసీ ఎంచుకుంటోంది. నీటిపైపులైన్లకు స్కాడా సెన్సార్లను బిగించనున్నారు. ఎక్కడ లీకులున్నాయో, మరమ్మతున్నాయో, నీటి సరఫరా సక్రమంగా జరుగుతోందో లేదో ఈ సెన్సార్లు పట్టేస్తాయి. ముందుగా స్మార్ట్‌సిటీలో భాగంగా ప్రాంత ఆధారిత అభివృద్ధిలో (ఏబీడీ) ఈ వ్యవస్థకు శ్రీకారం చుట్టనున్నారు.



తీరమంతా అందం

✦ ఫిషింగ్‌హార్బర్‌ను అత్యాధునికంగా తీర్చిదిద్దేందుకు ఆలోచనలు చేస్తున్నారు. శీతలీకరణ గోదాములు, రవాణాకు అనువుగా ప్లాట్‌ఫామ్‌లు, అలాగే అక్కడ రక్షణ చర్యలూ చేపట్టనున్నారు.

✦ ఆర్కే బీచ్ రోడ్డుపొడవునా వేడుకలు నిర్వహించుకునేందుకు వీలుగా దారుల్ని సుందరీకరించనున్నారు. సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా ఈ దారుల్ని తీర్చిదిద్దనున్నారు.

✦ రుషికొండ తీర ప్రాంతంలో పర్యాటక అభివృద్ధికి శ్రీకారం చుడుతున్నారు. ఐటీ సెక్టార్ కూడా ఇక్కడే ఉండటంతో ఈ ప్రాంతాన్ని జీవనానికి, పనికి, ఆటలకు కేంద్రంగా మార్చనున్నారు.

✦ కాపులుప్పాడ, తిమ్మాపురం తీరాల్లో సహజ



ప్రకృతికి రక్షణ చర్యలు చేపట్టనున్నారు.

✦ భీమిలిని విడిది ప్రాంతంగా తీర్చిదిద్ది పర్యాటకుల్ని అమితంగా ఆకర్షించాలనేది మరో ఆలోచనగా ఉంది. ✦ డాల్ఫిన్స్ నోస్, కైలాసగిరి ప్రాంతాల్లో పర్యాటకుల కోసం సాహసక్రీడలు, నడకబాటలు, సేద తీరేందుకు వీలుగా ప్రత్యేక ఏర్పాట్లు చేయనున్నారు.

మరిన్ని..

నగరంలో భూగర్భ కేబుల్ వ్యవస్థ పనులు జరుగుతున్నాయి. రూ. 760 కోట్లతో మూడు ఫేజ్‌లుగా తీరప్రాంతంలోని 5శాతం నగరాన్ని (తీరం నుంచి 3 కి.మి. విస్తరణ) పూర్తిచేయనున్నారు. తీరంలో మరింత దూరం విస్తరించేందుకు ప్రభుత్వం కార్యాచరణ రూపొందిస్తోంది. హుద్‌హుద్ తర్వాత నగరంలో చోటుచేసుకుంటున్న కీలక మార్పు ఇది.

✦ బీఆర్‌టీఎస్‌కు అనుబంధంగా గాజువాక వరకూ ఈ తరహా రోడ్లను విస్తరించి.. బస్సుల కోసం ప్రత్యేక మార్గాల్ని వేయనున్నారు.

✦ నగరంలోని గెడ్డల విస్తరణ, మరమ్మతులతో పాటు మధురవాడ, రుషికొండ ప్రాంతంలో రోడ్ల విస్తరణకు నడుం బిగిస్తున్నారు.

తెల్లబోతున్నారా?



తలపై తెల్లభారం పెరిగిపోతోంది. నల్ల కిరీటంలా నిగనిగలాడాల్సిన జుట్టు కాస్తా శ్వేతవర్ణంలోకి మారిపోవడం ఆందోళన కలిగిస్తోంది. యాభైలలో రావాల్సిన ఆ రంగు ఇరవైలలోనే పలకరించే సరికి ఏం చేయాలో పాలుపోవడంలేదు. అప్పుడే ముసలాళ్లయిపోయామా అనేంతగా ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీస్తోంది. విశాఖ నగరిలో 30 ఏళ్లలోపు వారిలో 18 శాతం మందికి ఇప్పుడు ఇదే ప్రధాన కలవరపాటు. రంగేసుకుని ఠీవిగా తిరుగుతున్నా లోలోపల మాత్రం ఆ ఇబ్బంది తొలిచేస్తోంది. దీనికి మనవైన కారణాలు ఎన్నో ఉన్నాయి.

న్యూస్‌టుడే, వన్‌టౌన్

- ✦ చిన్న వయసులోనే రంగు మారిపోతుండటంతో ఆందోళన
- ✦ యువత ఆత్మవిశ్వాసం దెబ్బతింటున్న వైనం
- ✦ కాలుష్యం, పోషకాహారమే కారణమంటున్న వైద్య నిపుణులు

విశాఖ యువతలో జుట్టుకు సంబంధించిన సమస్యలు ఇటీవల పెరుగుతున్నాయి. ఈ ఇబ్బందులతో కింగ్‌జార్జి ఆసుపత్రిలోని చర్మవ్యాధుల విభాగానికి చికిత్స కోసం వచ్చే వారి సంఖ్య ఏటేటా పెరుగుతోంది. నగరంలోని 20 నుంచి 30 ఏళ్లలోపు ఉన్న యువతలో గతంలో కంటే ఇటీవల ఈ సమస్య బాగా పెరిగిపోతోందని కేజీహెచ్ వైద్య నిపుణులు గుర్తించారు. ఇక 10-19 సంవత్సరాల లోపు వారిలోనూ ఈ సమస్యతో 11 శాతం మందిలో ఉన్నట్టు వైద్యుల వద్దకు వస్తోన్న కేసులను బట్టి తెలుస్తోంది. చిన్న వయస్సులో జుట్టు నెరిసిపోవడాన్ని వైద్య పరిభాషలో 'ప్రీ మెచ్యూర్ గ్రెయిన్ ఆఫ్ హెల్త్' అని పిలుస్తారు. 10-19 ఏళ్ల మధ్య వయస్సులోనే జుట్టు రంగు మారిపోయిన వారిని ఈ కేటగిరీ కింద పరిగణిస్తారు. ఇక జుట్టు రాలిపోవడం, బట్టతల రావడం వంటి కేసులు కూడా అధికంగానే నమోదవుతున్నట్టు వైద్య నిపుణులు స్పష్టం చేస్తున్నారు.

కారణాలు:

జన్యుపరమైనవి: 13 శాతం

✦ తల్లిదండ్రులు, వారి పూర్వీకుల నుంచి జన్యుపరంగా వచ్చే సమస్యల శాతమిది. దీనిలో ప్రధానంగా బట్టతల వస్తుంటుంది.

✦ రంగు మారడం, వెంట్రుకలు రాలడంలో దీని ప్రభావం స్వల్పమే.



కాలుష్యం: 31 శాతం

★ జుట్టుకు కాలుష్యమే ప్రధాన శత్రువు. దీనివల్ల తెల్లబడటం, రాలిపోవడం ఎక్కువగా జరుగుతుంటుంది. ★ వెంట్రుకలు అసాధారణ స్థాయిలో రాలిపోవడం వల్ల బట్టతల కూడా వచ్చేస్తుంటుంది. ★ ఇలాంటి కేసులు నగరంలో కాలుష్యం అధికంగా ఉన్న పాతనగరం, బీచ్ రోడ్డు, గాజువాక, పెదగంట్యాడ ప్రాంతాల నుంచి వస్తున్నాయని వైద్యులు చెబుతున్నారు.

మెలనిన్ గురించి తెలుసుకోవాల్సిందే...

మన శరీరం, జుట్టు వర్ణాన్ని నిర్ణయించేది శరీరంలో ఉన్న మెలనిన్ అనే పదార్థం మాత్రమే. ఇది ఎక్కువగా ఉన్న వారి శరీరం, జుట్టు నల్లగా ఉంటాయి. మెలనిన్‌ను సరైన మోతాదులో ఉత్పత్తి కావాలంటే మన శరీరానికి సూర్యకిరణాలు తగులుతుండాలి. రాత్రిపూట విధులు నిర్వహించేవారు పగలు బయటకు రావడమే మానేస్తున్నారు. దీనివల్ల వారి జుట్టు త్వరగా తెల్లబడిపోతోందని వైద్యులు చెబుతున్నారు. నగరంలో ఐటీ రంగంలోనూ, సెక్యూరిటీ గార్డులు, ఉత్పత్తి రంగంలో నిరంతరం రాత్రి విధులు నిర్వర్తించేవారు ఈ రకమైన సమస్యకు గురవుతున్నారు.

అవగాహన లోపం: 16 శాతం

✦ అవగాహన లోపం కూడా జుట్టు ఆరోగ్యం దెబ్బతినడానికి కారణమవుతోందని కేజీహెచ్ వైద్య నిపుణులు గుర్తించారు. ముఖ్యంగా కొన్ని రకాల రసాయనాలు ఎక్కువగా ఉండే షాంపూలు, హెయిర్ డైలు వాడటం వల్ల ఇది జరుగుతోందని వారు చెబుతున్నారు.

ఆహారపుటలవాట్లు: 28 శాతం



✦ సమతుల ఆహారం తీసుకోకపోవడం, పోషకాహార విధానాన్ని పట్టించుకోకపోవడంతో నగరవాసులకు జుట్టు సంబంధ సమస్యలు వస్తున్నాయి. ముఖ్యంగా ఐరన్, మాంసకృత్తులతో కూడిన ఆహారం తీసుకోకపోవడం వల్ల జుట్టు రాలిపోతుంటుంది. ఇక విటమిన్-ఎ ఉన్న పదార్థాలు అధికంగా తీసుకోవడం వల్ల కూడా జుట్టును నష్టపోవాల్సి వస్తుంది.

వీటికి దూరంగా ఉండండి...

☛ రసాయనాలు అధికంగా కలిసిన షాంపూలు, హెయిర్ డైలు వాడొద్దు.
☛ పిజ్జాలు, బర్గర్లు, బయటి చిరుతిళ్లు తినొద్దు.
☛ తలస్నానం వంటివి పదేపదే చేయొద్దు
☛ ఎవరెవరో చెప్పారని జుట్టుమీద ప్రయోగాలు చేయొద్దు. ☛ నిద్రలేమిని దరికి రానివ్వద్దు
☛ టీవీ చూస్తూ, పుస్తకాలు చదువుతూ ఆహారం తీసుకోకూడదు.



ఇవి చేయాలి...


★ సమతుల ఆహారం తీసుకోవాలి. అదికూడా ఐరన్ వంటి పదార్థాలు ఎక్కువగా ఉండే ఆకు కూరలు, బి-కాంప్లెక్స్ విటమిన్లు, జింకు, సిలేనియం వంటి సూక్ష్మ పోషకాలు ఉండే కూరగాయలు తీసుకోవాలి.

★ ఇంటి వంట అన్నింటికీ సురక్షితమని గమనించాలి.

★ రాత్రి పూట విధులు నిర్వహించేవారు పగలు కనీసం 40 నిమిషాలైనా ఎండలో వ్యాయామం చేయాలి.

★ పని ఒత్తిడికి కాస్తయినా దూరంగా ఉండాలి. ప్రణాళికాబద్ధంగా పని చేయడం అలవాటు చేసుకోవాలి. ★ కాలుష్య ప్రాంతాలకు వెళ్లేటపుడు తప్పనిసరిగా టోపీలు వంటివి ధరించాలి.

సానుకూల దృక్పథంతో మెలగాలి...



జుట్టు సమస్యలు ఇటీవల చాలామందిలో మానసిక ఇబ్బందులుగా మారిపోతున్నాయి. ఈ సమస్యలతో ఆసుపత్రులకు వచ్చే యువత చాలా ఆందోళన పడిపోతున్నారు. ఇలాంటి వాటిని సానుకూల దృక్పథంతో ఎదుర్కోవాలి. ఇంటివంట భుజించడం, కుటుంబంతో ఎక్కువగా గడపడం వంటివి చేయాలి. శారీరక, మానసిక వత్తిడిని నియంత్రించుకోవాలి. ఆత్మస్థయిర్యంతో ముందుకెళ్లాలి.

– డాక్టర్ జి.రఘురామారావు,
ఏఎంసీ చర్మవ్యాధుల విభాగం విశ్రాంత ఆచార్యులు

రూ. 26 కోట్ల వ్యాపారం...

జుట్టు ఆరోగ్యంపై నగర యువత ఏటా సుమారు రూ. 26 కోట్లకు పైగా ఖర్చుపెడుతున్నారు. నెలకోసారి హెయిర్‌డై వేయించుకోవడానికి నగరంలో రూ. 120 నుంచి రూ. 500 వరకూ వసూలు చేసే సంస్థలున్నాయి. కొన్ని ప్రత్యేక సెలూన్లలో ఇంతకంటే ఎక్కువే వసూలు చేస్తున్నాయి. వీటికి పెట్టే ఖర్చు ఏటా రూ. 18 కోట్లు వరకూ ఉంటోంది. ఇక జుట్టు రాలిపోయేవారు, బట్టతల వచ్చేవారు ఆ సమస్య నుంచి బయటపడటానికి 'కాన్‌స్టిట్యూషనల్ ట్రీట్‌మెంట్' పేరుతో క్లినిక్‌లను, ఇతర వైద్యాలయాలను ఆశ్రయిస్తున్నారు. వీటికి చేసే ఖర్చు ఏటా రూ. 8 కోట్ల వరకూ ఉంటోంది.



దెబ్బతింటున్న ఆత్మవిశ్వాసం...

గతంతో పోల్చితే ప్రస్తుత తరంలో 25 ఏళ్ల దాటిన వారి నుంచి జుట్టు నెరిసిపోవడం మొదలవుతోంది. కొంతమందిలో రాలిపోయి బట్టతలగా కూడా మారిపోతోంది. జుట్టు మెరిసిపోవడం వల్ల యువత ప్రధానంగా ఆత్మనూన్యత భావానికి గురవుతున్నారు. వార్ధక్య ఛాయలు వచ్చినట్టుగా భావిస్తూ కలవరపడుతున్నారు. ఇది తర్వాతి దశలో మానసిక సమస్యలకు కూడా దారితీస్తోందని వైద్యనిపుణులు చెబుతున్నారు. ఇలాంటి వారు సైకియాట్రిక్ క్లినిక్‌ల మెట్లు కూడా ఎక్కుతున్నారంటున్నారు. ఈ సమస్యలు ఎదుర్కొంటున్నవారిలో సుమారు 8 శాతం మంది సైకియాట్రిస్టులను సంప్రదిస్తున్నారు.

పురుషుల్లో...

★ వీరిలో జన్యుపరంగా ఎక్కువ కేసులు నమోదవుతున్నాయి.

★ ఇక ఒత్తిడితో పనిచేసేటపుడు శరీరంలో హార్మోన్ల సమతూకం దెబ్బతిని జుట్టు తెల్లబడటం, రాలిపోవడం జరుగుతుంటుంది.

★ దీన్ని 'మేల్ ప్యాటర్న్ హెయిర్ లాస్'గా పిలుస్తారు.

★ ఇలాంటి కారణాలు నగరంలోని 23 శాతం మందిలో కనిపిస్తున్నాయి.

పనిఒత్తిడి 12 శాతం

ఇటీవల కాలంలో యువతలో జుట్టు తెల్లబడటానికి, రాలిపోవడానికి ప్రధాన కారణంగా ఇదే అవుతోంది. ఒత్తిడితో కూడిన ఉద్యోగాలు చేయడం, రాత్రి వేళ విధులు నిర్వహించడం వంటి వాటి వల్ల జుట్టు త్వరగా మెరిసిపోతుందని వైద్యులు చెబుతున్నారు.

మహిళల్లో...



✦ మహిళల్లో రక్తహీనత, ఐరన్ లోపం వంటి కారణాలు కొంపముంచుతున్నాయి. ✦ ముఖ్యంగా 15 ఏళ్ల వయస్సు నుంచే పిల్లల్లో జుట్టు రాలిపోతోంది. ఆ వయసులోనే రక్తహీనత, సూక్ష్మపోషకాల లోపాలు తలెత్తడంతో ఈ పరిస్థితి వస్తోంది.

✦ నగరంలో 48 శాతం మంది మహిళల్లో జుట్టు రాలిపోవడానికి ఇదే ప్రధాన కారణంగా నిలుస్తోంది.

✦ నెలసరి సమయంలో అధికంగా రక్తం పోవడంతో పాటు కీలకమైన ఇనుము వంటి సూక్ష్మపోషకాల నష్టం కూడా సంభవిస్తోంది.

✦ గర్భిణీలు, బాలింతల్లో కూడా అధికంగా ఈ సమస్య తలెత్తుతోంది. అయితే కొందరిలో ఈ సమస్య కొన్నాళ్లకు సమసిపోతోంది. కానీ 10 శాతం మంది మహిళల్లో మాత్రం అది శాశ్వతంగా నిలిచిపోయి బాధిస్తోంది.


✦ థైరాయిడ్, అధిక మోతాదులో ఔషధాల వినియోగం వంటివి కూడా ప్రభావం చూపుతున్నాయి.

సైకత స్వాగతం



పుర్రెకో బుద్ధి... అన్నారు పెద్దలు. కుర్రకారుకు ఆ సామెత అచ్చం అతికినట్టే సరిపోతోంది. వాళ్లు ఎక్కడున్నా.. ఏంచేసినా కాస్త కొత్తగానే ప్రయత్నిస్తుంటారు. కొత్తసంవత్సర సంబరాలు కూడా అందుకు మినహాయింపు కాదు. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం జగదల్‌పూర్ నుంచి వచ్చిన ఓ యువకుడు విశాఖ తీరంలో ఇలాగే సందడి చేశాడు. తన శరీరంపై మొత్తాన్నీ ఇసుకలో కప్పెట్టేసుకుని దాని 'హ్యాపీ న్యూఇయర్' అని రాయించుకున్నాడు. తల మాత్రం బయటపెట్టి.. అలా వెళ్లినవారందరినీ 'నా శుభాకాంక్షలు అందుకోండి..' అంటూ పలకరిస్తున్నాడు. దాదాపు గంటపాటు అతడు ఇలాగే ఉండిపోయాడు. **- చిత్రం: నాయుడు, ఈనాడు**

వద్దంటే వినరుగా!



వుడా పార్క్ వెనుక ఉన్న లైట్‌హౌస్



ప్రమాదమని హెచ్చరిస్తున్నా..

నగరంలోని వుడాపార్క్ వెనుక ఉన్న పాత లైట్‌హౌస్ ఇది. దశాబ్దాల క్రితమే దీన్ని సేవల నుంచి విరమించేశారు. దీనిపైకి చేరి విశాఖ మొత్తాన్ని విహంగవీక్షణం చేయొచ్చు. తీరం అందాలను ఆస్వాదించడానికి చాలామంది లైట్‌హౌస్ ఎక్కేవారు. ఇటీవలి కాలంలో ఈ లైట్‌హౌస్ శిథిలావస్థకు చేరింది. బయట సిమెంటు తాపడం రాలిపోయి ఇనుప చువ్వలు బయటకు కనిపిస్తున్నాయి. మెట్ల రెయింగ్ కూడా కూలిపోయింది. మెట్లు కూడా దెబ్బతిన్నాయి. ఇప్పుడు పైకి వెళ్లడమంటే ప్రమాదంతో సావాసం చేసినట్టే. అందుకే 'నో ఎంట్రీ' అంటూ గుమ్మం వద్ద రాశారు. కానీ ఆ ద్వారానికి తలుపులు లేకపోవడం, అక్కడ పర్యవేక్షకులెవరూ లేకపోవడంతో యథావధిగా యువత లైట్‌హౌస్ మీదుగా పైకి ఎక్కేస్తున్నారు. దీంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందో తెలియని పరిస్థితి నెలకొంది. దీనిపైకి ఎవరూ వెళ్లకుండా కట్టడి చేయాల్సిన అవసరమైతే ఉంది.

చిత్రాలు: గోపి, ఈనాడు



పెచ్చులూడుతున్న మెట్లమార్గం



అనుమతి లేకున్నా పైకెక్కిన సందర్శకులు

నేటి నుంచి జన్మభూమి-మా ఊరు

(మొదటి పేజీ తరువాయి) పరిధిలో 96 వేలు, రెవెన్యూ పరిధిలో 82 వేలు, సెర్ప్ పరిధిలో 45 వేలు, పంచాయతీరాజ్ పరిధిలో 13 వేలు అందాయి.

ఉన్నతాధికారులకు బాధ్యతలు

★ జిల్లాలోని నాలుగు రెవెన్యూ డివిజన్లకు నలుగురు ఐఏఎస్, ఐఎఫ్ఎస్ అధికారులను ప్రభుత్వం బాధ్యులుగా నియమించింది. విశాఖ డివిజన్‌కు దేవాదాయశాఖ కమిషనర్ వై.వి.అనూరాధ, నర్సీపట్నం డివిజన్‌కు ఐఎఫ్ఎస్ అధికారి జి.శేఖర్‌బాబు, పాడేరు డివిజన్‌కు ఐఎఫ్ఎస్ అధికారి శాంతిప్రియ పాండే, అనకాపల్లి డివిజన్‌కు ఐఎఫ్ఎస్ అధికారి రాహుల్ పాండేను నియమించింది. వీరంతా ఈ నెల 2 నుంచి 12 వరకు సానుకూలతను బట్టి గ్రామసభలకు హాజరవుతారు.

★ గ్రామసభల ప్రారంభోత్సవ కార్యక్రమాలకు ఆయా నియోజకవర్గ ఎమ్మెల్యేలు హాజరవుతారు. మంత్రులు గంటా శ్రీనివాసరావు, అయ్యన్నపాత్రుడు తమ సొంత నియోజకవర్గాలైన భీమునిపట్నం, నర్సీపట్నంలలో జరిగే సభలకు హాజరవుతారు. జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి నిమ్మకాయల చినరాజప్ప కొన్ని సభలకు హాజరవుతారు.

★ కలెక్టర్, సంయుక్త కలెక్టరు, ఇతర ఉన్నతాధికారులు జిల్లాలో పలు చోట్ల పర్యటిస్తారు.

నేడు సంక్షేమం - సంతృప్తిపై చర్చ

మంగళవారం నుంచి 11వ తేదీ వరకు రోజూ ఏదో ఒక అంశంపై చర్చ నిర్వహిస్తారు. ఆ అంశాలను ఖరారు చేసిన ప్రభుత్వం మార్గదర్శకాలను జారీ చేసింది. 2న - సంక్షేమం - సంతృప్తి, 3న ఆరోగ్యం - ఆనందం, 4న స్వచ్ఛాంధ్రప్రదేశ్, 5న విద్యా వికాసం, 6న మౌలిక వసతులు, 7న సహజ వనరులు - అభివృద్ధి, 8న వ్యవసాయం - అనుబంధరంగాలు, 9న సుపరిపాలన - టెక్నాలజీ, 10న విజన్ - స్వర్ణాంధ్రప్రదేశ్ అంశాలపై చర్చ ఉంటుంది. 11న ఆనంద లహరి పేరుతో యువత, మహిళలకు భిన్న అంశాలపై పోటీలు నిర్వహిస్తారు.

★ మంగళవారం సదస్సు ప్రారంభంలో సీఎం తొలి పలుకులను ఎల్‌ఇడీ తెరల ద్వారా వినిపిస్తారు. ఇందుకోసం ఏపీ ఫైబర్ గ్రిడ్ ఆధ్వర్యంలో గ్రామాల్లో ఎల్‌ఇడి తెరలను ఏర్పాటు చేస్తున్నారు.

★ 11న మండల కేంద్రాల్లో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మహిళ, వికలాంగ, మైనార్టీ వర్గాలకు స్వయం ఉపాధి పథకాల మేళాలను నిర్వహిస్తారు.

పూర్తిస్థాయిలో సన్నద్ధం

జన్మభూమి సభలకు యంత్రాంగం పూర్తిస్థాయిలో సన్నద్ధమైంది. ఇప్పటికే బృందాలను ఏర్పాటు చేసి మార్గదర్శకాలను తెలియజేశాం. రోజువారీ అంశాలపై సదస్సుల సారాంశాన్ని ప్రత్యేక బృందాలకు వివరించాం. అన్ని గ్రామాల్లో ఈ నెల 12 వరకు సభలను నిర్వహిస్తాం. నగర, పట్టణ, గ్రామీణ, గిరిజన ప్రాంతాల్లో బృందాలు పర్యటిస్తాయి. తహసిల్దార్లు, ఎంపీడీవోలు, ఇతర శాఖల మండల అధికారులు ఈ బృందాల్లో సభ్యులుగా ఉన్నారు. సభలకు ప్రజలు హాజరై తమ వినతులను తెలియచేయాలి. అర్హులైన వారికి పింఛన్లు, రేషనుకార్డులను పంపిణీ చేస్తాం.

– ప్రవీణ్‌కుమార్, కలెక్టర్

మంత్రి గంటాకి వెల్లువెత్తిన శుభాకాంక్షలు

భీమునిపట్నం, న్యూస్‌టుడే: భీమిలిలోని మంత్రి గంటా విడిది కార్యాలయంలో సోమవారం ఉదయం అట్టహాసంగా నూతన సంవత్సర వేడుకలను నిర్వహించారు. భారీ కేక్‌ను మంత్రి కోశారు. అభిమానులు, తెదేపా కార్యకర్తలు విచ్చేసి ఆయనకు పుష్పగుచ్ఛాలు ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మంత్రి గంటా ప్రతినిధి సి.హెచ్.విజయ్‌బాబు, ఎంపీపీ వై.కృష్ణవేణి, జెడ్‌పీటీసీలు ఎస్.అప్పారావు, కె.దామోదరరావు, భీమిలి డివిజన్ తెదేపా అధ్యక్షుడు జి.నూకరాజు, భీమిలి రూరల్ శాఖ అధ్యక్షుడు డి.ఎ.ఎన్.రాజు, విశాఖ రూరల్ తెలుగు మహిళ అధ్యక్షురాలు కె.లీలావతి తదితరులు పాల్గొన్నారు.



భీమిలిలో కేక్ కోస్తున్న మంత్రి గంటా శ్రీనివాసరావు

సెలవు...



ప్రతి సోమవారం ఫిర్యాదుదారులతో రద్దీగా ఉండే కలెక్టరేట్ సోమవారం నాడు బోసిపోయింది. గ్రీవెన్స్‌కు అధికారులు సెలవు ప్రకటించడంతో ఇలా జన సందడి లేకుండా కనిపించింది.

గణపతి శాస్త్రి సేవలు మరువలేనివి

సీతంపేట, న్యూస్‌టుడే : అర్ష విజ్ఞాన పరిషత్తు, విశాఖ సారస్వత వేదిక సంయుక్తంగా గాంధేయవాది చర్ల గణపతిశాస్త్రి 110వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ద్వారకానగర్ పౌర గ్రంథాలయంలో సోమవారం సాయంత్రం నిర్వహించిన ఈ కార్యక్రమంలో పలువురు వక్తలు మాట్లాడుతూ తెలుగు సాహిత్యానికి చర్ల గణపతి శాస్త్రి చేసిన సేవలు మరువలేనివని పేర్కొన్నారు. ప్రజాస్పందన అధ్యక్షులు సీఎస్‌రావు మాట్లాడుతూ తెలుగు, సంస్కృత, ఆంగ్ల, హిందీ భాషలు, సంగీతంలో గణపతి శాస్త్రి ప్రతిభావంతులని కొనియాడారు. గాంధీతత్వాన్ని ఆచరణలో పెట్టి ఎందరికో మార్గదర్శిగా నిలిచారన్నారు. గణపతి శాస్త్రి కుమార్తె చర్ల మృదులకుమారి రచించిన 'పరివర్తన కథావాహిని' పుస్తకాన్ని ఆవిష్కరించారు. ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ డి.వి.సూర్యారావుకు కళాప్రపూర్ణ గణపతి శాస్త్రి పురస్కారాన్ని, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు పత్రి అంతర్వేదికి చర్ల సుశీల పురస్కారాన్ని ప్రదానం చేశారు. సాహితీ విశ్లేషకులు మంగు శివరామప్రసాద్ పుస్తక సమీక్ష చేశారు. భాగవత పద్య పఠనంలో విజేతలకు బహుమతులు అందజేశారు.



డాక్టర్ డి.వి.సూర్యారావుకు గణపతి శాస్త్రి పురస్కారాన్ని అందజేస్తున్న దృశ్యం

సకాలంలో ఎన్‌ఏడీ పైవంతెన పనులు

✦ ట్రాఫిక్ మళ్లింపు కోసం ప్రణాళిక ✦ కలెక్టర్ ప్రవీణ్‌కుమార్

ఈనాడు, విశాఖపట్నం: ఎన్‌ఏడీ పై వంతెన నిర్మాణ పనులు నిర్దేశిత గడువులోగా సమర్థంగా పూర్తి చేయడానికి పక్కా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని కల్టెర్ ప్రవీణ్‌కుమార్ సూచించారు. కలెక్టర్ కార్యాలయంలో సోమవారం సాయంత్రం ఎన్‌ఏడీ పైవంతెన పనుల తాజా పరిస్థితిపై వుడా, పోలీసు, జీవీఎంసీ, ఎన్ఎస్‌టీఎల్, విజయ్‌నిర్మాణ్ ప్రతినిధులతో ఆయన సమీక్షించారు. వంతెన నిర్మాణ పనులు ప్రారంభిస్తే ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా అన్ని చర్యలూ తీసుకోవాలన్నారు. భూసార పరీక్షలు, వంతెన నిర్మాణ ప్రణాళిక, పిల్లర్లు నిర్మించే క్రమంలో ట్రాఫిక్ మళ్లింపు తదితర అంశాలపై సమీక్షించారు. వుడా వీసీ పట్నాల బసంత్‌కుమార్ మాట్లాడుతూ ఈ నెల 6న ఎన్‌ఏడీ కూడలిలో తాజా పరిస్థితిపై సమీక్షించి.. 8న మరోసారి భాగస్వామ్యులతో సమీక్ష నిర్వహించాల్సి ఉంటుందన్నారు. వరంగల్ నిట్ ఆచార్యుడు ఎన్.వి.రామారావు రోటరీ మోడల్ డిజైన్‌లో నిపుణుడని.. ఎన్‌ఏడీ పైవంతెన డిజైన్‌కు ఆయన తుదిమెరుగులు దిద్దుతున్నారని పేర్కొన్నారు. భూసార పరీక్షలు.. నిర్మాణ సమయంలో తీసుకోవాల్సిన చర్యలపై ఇప్పటికే స్పష్టత వచ్చినట్టు వీసీ వివరించారు. ఫ్లై వంతెన నిర్మాణ సమయంలో ఏడున్నర మీటర్లు అవసరమైతే.. 10 మీటర్ల వరకు స్థలం మిగులుతోందని.. చిన్నవాహనాలను మళ్లించాల్సి వస్తే ఎన్ఎస్‌టీఎల్ గేటు మార్గం వినియోగించాల్సి ఉంటుందని తెలిపారు. ట్రాఫిక్ ఏడీసీపీ మహేంద్రపాత్రుడు, ఏసీపీ కింజరాపు ప్రభాకర్ ట్రాఫిక్ చిక్కులు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని. . ప్రస్తుత రద్దీ, కూడలిలో ఎదురవుతున్న సమస్యలను వివరించారు. సమావేశంలో జీవీఎంసీ కమిషనర్ హరినారాయణ్, చీఫ్ ఇంజినీరు చంద్రయ్య, చీఫ్ అర్బన్ ప్లానర్ వి.భవానీశంకర్, ఎన్ఎస్‌టీఎల్ ప్రతినిధులు పాల్గొన్నారు.

కాసులు వారికి..కష్టాలు జనానికి

✦ విశాఖకు చెందిన ఓ కుటుంబం హైదరాబాద్ నుంచి వచ్చేందుకు ఓ ప్రైవేటు బస్సెక్కింది. రాత్రి 8.30 గంటలకు రావాల్సిన బస్సు.. 10.30 గంటలకొచ్చింది.. రాత్రి ఒంటిగంటైనా ఎల్‌బీ నగర్ నుంచి కదల్లేదు. ప్రయాణికులు ఆగ్రహంతో సిబ్బందితో వాగ్వాదానికి దిగారు. మెల్లగా బస్సును తీసిన డ్రైవర్ కొంత దూరం వెళ్లాక కండిషన్ బాగాలేదని నిలిపేశాడు. ఎదురుగా వస్తున్న అదే సంస్థ బస్సులోకి ప్రయాణికులను ఎక్కించి విశాఖ పంపి.. కండిషన్ బాగాలేదన్న బస్సులో హైదరాబాద్ వెళ్లాల్సిన ప్రయాణికులను తరలించారు. విశాఖకు ఉదయం 8.30 గంటలకు చేరాల్సిన బస్సు మధ్యాహ్నం 1.30కు వచ్చింది.

✦ హైదరాబాద్ నుంచి విజయనగరం వస్తున్న బస్సును ఆంధ్ర సరిహద్దులో నిలిపేసి మరో బస్సు రప్పించి ఎక్కించారు. ఈ క్రమంలో తీవ్ర జాప్యం జరిగింది. గమ్యస్థానానికి చేరుకోడానికి 10 గంటలకు పైనే ఆలస్యమైంది. ప్రయాణికుల ఫిర్యాదు మేరకు రవాణాశాఖ అధికారులు ఆ బస్సును సీజ్ చేశారు.

(మొదటి పేజీ తరువాయి) టిక్కెట్టు ధర ఆన్‌లైన్‌లో ఒకలా ఉంటే.. ట్రావెల్స్ ఏజెన్సీ ఇస్తున్న రశీదులో వేరేలా ఉంటోంది.

✦ ఒకే బస్సులో ప్రయాణించే వారి టిక్కెట్ ధరల్లోనూ బోలెడు వ్యత్యాసం కనిపిస్తోంది.

✦ ఆన్‌లైన్ బుకింగ్ ప్రకారం జనవరి 13న హైదరాబాద్ నుంచి విశాఖ రావడానికి రూ. 1560 నుంచి రూ. 3 వేల వరకు బస్సు స్థాయిని బట్టి ఛార్జీ ఉంది. అదే విశాఖ నుంచి హైదరాబాద్‌కు రూ. 890 నుంచి రూ. 2,999 వరకు పలుకుతోంది. చాలావరకు టిక్కెట్లు నిండుకున్నట్లు చూపుతున్నా.. చివరి నిమిషంలో పెంచేయడం ఖాయమని తెలుస్తోంది.

✦ జిల్లాలో సింహాచలం దేవస్థానానికి చెందిన బస్సు మినహా ఏ ఒక్క బస్సుకూ స్టేజీ క్యారేజీ అనుమతి లేదు. నగరం నుంచి హైదరాబాద్‌కు వెళ్తున్న బస్సులన్నీ కాంట్రాక్టు క్యారేజీ కింద నమోదయినవే.. అన్ని స్టేజిల్లో వీటిని ఆపుతూ... స్టేజి క్యారేజీలుగా చలామణీ అవుతున్నాయి ఈ విషయం రవాణాశాఖకు తెలిసినా ప్రయాణికులు అసౌకర్యానికి గురికాకూడదన్న సాకు చూపుతూ చూసీచూడనట్లు వదిలేస్తున్నారు.

ప్రయాణికులకూ హక్కుంది..

మోటారు వాహనాల చట్టం ప్రకారం ప్రయాణించే వాహనం వివరాలు, సామర్థ్యం తెలుసుకునే హక్కు ప్రయాణికులకు ఉందని రవాణాశాఖ అధికారులు చెబుతున్నారు. సవరించిన మోటారు వాహనాల చట్టం నిబంధనల ప్రకారం కాంట్రాక్ట్ క్యారేజీ బస్సులతోపాటు స్కూలు బస్సులు, ఆటోల్లో డ్రైవర్‌సీటు వెనక ఆ డ్రైవర్ పూర్తి వివరాలు ప్రదర్శించాలి. అభయ చట్టం కింద మహిళా ప్రయాణికులు అత్యవసర పరిస్థితుల్లో ఈ వివరాల ఆధారంగా ఫిర్యాదు చేసే వీలుంది. చాలా వాహనాల్లో ఈ జాడే లేదు. ఇక ప్రయాణానికి ఎంచుకున్న బస్సు సరైనదో కాదో తెలుసుకోవాలంటే బస్సు నంబర్‌ను రవాణాశాఖకు చెందిన ఈ ప్రగతి వెబ్‌సైట్‌లోకి వెళ్లి తెలుసుకోవచ్చు. ఆ బస్సుకు పర్మిట్, ఫిట్‌నెస్, ఇన్సూరెన్స్ ఉందా లేదా అన్నదీ చూడొచ్చు. ఈ విషయాలపై చాలామందికి అవగాహన లేదు.

నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు



పండగ రద్దీ దృష్ట్యా కాంట్రాక్టు క్యారేజీ బస్సులపై నిఘా ఉంచుతున్నాం. బస్సులకు పర్మిట్ ఉందా..? పన్ను కట్టారా..? బీమా ఉందా..? బస్సులు నిలిపేసినట్టు స్టాపేజి ఇచ్చి.. మళ్లీ తిప్పుతున్నారా..? వేరే రాష్ట్రాల నుంచి వచ్చినవి.. డాక్యుమెంట్లు లేనివి నడుపుతున్నారా? ఎనిమిది గంటలకు మించి తిరుగుతున్న బస్సుల్లో ఇద్దరు డ్రైవర్లు ఉన్నారా..? డ్రైవర్ మద్యం తాగి నడుపుతున్నాడా..? ఇలా అన్ని కోణాల్లోనూ పరిశీలిస్తాం. రద్దీని అడ్డం పెట్టుకుని అధిక ధరలను వసూలు చేస్తే చర్యలు తప్పవు. ఆన్‌లైన్ లావాదేవీలపై ప్రత్యేక దృష్టిసారిస్తున్నాం. నిబంధనల అతిక్రమణలపై బస్సులను సీజ్ చేస్తే వారం వరకు విడుదల చెయ్యం. జరిమానా విధించాలా? కోర్టులో పెట్టాలా..? అన్నది కేసు తీవ్రత బట్టి ఉంటుంది.

– డాక్టర్ ఎస్.వెంకటేశ్వరరావు, ఉప కమిషనర్, రవాణాశాఖ

విరాట్ వస్తోంది

(మొదటి పేజీ తరువాయి) పర్యాటకానికి ఉన్న ప్రాధాన్యాన్ని దృశ్యరూపికలో వివరించారు.

రూ. 300 కోట్లతో సాధ్యమేనా..?

ఈ ప్రాజెక్టు పట్టాలెక్కేందుకు రూ. వెయ్యి కోట్ల భారీ వ్యయం అవుతుందని తొలుత అంచనాలు వేశారు. ఇప్పుడు దాదాపు రూ. 300 కోట్లు ఖర్చవొచ్చని ప్రభుత్వం చెబుతోంది. దీనిపై అధికార వర్గాల నుంచి భిన్న వాదనలు వినిపిస్తున్నాయి. ఈ నిధులు నౌకను లంగరు వేయడానికే సరిపోతాయని చెబుతున్నారు. దీని నిర్వహణకు రూ. కోట్లలో వెచ్చించాలంటున్నారు. ఈ భారీ నౌకను నిలపాలంటే 18 ఎకరాల స్థలం అవసరం. దీన్ని అంతర్జాతీయ స్థాయి ప్రదర్శనశాలగా మార్చేందుకు పార్కింగ్ ప్రాంతం, విన్యాసాల వేదికలు. . ఇతర హంగులతో పర్యాటకులను ఆకట్టుకునే రీతిలో మార్చాలంటే దాదాపు 500 ఎకరాల స్థలం అవసరం. ఇందుకోసం భారీగా నిధులు వెచ్చించి భూ సేకరణ చేయాల్సి ఉంది. ఈ మొత్తాన్ని ఎక్కడెక్కడ నుంచి సమకూర్చాలన్నదానిపై ఇప్పటికే స్పష్టతకు వచ్చిన ప్రభుత్వం కేంద్ర పర్యాటక మంత్రిత్వ శాఖతో పాటు నౌకాయాన, ఆర్థిక మంత్రిత్వ శాఖలతో సంప్రదింపులు జరుపుతోంది. తొలుత ఈ ప్రాజెక్టు బాధ్యతను వుడా చేపడుతుందని భావించినా.. ఆర్థిక పరిస్థితుల నేపథ్యంలో సాధ్యం కాదని అధికారులు తేల్చేశారు. దీంతో రాష్ట్ర పర్యాటకశాఖ కేంద్ర ప్రభుత్వ సహకారంతో దీన్ని పట్టాలెక్కించాలనే ప్రయత్నాలు ముమ్మరం చేసింది.

విశాఖే సరైన వేదిక..: ఐఎన్ఎస్ విరాట్‌ను యుద్ధవిమాన ప్రదర్శనశాలగా ఏర్పాటు చేసేందుకు గోవా, మహారాష్ట్ర తదితర రాష్ట్రాలు పోటీ పడినా.. విశాఖలో ఏర్పాటు చేస్తే పర్యాటకరంగానికి మంచిదన్న ఉద్దేశంతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు భావిస్తున్నారు. దీన్ని పర్యాటక హంగులతో మెగా టూరిజం ప్రాజెక్టుగా రూపొందించాలన్న పట్టుదలతో ఉన్నారు. ఇప్పటికే కురుసుర జలాంతర్గామి ప్రదర్శనశాల. . తాజాగా ఏర్పాటు చేసిన టీయూ-142 యుద్ధ విమాన ప్రదర్శనశాల పర్యాటకులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. పర్యాటకాభివృద్ధికి అపార అవకాశాలున్న విశాఖలో విరాట్ ప్రాజెక్టు కోసం ఎంత వెచ్చించినా ఫర్వాలేదనే భావన అధికారుల్లో వ్యక్తమవుతోంది.

★ విరాట్ నౌకలోని గదులను నక్షత్ర హోటల్‌గా మార్చడంతోపాటు వాణిజ్య పరంగానూ వినియోగించుకుంటే దేశ, విదేశాల నుంచి వచ్చే పర్యాటకులు ప్రత్యేక అనుభూతి పొందుతారని.. ఆదాయ వనరులూ పెరుగుతాయని భావిస్తున్నారు. జాతీయ, అంతర్జాతీయ కార్యక్రమాలకు విశాఖ వేదికవుతున్న నేపథ్యంలో ఈ ప్రాంగణం ప్రత్యేక ఆకర్షణగా ఉపయోగపడుతుందని అంచనా వేస్తున్నారు.

★ యుద్ధ విమాన వాహన నౌక పైనుంచి హెలి పర్యాటకం నడిపాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఇటీవల విశాఖ పర్యటనలో వెల్లడించారు. ★ నౌకలో వినోద కార్యక్రమాలు.. ప్రాంగణంలో జల క్రీడలు, సాహస విన్యాసాలకు ఏర్పాట్లు చేసి అన్నివర్గాల పర్యాటకులను ఆకట్టుకోవాలని అధికారులు భావిస్తున్నారు.

కదనోత్సాహం...

'స్ప్రైట్ ఈసీసీ కప్-2017' క్రికెట్ పోటీలు

విశాఖ క్రీడలు, న్యూస్‌టుడే: యువ క్రికెటర్లలో కదనోత్సాహం తొణికిసలాడుతోంది. లక్ష్యం ఎంతటి కఠినమైనదైనా వెన్నుచూపక ముందడుగేస్తున్నారు. బ్యాట్ పట్టినా.. బంతితో చెలరేగినా తుది వరకూ క్రీడాస్ఫూర్తితో పోరాడుతున్నారు. నారాయణ విద్యాసంస్థలు ఆధ్వర్యంలో 'స్ప్రైట్ ఈసీసీ కప్-2017' క్రికెట్ పోటీలు ఆద్యంతం ఆకట్టుకుంటున్నాయి. పోటీలన్నీ చివరి దశకు చేరుకుంటుండడంతో జిల్లా స్థాయి ఛాంపియన్‌గా నిలవాలన్న లక్ష్యంతో క్రీడాకారులు తమ నైపుణ్యాలను వెలికి తీస్తున్నారు. కొత్త ఏడాది రోజున సోమవారం భీమిలి జీవీఎంసీ మినీ మైదానంలో జరిగిన పోటీలు హుషారుగా సాగాయి.

02-01-2018 మంగళవారం మ్యాచ్‌లు

కైలాసగిరి జిల్లా పోలీస్ పెరేడ్ గ్రౌండ్, విశాఖపట్నం

ఉదయం 8.30 గంటలకు: ఎస్.వి.వి.పి. వి.ఎం.సి. డిగ్రీ కాలేజి, ఎం.వి.పి. కాలనీ Vs ఆదిత్య డిగ్రీ కాలేజి, గాజువాక

ఉదయం 10.30 గంటలకు: డా॥ వి.ఎస్. కృష్ణ గవర్నమెంట్ డిగ్రీ కాలేజి, మద్దిలపాలెం Vs సంయుక్త డిగ్రీ కాలేజి, అనకాపల్లి

మధ్యాహ్నం 12.30 గంటలకు: అవంతి ఇంజినీరింగ్ కాలేజి, తామరం, మాకవరపాలెం Vs విజ్ఞాన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీ, దువ్వాడ

భీమిలి జి.వి.ఎం.సి. మినీ గ్రౌండ్ (భీమునిపట్నం)

ఉదయం 8.30 గంటలకు: గాయత్రి విద్యాపరిషద్ కాలేజి ఆఫ్ ఇంజినీరింగ్, మధురవాడ Vs సన్ ఇంటర్నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టూరిజం & మేనేజ్‌మెంట్

ఉదయం 10.30 గంటలకు: ప్రిజమ్ డిగ్రీ & పీజీ కాలేజి Vs సాంకేతిక ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజి మేనేజ్‌మెంట్ (ఎస్.ఐ.టి.ఎ.ఎమ్.), పి.ఎం.పాలెం

మధ్యాహ్నం 12.30 గంటలకు: రఘు కాలేజి ఆఫ్ ఫార్మశీ, దాకమర్రి Vs విశ్వనాథ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజి & మేనేజ్‌మెంట్, మిందివానిపాలెం.

క్రీడాకారులకు గమనిక..: క్రీడాకారులు పదోతరగతి ఒరిజినల్ మార్కుల మెమో, కళాశాల గుర్తింపు కార్డు, స్టడీ సర్టిఫికెట్‌లను తప్పనిసరిగా తీసుకురావాలి. క్రీడాకారులంతా నిర్ణీత సమయానికి ఓ గంట ముందే మైదానం వద్దకు చేరుకుని అక్కడ టోర్నీ నిర్వాహకులకు రిపోర్టు చేయాలి. మ్యాచ్ జరిగే సమయంలో బ్యాట్స్‌మన్, వికెట్ కీపర్ తప్పనిసరిగా హెల్మెట్లు, లెగ్‌ప్యాడ్స్, అండర్ గార్డ్స్, హేండ్ గ్లౌజ్స్, వైట్ డ్రెస్, వైట్ షూ తప్పక ధరించాలి.

03-01-2018 బుధవారం మ్యాచ్‌లు

కైలాసగిరి జిల్లా పోలీస్ పెరేడ్ గ్రౌండ్, విశాఖపట్నం

ఉదయం 8.30 గంటలకు: శ్రీ చైతన్య ఇంజినీరింగ్ కాలేజి, కొమ్మాది Vs రఘు డిగ్రీ కాలేజి, దాకమర్రి

ఉదయం 10.30 గంటలకు: సాయిగణపతి ఇంజినీరింగ్ కాలేజి, గిడిజాల Vs ఎ.క్యూ.జె. డిగ్రీ & పీజీ కాలేజి, గుడిలోవ

మధ్యాహ్నం 12.30 గంటలకు: టి.ఎస్.ఆర్. & టి.బి.కె. డిగ్రీ కాలేజి, శ్రీనగర్, గాజువాక Vs దాడి వీరునాయుడు కాలేజి, అనకాపల్లి

భీమిలి జి.వి.ఎం.సి. మినీ గ్రౌండ్ (భీమునిపట్నం)

ఉదయం 8.30 గంటలకు: సుజన కాలేజి ఆఫ్ ఫార్మశీ, ఆనందపురం Vs పైడా కౌషిక్ కాలేజి ఆఫ్ ఇంజినీరింగ్, గంభీరం

ఉదయం 10.30 గంటలకు: ఎన్.ఎస్.ఆర్.ఐ.టి, శొంఠ్యాం Vs వైజాగ్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజి, దాకమర్రి

మధ్యాహ్నం 12.30 గంటలకు: బి.వి.కె. డిగ్రీ కాలేజి, ద్వారకానగర్ Vs అనిట్స్, సంగివలస

డాల్ఫిన్ స్పోర్ట్స్ గ్రౌండ్ నియర్ ఐ.ఎన్.ఎస్. శాతవాహన

ఉదయం 8.30 గంటలకు: వెల్ఫేర్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ టెక్నాలజి & మేనేజ్‌మెంట్, పినగాడి Vs సెయింట్ జేవియర్స్ డిగ్రీ కాలేజి, పెందుర్తి

ఉదయం 10.30 గంటలకు: విశాఖ టెక్నికల్ క్యాంపస్, నరవ Vs ఎస్.వి.వి.పి. వి.ఎమ్.సి. డిగ్రీ కాలేజి, ఎం.వి.పి. కాలనీ (or) ఆదిత్య డిగ్రీ కాలేజి, గాజువాక

మధ్యాహ్నం 12.30 గంటలకు: చైతన్య ఇంజినీరింగ్ కాలేజి, కొమ్మాది Vs రఘు ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజి, దాకమర్రి



36 పరుగులతో విశాఖ టెక్నికల్ క్యాంపస్ జయభేరి

ప్రారంభపు మ్యాచ్‌లో విశాఖ టెక్నికల్ క్యాంపస్ జట్టు 36 పరుగుల తేడాతో ప్రత్యర్థి ఏవీఎన్ డిగ్రీ కళాశాల జట్టుపై జయభేరి మోగించింది. తొలుత విశాఖ టెక్నికల్ క్యాంపస్ జట్టు 10 ఓవర్లలో 4 వికెట్లకు 117 పరుగుల భారీ స్కోరు చేసింది. సుభాష్ అద్భుత బ్యాటింగ్‌తో 58 పరుగులు చేశాడు. అనంతరం ఏవీఎన్ జట్టు 10 ఓవర్లలో 6 వికెట్లకు 67 పరగులు చేసి ఓటమిని చవిచూసింది.

ఉత్కంఠ పోరులో 'వెల్ఫేర్' జట్టు గెలుపు

మరో మ్యాచ్‌లో వెల్ఫేర్ ఇన్‌స్టిట్యూషన్స్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ మేనేజ్‌మెంట్ జట్టు 5 పరుగుల తేడాతో ఎస్.జి.ఎ.ప్రభుత్వ డిగ్రీ కళాశాల జట్టుపై గెలుపొందింది. తొలుత వెల్ఫేర్ ఇన్‌స్టిట్యూషన్స్ జట్టు 10 ఓవర్లలో 5 వికెట్లకు 96 పరుగులు చేసింది. ఎం.మురళీధర్‌రావు 37 పరగులు చేశాడు. అనంతరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల జట్టు తుదివరకూ పోరాడి 10 ఓవర్లలో ఒక వికెటు నష్టానికి 91 పరుగులు చేసింది. జె.సాయికుమార్ 48 పరుగులతో రాణించినా జట్టును గెలిపించలేకపోయాడు.





సెయింట్ జేవియర్స్ జట్టు విజయం

సెయింట్ జేవియర్స్ జట్టు 3 వికెట్ల తేడాతో ఇండో అమెరికన్ ఇన్‌స్టిట్యూషన్స్‌పై విజయం సాధించింది. తొలుత ఇండో అమెరికన్ ఇన్‌స్టిట్యూషన్స్ జట్టు 10 ఓవర్లలో 3 వికెట్లకు 82 పరుగులు చేసింది. వై.సాయి 42 పరుగులు చేశాడు. అనంతరం సెయింట్ జేవియర్స్ జట్టు 10 ఓవర్లలో 7 వికెట్లకు 83 పరుగులు చేసి విజయలక్ష్యాన్నందుకుంది. భరత్ 30 పరుగులు చేసి జట్టు విజయానికి దోహదపడ్డాడు.

క్రీడాకారులకు వైద్యసేవలు

క్రీడాకారులు గాయాలబారిన పడినా లేదా అనారోగ్యానికి గురైనా వారికి తక్షణమే వైద్యసేవలందించేందుకు 'ఈనాడు' వైద్యులను, అంబులెన్స్‌లను అందుబాటులో ఉంచింది. భీమిలి మైదానం వద్ద టి.సుబ్బరామిరెడ్డి కళాపీఠం అంబులెన్స్‌ను, వైద్యులను ఏర్పాటుచేశారు.

కలెక్టర్ బంగ్లాలో నూతన సంవత్సర వేడుకలు

వన్‌టౌన్, న్యూస్‌టుడే: కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ నివాసంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. జిల్లా అధికారులు, నగర ప్రముఖులు, వివిధ సంఘాల నాయకులు, ఉద్యోగ, కార్మిక సంఘం నాయకులు కలెక్టర్‌ను కలిసి అభినందనలు తెలిపారు. వుడా వీసీ బసంత్‌కుమార్, ఎస్పీ రాహుల్‌దేవ్‌శర్మ, జీవీఎంసీ కమిషనర్ హరినారాయణన్, సంయుక్త కలెక్టర్ జి.సృజన, డీఆర్వో చంద్రశేఖర్‌రెడ్డి, ఆర్డీవో వెంకటేశ్వర్లు, జిల్లా అధికారులు కలెక్టర్‌ను కలిసి అభినందనలు తెలిపారు. కలెక్టర్‌ను కలిసిన అధికారులు వెనువెంటనే జేసీ సృజన నివాసానికి వెళ్లి ఆమెకు అభినందనలు తెలిపారు. వారందరికీ కలెక్టర్ ప్రవీణ్‌కుమార్, జేసీ సృజనలు కొత్త సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.



కలెక్టర్ ప్రవీణ్‌కుమార్‌ను కలిసి అభినందనలు తెలుపుతున్న వుడా వీసీ బసంత్‌కుమార్, రూరల్ ఎస్పీ రాహుల్‌దేవ్‌శర్మ, జీవీఎంసీ కమిషనర్ హరినారాయణన్, సంయుక్త కలెక్టర్ జి.సృజన (ఎడమ నుంచి కుడికి)

ప్రభుత్వ కార్యాలయాల్లో హడావుడి

విశాఖ నగరంలో ఉన్న దాదాపు 90 ప్రభుత్వ శాఖల కార్యాలయాల్లో సోమవారం నూతన సంవత్సర వేడుకల కోలాహలం కనిపించింది. ఉద్యోగులంతా తొలుత ఆయా కార్యాలయాలకు చేరుకొని పరస్పరం అభినందనలు తెలియజేసుకున్నారు. అనంతరం తమతమ శాఖల జిల్లా అధికారులను కలిసి అభినందనలు తెలిపారు. తదుపరి కలెక్టర్, జేసీ, ఎస్పీ, జీవీఎంసీ కమిషనర్ తదితర ఉన్నతాధికారుల కార్యాలయాలకు వెళ్లి అభినందనలు తెలిపారు.

ఈనాడు EENADU SMART DISPLAY Every Tuesday & Thursday

పోలీస్ డైరీ ఆవిష్కరణ



డైరీ ఆవిష్కరిస్తున్న ఎస్పీ రాహుల్‌దేవ్ శర్మ

విశాలాక్షినగర్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పోలీస్ అధికారుల సంఘం జిల్లా శాఖ ముద్రించిన డైరీ, క్యాలెండర్‌ను ఎస్పీ రాహుల్‌దేవ్ శర్మ సోమవారం ఆవిష్కరించారు. విశాలాక్షినగర్‌లోని కైలాసగిరి ఆర్మ్‌డ్ మైదానంలో ఈ కార్యక్రమం జరిగింది. స్పెషల్ పార్టీ పోలీసులకు బూట్లు, ఎ.ఆర్ పోలీసులకు మొక్కలు పంచిపెట్టారు. కార్యక్రమంలో ఏఆర్, జిల్లా పోలీసు అధికారులు పాల్గొన్నారు.

జెడ్పీ ఉద్యోగుల కాలమాన పట్టిక విడుదల

వన్‌టౌన్, న్యూస్‌టుడే: జిల్లా పరిషత్ మినిస్టీరియల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ముద్రించిన 2018 కాలమాన పట్టికను జెడ్పీ ఛైర్‌పర్సన్ లాలం భవాని భాస్కర్ సోమవారం ఉదయం విడుదల చేశారు. కార్యక్రమంలో జెడ్పీ సీఈవో జయప్రకాష్‌నారాయణ, మినిస్టీరియల్ ఎంప్లాయిస్ సంఘం నాయకులు సత్తిబాబు, కూర్మారావు, ఎన్జీవో సంఘం నాయకులు పాల్గొన్నారు.

కార్మికశాఖ ఉద్యోగుల క్యాలెండరు..

అక్కయ్యపాలెం: ఆంధ్రప్రదేశ్ కార్మికశాఖ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆవిర్భవించిన సందర్భంగా అసోసియేషన్ క్యాలెండరును సోమవారం అక్కయ్యపాలెంలోని కార్మికశాఖ కార్యాలయంలో సంయుక్త కమిషనర్ ఎం.ఎన్. వరహాలరెడ్డి ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కె.ప్రభాకర్, జోనల్ అధ్యక్షుడు పి.ఈశ్వర్‌వర్మ, గౌరవాధ్యక్షురాలు వై.వి.పద్మజ, ప్రధాన కార్యదర్శి డి.దేవిగణేష్, కోశాధికారి కె.మురళీకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎం.ఎన్.వరహాలరెడ్డి

TENTH
Social Studies

Globalisation

2 Marks Questions

Q: Why do Government try to attract more foreign investment?

A: More foreign investment helps in increasing the economic activities. This helps in employment generation. So the Government try to attract more foreign investment.

Q: Where do MNC's setup offices and factories for production? Give reason.

A: MNC's establish offices and factories for production near the markets or places where skilled and unskilled labours are available or where factors of production is available.

Q: What are the various ways in which countries can be linked?

A: The various ways in which countries can be linked are

★ The movement of goods, services, investment and technology.

★ The movement of people between countries in search of better income, better jobs, better education.

Q: The impact of globalisation has not been Uniform. Explain the statement.

A: ★ It is benifitted to rich persons in the urban areas.

★ Some large Indian companies emerged as MNCs.

★ Thousands of small producers closed their units and met losses.

★ Many employees lost their employment and workers saw their rights erode.

Q: Why do developed countries want developing countries to liberalise their trade and investment? What do you think should the developing countries in return?

A: ★ Developed countries want developing countries to liberalise their foreign trade and foreign investment.

★ So that MNC's owned by these developed countries can expand into developing countries.

★ Developed countries with huge wealth, which is greater than the budgets of many developing countries can influence the world trade balance.

Q: Appreciate the role of WTO in promoting Globalisation.

A: W.T.O. is playing a crucial role in promoting globalisation. It promotes global business and international trade. It is the process of rapid integration of the countries. It provides a global platform to the countries for smoother solution for their problems and to establish greater free trade agreements on goods, services and technology.

Q: MNCs provide better quality products. Do you agree?

A: MNCs setup offices and factories for production in regions where they can get cheap labour and other resources.

★ The production process is divided into small parts and spread out across the globe.

★ This is done so that the cost of production is low and the MNC's can earn greater Profits giving quality products.

Q: What is the difference between foreign trade and foreign investment?

A: Foreign trade: It is any kind of trade (exports & imports) with other countries of the world.

Foreign investment: Private capital investment by firms of one country into those of another country is called foreign investment.

Q: Nearly all major multi nationals are American, Japanese or European such as Nike, Coca-Cola, Pepsi, Honda, Nokia. Can you guess why?


A: To start a MNC, enormous wealth is required. Only developed countries like the above can start MNC's as their wealth sometimes exceeds the entire budget of the developing countries. They are financially strong. So most of the MNC's are from America, Europe and Japan.

Q: What are the problems being faced by the small producers and workers by the impact of Globalisation? (2 Marks)

A: The MNC place orders for production with small producers. The products produced are sold by the MNCs under their own brand names. The MNC's have tremendous power to determine manufacturing conditions for the local producers. The History has shown the most of the local producers have failed to compete with the MNC's. So, either they have sold their units to the MNC's or have been wiped off.

ప్రతిభ

What was the previous name of WTO?



Writer:
K. Srinivasa Rao
Subject Expert

4 Marks Questions

Q: How has liberalisation of trade and investment policies helped the globalisation process?

A: ★ Liberalisation of trade and investment helped the Globalisation process.

★ Its policies removed many barriers and restrictions in Industrialisation.

★ Establishment of MNCs accelerated the globalisation.

★ Quality of goods increased

★ Goods and services availability is greatly increased throughout the world.

★ Due to liberalisation of trade and investment policies transport system developed well.

★ Mobile Phones, internet and computer facilities developed well.

★ We can access any information with low cost internet facilities within seconds.

Q: What were the reasons for putting barriers to foreign trade and investment by the Indian Government? Why did it wish to remove these barriers?

A: ★ To protect the producers within the country from foreign competition.

★ Industries were just coming up, with foreign competition they may not survive.

★ Foreign investment may be influence our economy.

★ Our goods quality is less than compare to foreign goods.

★ Around 1991, Indian government decided that the time had come for foreign competition.

★ It believed that competition would improve our goods quality.

★ Foreign technology help for us.

★ So it wished to removed these barriers.

Q: Globalisation will continue in the future. Can you imagine what the world would be like twenty years from now? Give reasons for your answer.

A: After 20 years the world would undergo a positive change with the features of the following.

★ Improved quality of products

★ More access to information technology

★ Healthy competition

★ Better living standards

★ Increased volume of output, income and employment.

The above changes are going to happen because-

★ Human resources are plenty.

★ Enterpreneurship will grow.

★ Domestic markets of all major countries will experience growth.

★ All major countries will have a broad resource and Industrial base.

Q: Elsewhere we read what may be development for one may be destructive for others. The setting of SEZs has been opposed by some people in India. Find out who are these people why are they opposing it.

A: ★ What may be development for one may be destructive for others.

★ The setting of Special Economic zones has been opposed by some people.

★ SEZs need not pay taxes for first five years

★ SEZs have flexible labour laws.

★ They have world class facilities

★ People are against SEZs as many companies which setup SEZs are not functioning well.

★ They were provided exemptions at the expense of other companies.

Q: How is information technology connected with globalisation? Would globalisation have been possible without the expansion of IT?

A: Information and communication technology has played a major role in spreading out production of service across countries.

★ The development in IT in the areas of computers Tele communications, internet have been changing rapidly.

★ Internet also allows us to send instant e -mail and talk across the world at negligible costs.

★ With the help of IT, Globalisation able to integrate of one's country's economy with world economy.

★ Globalisation would not have been possible without expansion of IT.

Q: Supposing you find two people arguing: One is saying that globalisation has hurt our country's development. The other is telling globalisation is helping India develop. How would you respond to these arguments?

A: Positive Impact

1) Increases in the volume of trade in goods and services.

2) Inflow of private foreign capital and export orientation of the economy.

3) Increases the volume of out put, income and employment

Negative impact

1) It may not help in achieving sustainable growth

2) It may lead to aggravation of income inequalities within countries.

3) Whatever may be the negative impacts of the globalisation I feel that it has now become a process which is catching the fancy of more and more nations. Hence we must become ready to accept globalisation with grace and also maximise economic gains from the world market.

1 Mark Questions

Q: What is Globalisation?

A: Globalisation is a major change that occurred across the globe in the late 20th century. This has political, cultural as well as economic dimensions.

Q: What is Arab spring?

A: Tunisia, Egypt were influenced by each other's revolutions and uprooting of dictators. This was called Arab spring in the media.

Q: Would you say Ford motors is an MNC? Why?

A: Yes, we can say Ford motors is an MNC, because its production units have spread over 26 countries of the world. This is the most important feature of an MNC.

Q: What was the previous name of WTO?

A: The previous name of WTO was GATT (General Agreement on Trade and Tariff)

Q: When was the W.T.O established?

A: The W.T.O was established on 01.01.1995

Q: How many countries are currently the members of the W.T.O.?

A: The W.T.O has 159 member countries as on 2.3.2013

Q: What is tariff?

A: A tax on a duty on imports which can be levied on physical units is called tariff.

Q: What is Privatisation?

A: Privatisation means encouraging private sector and discouraging public sector.

Q: Where is the Headquarters of W.T.O?

A: It is in Geneva - Switzerland.

Q: What is meant by MNC?

A: An MNC is a Multi National Corporation, owns and controls production in more than one nation.

Q: What is liberalisation?

A: Removing barriers or restrictions set by the Government is known as liberalisation.

Q: Why was World Trade Organisation setup?

A: The World Trade Organisation was setup to liberalise international trade.

Q: Define Economic reforms of New Economic Policy 1991.

A: The Economic Reforms of NEP 1991 was called liberalisation of trade and business.

Q: Expand I.B.R.D. and S.E.Z and IMF.

A: I.B.R.D: International Bank for Reconstruction and Development.

S.E.Z: Special Economic Zone

IMF: International Monetary Fund

Q: What is outsourcing?

A: Outsourcing means going out to a source outside the company to buy regular service.

Q: State the new strategies of New Economic Policy.

A: 1) Liberalisation

2) Privatisation

3) Globalisation

Q: Write any two impacts of liberalisation and globalisation in India?

A: 1) There are better services in communication sector.

2) Many food processing companies have taken over the market.

ఏపీ టెట్

శిశువికాసం, పెడగాజి

ప్రతిభ

★ అభ్యాసకుడు ఆలోచిస్తాడు, వివేచన చేస్తాడు. మొత్తాలను గ్రహించిన తర్వాత పరస్పర సంబంధాన్ని గుర్తించగలడు. సమస్యా పరిష్కార శక్తిని అంతర్గతంగా కలిగి ఉంటాడు అని తెలిపిన సిద్ధాంతం ఏది?

1) శిక్షణా సిద్ధాంతం 2) అనుకరణ సిద్ధాంతం
3) అంతర్ దృష్టి సిద్ధాంతం 4) సాంఘిక సిద్ధాంతం

జవాబు: 3

కార్యక్రమయుత అభ్యసనంలోని పరిమితి ఏది?



రచయిత
- కోటపాటి హరిబాబు
విషయ నిపుణులు

1. బి.ఎఫ్. స్కిన్నర్ అభ్యసనా సిద్ధాంతానికి సంబంధించి సత్యవాక్యాన్ని గుర్తించండి.
1) స్కిన్నర్ అభ్యసనా సిద్ధాంతం క్రియాశీలక నిబంధనం
2) ఒక జీవన వ్యవస్థతో వెలిపరిచే ఎలాంటి ప్రతిస్పందన అయినా అది పరికరాత్మక నిబంధనమే
3) పునర్బలనంతో బలపడిందే పరికరాత్మక నిబంధనం
4) పైవన్నీ

2. 'The Work of Digestive Glands' గ్రంథ రచయిత ఎవరు?
1) బి.ఎఫ్. స్కిన్నర్ 2) కోహిలర్
3) పావ్‌లోవ్ 4) థార్న్ డైక్

3. స్కిన్నర్ 'కార్యక్రమయుత అభ్యసనం'లో ఏ అంశానికి ప్రాధాన్యం లేదు?
1) బోధనాంశాలను క్లిష్టతర అంశాల ఆధారంగా అమర్చాలి
2) అభ్యాసకుడు క్రియాశీలకంగా ఉండటం జరుగుతుంది.
3) స్వీయ అభ్యసనం జరుగుతుంది
4) అభ్యసనాంశంలో బోధకుడికి అధిక ప్రాధాన్యం ఉంటుంది

4. 'అభిలషణీయమైన ప్రవర్తనను విద్యార్థుల నుంచి గుర్తించిన తర్వాత ఉపాధ్యాయుడు బహుమతి ఇవ్వడంతో ఆ ప్రవర్తన పునర్బలనం చెందేలా చేయొచ్చు' అని వివరించే అభ్యసనా సిద్ధాంతం ఏది?
1) S - R Type 2) R - Type
3) S - Type 4) R - S Type

5. నిబంధిత ప్రతిస్పందన బలపడేలా చేయడమనే ప్రక్రియ శాస్త్రీయ నిబంధనానికి ప్రధానమైంది. అయితే ఏ నియమం ఈ ప్రక్రియకు దోహదపడుతుంది?
1) పునర్బలన నియమం 2) విలుప్తీకరణం
3) అయత్నసిద్ధ స్వాస్థ్యం 4) సాధారణీకరణం

6. రాజు అనే బాలుడు ఒక మూర్తిమత్వ శోధికలోని ప్రశ్నల్లో ప్రతి 8 ప్రశ్నలు పూరించిన తర్వాత ప్రయోక్త రాజుకు మంచి బహుమతి ఇస్తున్నాడు. అయితే స్కిన్నర్ ప్రకారం ఇది ఏ రకమైన పునర్బలనం అవుతుంది?
1) స్థిరకాల పునర్బలనం 2) స్థిర నిష్పత్తి పునర్బలనం
3) చరశీల పునర్బలనం 4) నిరంతర పునర్బలనం

7. బాలుడు ఒక ప్రశ్నావళిలోని ప్రశ్నలను పూరించే సందర్భంలో ఉపాధ్యాయుడు ప్రతి 45 నిమిషాలకు ఒకసారి బాలుడిచ్చే సమాధానాలకు పొగడ్తను అందిస్తున్నాడు. అయితే ఈ ఉపాధ్యాయుడు అనుసరిస్తున్న స్కిన్నర్ సిద్ధాంతంలోని పునర్బలనం ఏది?
1) స్థిరకాల పునర్బలనం
2) స్థిరనిష్పత్తి పునర్బలనం
3) చరశీల పునర్బలనం 4) నిరంతర పునర్బలనం

8. పరికరాత్మక అభ్యసనంలో ఎలుక 'మీటను నొక్కడం' అనే చర్య దేనికి సంబంధించింది?
1) అసహజ ఉద్దీపన 2) నిర్నిబంధ ప్రతిస్పందన
3) అసహజ ప్రతిస్పందన 4) నిర్నిబంధిత ఉద్దీపన

9. పావ్‌లోవ్ నియమానికి సంబంధించి సత్యవాక్యాన్ని గుర్తించండి.
1) ఇందులో సాధారణంగా వదలబడిన ప్రతిస్పందనలు ఉంటాయి
2) ప్రతిస్పందన ఉంటేనే పునర్బలనం ఇవ్వబడుతుంది
3) జీవి ఎల్లప్పుడూ క్రియాత్మకంగా ఉంటుంది
4) జీవి ఎల్లప్పుడూ నిష్క్రియాత్మకంగా ఉంటుంది

10. కింద పేర్కొన్న వాక్యాల్లో ఏది సత్యం?
1) S-Type నిబంధనంలో కంటే R-Type నిబంధనంలో జీవి క్రియాత్మకం
2) R-Type నిబంధనంలో కంటే S-Type నిబంధనంలో జీవి క్రియాత్మకం
3) S-Type నిబంధనంలో కంటే R-Type నిబంధనంలో జీవి నిష్క్రియాత్మకం
4) S-Type, R-Type రెండు నిబంధనల్లో జీవి నిష్క్రియాత్మకం

11. Learning by doing అనే ప్రక్రియను ఇనుమడింపజేసుకున్న అభ్యసనా సిద్ధాంతమేది?
1) శాస్త్రీయ నిబంధనం 2) పరికరాత్మక అభ్యసనం
3) పరిశీలనాత్మక అభ్యసనం 4) బోధనా సిద్ధాంతం

12. ఒక ఉపాధ్యాయుడు తన పర్యవేక్షణలో ఒక విద్యార్థికి ఒక ప్రకల్పనను కల్పించి, ఆ విద్యార్థి చూపించే ప్రతిస్పందనలకు సరైన కాలంలో పునర్బలనం ఇవ్వలేదు. స్కిన్నర్ ప్రకారం దీన్ని ఏ పునర్బలనంగా పేర్కొనవచ్చు?
1) స్థిరకాల పునర్బలనం 2) స్థిరనిష్పత్తి పునర్బలనం
3) చరశీల పునర్బలనం 4) నిరంతర పునర్బలనం

13. ఒక ఉపాధ్యాయుడు సౌర కుటుంబం అనే పాఠ్యాంశాన్ని కృత్యాధార పద్ధతిలో బోధిస్తున్నాడు. ఈ బోధనకు ప్రేరేపితమైన విద్యార్థులు ఉపాధ్యాయుడు అడిగిన ప్రశ్నలకు సమాధానమిస్తున్నారు. విద్యార్థులకు వెంటనే పొగడ్త కల్పిస్తున్నట్లయితే ఇది స్కిన్నర్ ఏ పునర్బలనానికి చెందింది?
1) స్థిరకాల పునర్బలనం 2) స్థిరనిష్పత్తి పునర్బలనం
3) చరశీల పునర్బలనం 4) నిరంతర పునర్బలనం

14. పావ్‌లోవ్ నియమానికి చెందనిది ఏది?
1) పునర్బలన నియమం 2) ఆకృతీకరించడం
3) విరమణ 4) ఉద్దీపనా-సామాన్యీకరణం

15. కార్యక్రమయుత అభ్యసనంలో ఉన్న పరిమితి ఏది?
1) విద్యార్థి తన సందేహ భావనలను వ్యక్తపరచడం తక్కువ
2) సందేహ నివృత్తి జరగకపోవచ్చు
3) 1, 2
4) జీవి క్రియాత్మకంగా ఉంటుంది

16. ఏవాద అభ్యసనం అనేది పరిశీలించదగిన ప్రవర్తనలపై ఆధారపడి ఉంటుంది?
1) ప్రవర్తనా వాదం 2) నిర్మాణాత్మక వాదం
3) కార్యాత్మక వాదం 4) సంజ్ఞానాత్మకవాదం

17. విద్యార్థులందరూ పాఠశాల ఆటస్థలంలో ఆడుకుంటున్న సమయంలో ఒక విద్యార్థి 'పాము' అని అరవగా విద్యార్థులందరూ ఆ అరుపు విని పామును చూడకపోయినా పరిగెత్తారు. ఇందులో పాము అనేది?
1) నిబంధిత ఉద్దీపన 2) నిర్నిబంధిత ఉద్దీపన
3) నిబంధిత ప్రతిస్పందన 4) ఏదీకాదు

18. సంప్రదాయక నిబంధనంలో పసుపు వ్యానుకు బాలుడిని అలవాటు చేయగా, తర్వాతి రోజుల్లో ఆ బాలుడు ఏ పసుపు రంగు వ్యానును చూసినా అదేవిధంగా ప్రతిస్పందించడం అనేది?
1) ఉద్దీపన - విభేదీకరణం 2) ఉద్దీపన - విచక్షణ
3) ఉద్దీపన - సాధారణీకరణం 4) ఉద్దీపన - గుర్తింపు

19. శాస్త్రీయ నిబంధన ప్రక్రియలో అసహజ ప్రతిస్పందన క్రమంగా క్షీణించడానికి కారణం కిందివాటిలో...
1) సహజ ఉద్దీపన లేకపోవడం
2) ఉన్నత క్రమ నిబంధిత ఉద్దీపన లేకపోవడం
3) సహజ ఉద్దీపన పునర్బలనం కావడం
4) ఉద్దీపనాక్రమం ఉన్నత క్రమంగా ఉండటం

20. హరి అనే అధ్యాపకుడు కాబోయే ఉపాధ్యాయులకు 'మనోవిజ్ఞాన శాస్త్రాన్ని చక్కగా నేర్చుకుంటే ఏ విద్యార్థి ప్రవర్తనైనా అర్థం చేసుకోవచ్చు. తద్వారా కీర్తిప్రతిష్ఠలు వస్తాయి' అని బోధించి ఆ శాస్త్రంపై భయాన్ని పోగొట్టడం పావ్‌లోవ్ ఏ నియమాన్ని తెలుపుతుంది?
1) అయత్నసిద్ధ స్వాస్థ్యం 2) విరమణ
3) సామాన్యీకరణం 4) పునర్బలన నియమం

21. సహకార చింతనంతో ప్రభావితమైన ఒక వ్యక్తి పునర్బలనాన్ని ఆచరించకుండా సంతృప్తి కోసం ఇతరుల ప్రవర్తనాంశాలను పునరుత్పాదన చేయడం అనేది పరిశీలన ప్రకారం ఏ పునర్బలనం అవుతుంది?
1) స్వీయ పునర్బలనం 2) ప్రత్యక్ష పునర్బలనం
3) పరోక్ష పునర్బలనం 4) ప్రతికూల పునర్బలనం

22. సంసర్గవాద సిద్ధాంత ముఖ్య లక్షణం ఏది?
1) ప్రవర్తనా ప్రక్రియను అలవాటు చేయడం
2) ప్రవర్తనా ప్రక్రియ నిబంధనం
3) జ్ఞాన నిర్మాణాత్మకం 4) ఆలోచనా ప్రక్రియ

23. కోహిలర్ అంతర్‌దృష్టి అభ్యసన సిద్ధాంతానికి సంబంధించి అసత్య వాక్యాన్ని గుర్తించండి.
1) జీవికి జ్ఞానం స్వభావసిద్ధంగా కలుగుతుంది
2) అభ్యసనం యాంత్రికంగా జరుగుతుంది
3) ఆలోచనలు జ్ఞానాత్మక స్థాయిలో ఏర్పడే నిర్మాణాలు
4) అభ్యసనం అకస్మాత్తుగా జరుగుతుంది

24. కింది భావనల్లో ఏది నిర్మాణాత్మకవాదానికి చెందింది?
1) విషయాంశాలను బట్టీ విధానంతో నేర్పి అవసరమైనప్పుడు పునఃస్మరణ చేయడం
2) పిల్లలు క్రియాశీలకంగా ఉంటూ ప్రపంచంపై తమ స్వీయ అవగాహన పెంచుకోవడం
3) ఉపాధ్యాయుడు నిరంతరం క్రియాత్మకంగా ఉండటం
4) అభ్యసనానికి అనుకరణను ఆపాదించడం

25. 'హింసాత్మక సన్నివేశాలు చూసిన పిల్లలు అదే రకమైన ప్రవర్తనలను అలవరచుకుంటారు' అనే అంశానికి అధిక ప్రాధాన్యం ఇచ్చిన శాస్త్రవేత్త ఎవరు?
1) థార్న్ డైక్ 2) ఆల్బర్ట్ బండూరా
3) పావ్‌లోవ్ 4) స్కిన్నర్

26. 'The Gestalt Psychology' గ్రంథ రచయిత ఎవరు?
1) కోహిలర్ 2) థార్న్ డైక్
3) బండూరా 4) స్కిన్నర్

27. సాంఘిక సాంస్కృతిక అభ్యసన సిద్ధాంతం ఏ అంశాన్ని వివరించింది?
1) విద్యావిధానంలో వైయక్తిక నియోజనాలకు అవకాశం ఇవ్వడం.
2) విద్యార్థికి మొదట సహకారం అందించి, ఆ తర్వాత సహకారాన్ని ఆపివేయడం.
3) విద్యార్థులు తన కంటే అల్ప ప్రజ్ఞ ఉన్నవారి నుంచి నేర్చుకోవడం.
4) అభ్యసనాన్ని భాగస్వామ్యయుతంగా పొందడం

28. దొంగతనం చేసిన ఒక బాలుడిని గమనించిన మరొక బాలుడు కూడా దొంగతనం చేసి ఆ సందర్భంలో పట్టుబడి, శిక్షకు గురయ్యాడు. తర్వాత ఆ పనిచేయడానికి ఆసక్తి చూపలేదు. అయితే ఇక్కడ పునరావృతం కాకుండా నిరుత్సాహపరిచే పర్యవసానాలను ఏమంటారు?
1) అనుకూల పునర్బలనం 2) ప్రతికూల పునర్బలనం
3) విరమణ 4) 1, 2

29. నిర్మాణాత్మక విద్యావిధానంలో అభ్యసన పరిస్థితి కల్పించడంలో ఉపాధ్యాయుడి పాత్ర ఏది?
1) నియమ నిబంధనలను అమలుపరచడం
2) జ్ఞానాన్ని ఒకరి నుంచి మరొకరికి ప్రసారం చేయడం
3) విలువలను సృష్టించడం
4) అభ్యసనానికి వీలు కల్పించడం

30. 'Social Learning and Personality Development, Aggression : A Social Learning Analysis' గ్రంథ రచయిత?
1) బండూరా 2) వైగాట్ స్కీ
3) కోహిలర్ 4) బ్రూనర్

31. వైగాట్ స్కీ ఏ అంశాన్ని పేర్కొన్నారు?
1) భాష సముపార్జనలో పాఠశాల పాత్ర ముఖ్యం
2) భాష సముపార్జన అంశం సంజ్ఞానాత్మక సామర్థ్యాల సముపార్జనకు దారితీస్తుంది
3) సంజ్ఞానాత్మక జ్ఞానం భాషా జ్ఞానాన్ని పెంపొందిస్తుంది
4) వైగాట్ స్కీకి, భాషకు సంబంధం లేదు

32. రాజు అనే బాలుడు తన స్నేహితుడు మొదటి ర్యాంక్ సాధించినందుకు ఉపాధ్యాయుడు మెచ్చుకోవడాన్నే గమనించి తద్వారా విద్యను అభ్యసించడంలో ఎన్నో విషయాలు నేర్చుకుంటే దీన్ని ఏ అభ్యసనంగా చెప్పవచ్చు?
1) గెస్టాల్ట్ అధ్యయనం
2) పరికరాత్మక అధ్యయనం
3) సాంప్రదాయ నిబంధన
4) నమూనా అభ్యసనం

33. వైగాట్ స్కీ ప్రకారం పూర్వపాఠశాల దశలో పిల్లలు వారి చింతన, ప్రవర్తనలకు మార్గదర్శకంగా ఏ భాషను ఉపయోగిస్తారు?
1) అంతరంగిక భాష 2) అహంకేంద్ర భాష
3) సామాజిక భాష 4) వ్యక్తిగత భాష

34. ఏ విషయాన్నైనా విశ్లేషణా దృష్టితో కాకుండా సంశ్లేషణా దృష్టితో చూసి అర్థవంతంగా అభ్యసించవచ్చునే అంశాన్ని ఏ సిద్ధాంతం ప్రబోధిస్తుంది?
1) పరిశీలనాభ్యసనం 2) శాస్త్రీయ నిబంధనం
3) అంతర్‌దృష్టి అభ్యసనం 4) కార్యసాధక నిబంధనం

35. వైగాట్ స్కీ ప్రకారం ZPD గా వ్యవహరించేది?
1) సమవయస్కులు 2) సాంకేతిక పరిజ్ఞానం
3) ఉపాధ్యాయులు 4) పైవన్నీ

36. తరగతి గదిలో పిల్లలు పాఠ్యాంశాన్ని అభ్యసించడంలో కింది అంశాల్లో ఏది అంతర్‌దృష్టి అభ్యసనానికి సంబంధించింది?
1) నిదానంగా అభ్యసించడం
2) అర్థవంతంగా అభ్యసించడం
3) బట్టీ పద్ధతిలో చదవడం 4) ఏదీకాదు

37. సమస్యా పరిష్కార పద్ధతి, అన్వేషణ పద్ధతి అనేవి ఏ అభ్యసనా సిద్ధాంతాన్ని ప్రోత్సహిస్తాయి?
1) శాస్త్రీయ నిబంధనం 2) యత్నదోష అభ్యసనం
3) అంతరదృష్టి అభ్యసనం 4) పరిశీలనాభ్యసనం

38. కిందివాటిలో సరికాని జత ఏది?
1) మానవతావాదం - కార్ల్‌రోజర్స్
2) నిర్మాణాత్మకవాదం - పావ్‌లోవ్
3) సంజ్ఞానాత్మకవాదం - జీన్ పియాజె
4) సంసర్గవాదం - జె.బి. వాట్సన్


39. అంతర్ దృష్టికి సంబంధించి సరిపోని వాక్యమేది?
1) మెరుపులాంటి అభ్యసనం
2) సంశ్లేషణాత్మక అభ్యసనం
3) విశ్లేషణాత్మక అభ్యసనం
4) అభ్యసనం అవగాహనపై ఆధారపడుతుంది

40. వైగాట్‌స్కీ ప్రకారం...
1) వికాసం కల్పించుకున్న తర్వాత అభ్యాసం దాన్ని అనుసరిస్తుంది.
2) ముందుగా అభ్యసనం చోటు చేసుకున్న అనంతరం వికాస ప్రక్రియ దాన్ని అనుసరిస్తుంది
3) వికాసానికి, అభ్యసనానికి సంబంధం లేదు.
4) అభ్యసనం, వికాసం ఒకేసారి జరుగుతాయి.

జవాబులు

1-4	12-3	23-2	34-3
2-3	13-4	24-2	35-4
3-4	14-2	25-2	36-2
4-2	15-3	26-1	37-3
5-1	16-1	27-4	38-2
6-2	17-1	28-2	39-3
7-1	18-3	29-4	40-2
8-3	19-1	30-1	
9-4	20-2	31-2	
10-1	21-1	32-4	
11-2	22-2	33-4	

హాయ్! బుజ్జీ!!



ఈ పిట్టలు అపార్టుమెంట్లు కట్టేస్తాయ్!

పక్షి గూళ్లు చూసే ఉంటారు... ఏ చూరుకో చెట్లపైనో కనిపిస్తుంటాయి... గుప్పెడంతే ఉంటాయా గూళ్లు... అయితే ఓ రకమైన పక్షులున్నాయి... అవి ఏకంగా అపార్టుమెంట్లు కట్టేస్తాయి... ఆశ్చర్యపరిచే ఆ సంగతులేంటో చదివేయండి మరి!

ఓ పది, ఇరవై కుటుంబాలతో మనం అపార్టుమెంట్లు కట్టుకుంటాం. ఒకే పెద్ద భవంతిలో వాటాల్ని పంచుకుంటాం. గదులు కేటాయించుకుంటాం. ఇలా చేసేది మనమేనా? సోషల్ వీవర్ పక్షులూ చేసేస్తాయి. అయితే అపార్టుమెంట్లు అనగానే మనలా ఇసుక, సిమెంటుతో కట్టినవి కాదండోయ్... చెట్లపైన చిన్న చిన్న కర్రలు... గడ్డి ఆకులు వంటి వాటితోనే. అయితే మిగతా పక్షి గూళ్లలా ఇవి చిన్నగా ఉండవు. భారీ పరిమాణంలో ఉంటాయి. లోపల అంతరాలు అంతరాలుగా వందల సంఖ్యలో గదులుంటాయి. ఒక్కమాటలో చెప్పాలంటే బోలెడు పక్షులు కలిసి ఒకే పేద్ద పక్షి గూడుని నిర్మించుకుంటాయన్నమాట.

■ ఈ గూళ్ల కొలతలు వింటే అయ్య బాబోయ్ అనేస్తారు. ఇరవై అడుగుల వెడల్పు, పది అడుగుల ఎత్తు, వెయ్యి కిలోల బరువుతో ఉంటాయివి. 100 జంటల పక్షులుండేంత పరిమాణం ఈ గూళ్లది.



> ■ ఆశ్చర్య పరిచే సంగతి తెలుసా? చెట్లు, విద్యుత్తు స్తంభాలపై కట్టుకునే ఈ గూళ్ళు గాలి వానకో, వాన నీటికో అంత సులువుగా కూలిపోవట. ఏకంగా ఏళ్లకు ఏళ్లు దృఢంగా స్థిరంగా ఉంటాయట.

ఈ గూళ్లతో ఏకంగా చెట్టే పడిపోగలదు.

■ అద్భుతమైన ఈ గూటికి... ఎండిపోయిన చెట్ల కొమ్మలే సిమెంట్. మనం ఇంటిని అలంకరించుకున్నట్టే ఈ పక్షులు కూడా గూటి లోపల నిర్మాణానికి గడ్డి, దూది, ఆకులు, ఈకల్ని వాడేస్తాయి. పది అంగుళాల పొడవుతో మూడు అంగుళాల వెడల్పుతో ద్వారమూ నిర్మించుకుంటాయి. వీటికి ఎంత తెలివంటే... పాముల్లాంటి శత్రువులు లోపలికి చొరబడకుండా ముళ్లతో ప్రత్యేకఏర్పాటు చేసుకుంటాయి.


■ అంతేకాదూ... ఈ గూళ్ల మధ్యలో హాలు లాంటి విశాలమైన గది దాని చుట్టూ బోలెడు బుల్లి గదులు ఉంటాయి. వీటి ప్రత్యేకతలు ఏమిటంటే... గూడు మధ్యలోని పెద్ద గది ఉష్ణాన్ని నిలిపి ఉంచుకుంటూ రాత్రుల్లో వెచ్చగా ఉంటుంది. పగటిపూట బయట వాతవరణ ఉష్ణోగ్రత ఎక్కువగా ఉంటుందిగా... దానికి తగ్గట్టు చుట్టూ ఉన్న గదులు పగటిపూట 7 నుంచి 8 డిగ్రీల సెల్సియస్‌తో చల్లగా ఉంటాయట. ఏమైనా భలే ఏర్పాటులెండి.

■ వీటిని చూస్తే మనకే కాదూ ఇతర జాతి పక్షులకూ ముచ్చటేస్తుందేమో... అందుకే పిగ్మీ ఫాల్కన్, రెడ్ హెడ్డెడ్ ఫించెస్ వంటి పక్షులూ ఈ గూళ్లను ఎంచక్కా వాడేసుకుంటాయి.

■ ఐదున్నర అంగుళాల పొడవు, 26 నుంచి 32 గ్రాముల బరువుండే ఈ పక్షుల చిరునామా ఆఫ్రికా.

■ ఈ చిట్టిపొట్టి పిట్టలు... కీటకాలు, పురుగులు, విత్తనాల్లాంటివి తిని పొట్ట నింపుకొంటాయి. ఇవి నీటిని తాగవట. పదార్థాల నుంచే అవసరమయ్యే తేమను గ్రహిస్తాయట.

అంకెల్లో బొమ్మ



ఆణిముత్యం


మౌనంగా ఉండటం అంటే మనం ఇంకో మార్గం ద్వారా మన వాదనను కొనసాగించడమే

– చేగువేరా

నేర్చుకుందాం!

Lose = కోల్పోవడం
Loose = వదులుగా ఉన్న


దారేది?



బావిలో నీరు వేడిగా ఉంటుందేం?

ప్రశ్న: **బావిలో నీరు చలికాలంలో వేడిగా, వేసవి కాలంలో చల్లగా ఎందుకుంటుంది?**


జవాబు: నీటికున్న ఉష్ణ వాహకత్వ లక్షణం వల్ల ఈ తేడా వస్తుంది. నీటి ఉష్ణవాహకత చాలా తక్కువ. వేసవికాలంలో పగలు చాలా వేడిగా ఉంటుంది. అయినా ఆ వేడిని నీరు గ్రహించి వేడిగా కావడానికి సాయంత్రం వరకూ పడుతుంది. అందుకే వేసవి కాలంలో పగలు బావి నీళ్లు చల్లగా ఉంటాయి. రాత్రి పూట కాస్త వెచ్చగా అనిపిస్తాయి. అదే విధంగా చలికాలంలో పగటిపూట ఉన్న చల్లదనాన్ని మెల్లగా పొందుతాయి. కానీ పగటి పూట ఉన్న ఎంతోకొంత ఎండ వల్ల వచ్చిన వేడిని గ్రహించడానికి సాయంత్రం వరకూ పడుతుంది. ఆ వేడి మరుసటి రోజు పగటి పూట వరకూ అంతో ఇంతో ఉంటుంది. చలి కాలంలో రాత్రి పూట బయట ఉన్న చలి వల్ల, బావి నీటికున్న అధమ ఉష్ణ వాహకత్వం వల్ల తన దగ్గరున్న వేడిని అంత తొందరగా కోల్పోదు. అందువల్ల పగటి పూట బావి నీరు కొంత వెచ్చగా అనిపిస్తుంది. ఒక్కోసారి మనం బయట ఉన్న లోహ పదార్థాల్ని తాకి, బావిలో నీటిని తాకితే అవి వెచ్చగా, లోహపు వస్తువులు చల్లగా అనిపిస్తాయి. అందుకు కారణం లోహపు వస్తువు వేడిగా ఉందని, బావిలో నీరు చల్లగా ఉందని భావించకూడదు. మన శరీరం నుంచి వేడిని స్వీకరించేతత్వం లోహపు వస్తువులకు ఎక్కువగా ఉండటం వల్ల అవి చల్లగా, నీటికి ఆ తత్వం తక్కువగా ఉండటం వల్ల సాధారణంగా అలా అనిపిస్తాయి.



- ప్రొ॥ ఎ.రామచంద్రయ్య, నిట్, వరంగల్; ఎడిటర్, చెకుముకి, జనవిజ్ఞాన వేదిక(తెలంగాణ)

సబ్జెక్ట్ ల్యాబ్ ఇంగ్లిష్


ఆంగ్ల అచ్చులైన **a, e, i, o, u** లను బొమ్మల ఆధారంగా సరైన చోట నింపితే పదాలు అర్థవంతమవుతాయి.



జర్మనీ రాజధాని?

స్కూల్ సవాల్

1. మన దేశంలో 'సిటీ ఆఫ్ సెవెన్ ఐలాండ్స్' అని ఏ నగరాన్ని పిలుస్తారు?
2. 'రాజతరంగిణి' రాసిందెవరు?
3. జర్మనీ రాజధాని ఏది?



దారిశెట్టి సాన్వి, కృష్ణవేణి పాఠశాల, సిర్పూర్ కాగజ్‌నగర్

జవాబులు: స్కూల్ సవాల్: 1.ముంబయి 2.కల్హణుడు 3.బెర్లిన్
సబ్జెక్ట్ ల్యాబ్ - ఇంగ్లిష్: 1-A 2-I 3-O 4-E 5-E 6-A 7-U 8-I

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45: ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: మంగళవారం గోంగూర దానంచేస్తే ఆర్థిక విషయాలు అనుకూలిస్తాయా?, వాస్తుదోషాలు ఆరోగ్యంపై ఎలాంటి ప్రభావం చూపిస్తాయి?, 08-30: టాలీవుడ్ టైమ్, 09-00: ఈనాడు సినిమా: అమ్మో! ఒకటో తారీఖు (శ్రీకాంత్, రాశి).

మధ్యాహ్నం

12-00: తెలుగు 'రుచి': ఘుమఘుమలు 'బెండకాయ కొబ్బరి వేపుడు', మీ చేతి వంట 'మలైకోఫ్తా కర్రీ', 'ఆలూకార్న్ సూప్', జస్ట్ ఎ మినిట్ 'గుమ్మడి పరోటా' తయారుచేసే విధానం, ఇంటింటి వంటింటి చిట్కాలు, 01-00: స్టార్ మహిళ: (మెగా గేమ్ షో), 02-00: అభిషేకం (డైలీ సీరియల్), 02-30: అత్తారింటికి దారేది (డైలీ సీరియల్), 03-00: సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు(విధి–2) (డైలీ సీరియల్), 03-30: ఆడదే ఆధారం (డైలీ సీరియల్).

సాయంత్రం

04-00: ఋతుగీతం (డైలీ సీరియల్), 04-30: వసంతం (డైలీ సీరియల్), 05-00: జబర్దస్త్ (రిపీట్), 06-00: ఒకరికి ఒకరు (డైలీ సీరియల్) 06-30: తేనె మనసులు (డైలీ సీరియల్)

రాత్రి

07-00: సావిత్రి (డైలీ సీరియల్), 07-30: మనసు మమత (డైలీ సీరియల్), 08-00: స్వాతిచినుకులు (డైలీ సీరియల్), 08-30: నా పేరు మీనాక్షి (డైలీ సీరియల్), 09-00: ఈటీవీ న్యూస్, 09-30: సైసై సయ్యారే: దర్శకేంద్రుడి పాటల సందడి..., 10-30: 'ఫన్' డే (స్పెషల్ కామెడీ ప్రోగ్రాం).

ఈటీవీ ప్లస్

ఉదయం 11:00 కిక్ రిపీట్

మధ్యాహ్నం

12:00 జబర్దస్త్ రిమిక్స్
01:00 అమ్మాయి క్యూటు అబ్బాయి నాటు రిపీట్
01:15 పిట్టగోడ రిపీట్
01:30 పటాస్ రిపీట్
02:00 అల్లరే అల్లరి రిపీట్
02:30 సరదాగా కాసేపు
03:00 తారక్ మామా అయ్యోరామా రిపీట్
03:30 పోవే.. పోరా రిపీట్

సాయంత్రం

04:30 నా షో నా ఇష్టం రిపీట్
05:00 జిల్ జిల్ జిగా
06:00 అమృతం రిపీట్
06:30 ఎక్స్‌ప్రెస్ రాజా

రాత్రి 07:30 తారక్ మామా అయ్యోరామా
08:00 అల్లరే అల్లరి
08:30 సరదాగా కాసేపు
09:00 పటాస్
09:30 మహాతల్లి
09:45 ఫ్రూట్స్
10:00 నా షో నా ఇష్టం రిపీట్
11:00 పటాస్ రిపీట్
11:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

ఈటీవీ లైఫ్

★ మానస: సాఫ్ట్ స్కిల్స్ ఎవరికి ఎంత అవసరం - పార్ట్ 1 (ఉ. 6:00, రా. 11:30)
★ యోగమంత్ర (ఉ. 7:00, సా. 6:00, రా. 10:30)
★ గెట్‌సెట్‌ఫిట్ (ఉ. 7:30, సా. 6:30, రా. 10:00)
★ అమృతం: వండర్ వెజిటబుల్స్ (ఉ. 8:00, మ. 12:30, రా. 8:00)
★ హెల్దీ & టేస్టీ (ఉ. 8:30, మ. 1:00, రా. 8:30)
★ కౌంట్ యువర్ కేలరీస్ (మ. 1:30)
★ జీవనరేఖ – విమెన్స్ హెల్త్: మహిళల్లో గుండె జబ్బులా? ఎలా అడ్డుకుందాం? (ఉ. 9:30)
★ జీవనరేఖ – విమెన్స్ హెల్త్: స్త్రీలలో మూత్రనాళ సమస్యలా? ఎటువంటి జాగ్రత్తలు అవసరం? (మ. 2:00, రా. 7:00)
★ అంతరంగం: కొత్త సంవత్సరంలో తీసుకునే సంకల్పాలను.. మీరు మధ్యలోనే వదిలేయకుండా ఉండాలంటే ఏంచేయాలి? (ఉ. 10:00)
★ అంతరంగం: మీ పిల్లల ఫోన్లను చెక్ చేయాలనుకుంటున్నారా? మరి వారిని ఎలా మ్యానేజ్ చేయాలి? (మ. 2:30, రా. 9:30)
★ ఆరోగ్యమస్తు: 1. నూతన సంవత్సరం - ఆరోగ్య సంకల్పాలు, 2. పూర్ణాయుషుకు పోషకాహారం, 3. లాలాజలం.. ఓ దివ్యౌషధం (ఉ. 10:30)
★ ఆరోగ్యమస్తు: 1. రక్తంలో పూడికలు ఏర్పడడానికి కారణాలు, 2. మనం హోటళ్ళో తినగా మిగిలిన ఆహారాన్ని ప్యాక్ చేసి ఇంటికి తీసుకొని వెళ్లడం మంచిదేనా?, 3. శరీరంలో వాపుల వెనుక దాగున్న వాస్తవాలు (మ. 3:00, రా. 9:00)
★ డా. ఈటీవి: గుండె ఆరోగ్యం (ఉ. 11:00)
★ డా. ఈటీవి: చర్మ సంరక్షణ (ఉ. 11:15)
★ డా. ఈటీవి: మధుమేహం (మ. 3:30, రా. 7:30)
★ డా. ఈటీవి: ENT (మ. 3:45, రా. 7:45)

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: టెలీషాపింగ్ 7-00: సన్‌రైజ్ సినిమా: దొంగపెళ్ళి (శోభన్‌బాబు, విజయశాంతి) 10-00: మార్నింగ్ షో: బాలమిత్రుల కథ (మాస్టర్‌దేవానంద్, మాస్టర్ సురేంద్ర) మధ్యాహ్నం: 1-00: మాట్నీ: ఘటోత్కచుడు (ఆలీ, రోజా) సాయంత్రం: 4-00: ఈవినింగ్‌షో : హృదయం (మురళి, హీరా) రాత్రి: 7-00: ఫస్ట్ షో: బాగ్దాద్ గజదొంగ (ఎన్టీఆర్, జయలలిత) 10-00: మై ఛాయిస్ (స్పెషల్ ప్రోగ్రాం).

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - కోడిగుడ్డు శెనగల ఛాట్ & గోధుమగడ్డి బాదం పాన్‌కేక్, ఉ.8.00, రా.9.00: బ్రేక్ ఫాస్ట్ షో - కాబూలీ చెనా ముల్లంగి పరాటా & మష్రూమ్ మఫిన్స్, ఉ.8.45: టేస్ట్ ఆఫ్ ఇండియా (పంజాబీ క్యూసైన్) - చోలే ఆలూ ఔర్ గోబీ కా టిక్కీ ఛాట్, ఉ.9.30: సూపర్ భీమ్ - గేమ్ షో, ఉ.11.00: గోరుముద్దలు - కర్డ్ అండ్ ఓట్స్ సెరియల్, ఉ.11.15, రా.8.30: డైట్ మెనూ (మైగ్రేన్ నివారణకు) - స్పినాచ్ ఎగ్ పొంగణాలు, ఉ.11.30, రా.8:00: గోదావరి నెయ్యి "బాబాయ్ హోటల్" - మటన్ దమ్ బిర్యానీ & కార్జం వేపుడు, మ.12.00, సా.5.45: టేస్ట్ ఆఫ్ ఇండియా (కర్ణాటక క్యూసైన్) - అవలక్కి ఎర్రియప్ప, మ.12.15, రా.10.15: మమ్మీస్ కిచెన్ - అరవి కబాబ్, మ.12.30, రా.8.45: సూపర్ చెఫ్ - గుమ్మడికాయ హల్వా, మ.12.45, సా.6.15: ఛాట్స్ & సూప్స్ - గుమ్మడికాయ గింజలతో సూప్, మ.1.00, సా.4.30: వావ్ ఏమి రుచి (పారిస్ క్యూసైన్) - పార్శ్లీ ఫ్రైడ్ చికెన్ & చికెన్ కర్రీ విత్ పొటాటోస్, మ.1.30, రా.10.00: చట్‌పట్ (అత్తమ్మ రుచుల స్పెషల్) ఇండియన్ కేక్, మ.1.45, రా.7.30: ట్రెండీ ట్రీట్స్ - స్టఫ్‌డ్ ఎగ్ విత్ చికెన్ & చాక్లెట్ ఎక్లైర్స్, మ.2.15: మటన్‌తో మస్తీ మస్తీ - పెరుగు మిర్చి మటన్ బిర్యానీ & కాజు మటన్ ఫ్రై, మ.2.30, సా.6.00: మంత్రా డిటర్జెంట్ సోప్ "చోటా షెఫ్" - ఉల్లి పునుగులు, మ.2.45, రా.10.30: ఎట్‌హోమ్ - మ్యాంగో స్క్వాష్ & క్లాసీ రంచ్ డ్రెస్సింగ్, మ.3.30: ఆహారవీధిలో - ప్రముఖ రెస్టారెంట్‌లో.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360⁰, 08-30 యువ (రి), 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360⁰, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 తీర్థ యాత్ర: శ్రీ లక్ష్మీనారాయణ దేవాలయం, మధురవాడ, విశాఖపట్నం, 5-00 ఘంటారావం, 05-30 కమర్షియల్ స్లాట్, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360⁰, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 బీబీసీ ప్రపంచం, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి.

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రి), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360⁰, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్, 10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360⁰, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 తీర్థ యాత్ర: శ్రీ గోదారంగనాథస్వామి ఆలయం, ఎదులాబాద్, మేడ్చల్ జిల్లా, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ, 05-00 ఘంటారావం, 05-30 కమర్షియల్ స్లాట్, 06-00 ఘంటారావం, 06-30 జైకిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి!, 08-00 ఈటీవీ 360⁰, 09-00 ఈటీవీ న్యూస్, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 బీబీసీ ప్రపంచం, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి.

ఏ ఛానల్లో ఏముంది.. 02-01-2018

(SVBC) **ఉదయం:** 05-30 తిరుప్పావై - గోదాస్తుతి, 06-30 శుభోదయం నిత్యపూజలివిగో, 07-00 విష్ణు సహస్రనామస్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు (అష్టాదళ పాదపద్మారాధన సేవ), 08-00 శతమానంభవతి, 08-30 పూజకు వేళాయే - ఆంజనేయ స్వామి, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీతమాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు - కన్నడ, 10-30 లైవ్ శ్రీపద్మావతి అమ్మవారికల్యాణం - తిరుచానూరు, 11-30 స్పెషల్ న్యూస్ +ఆముక్తమాల్యద, **మధ్యాహ్నం:**12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణుసహస్రనామామృతం + లైవ్ డోలోత్సవం, 02-00 లైవ్ ఆర్జిత బ్రహ్మోత్సవం, 02-30 లైవ్ వసంతోత్సవం, 03-00 భగవద్గీత - బాలవికాసం, 03-30 అద్భుత ఆలయాలు - మురుడేశ్వర్ (రిపీట్), **సాయంత్రం:** 04-00 శ్రీదేవీ కటాక్షం, 04-30 విలువలు - విజ్ఞానం, 05-00 లైవ్ ఎస్.డి. సేవ - తిరుమల + స్పెషల్ న్యూస్ + ఆళ్వార్ శ్రీసూక్తి, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం + శ్రీనివాసగద్యం + శివపంచాక్షరి + లింగాష్టకం, 08-00 లైవ్ అధ్యయనోత్సవాలు - భక్తిచైతన్యం, 08-30 మల్లికార్జున సుప్రభాతం - చాగంటి, 09-00 ఆలయదర్శనం - గుహ్య అగస్త్యేశ్వరస్వామి ఆలయం, 09-30 శివమహాపురాణం - శ్రీసామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 శ్రీరామ రసవాహిని - సాటులూరి గోపాలకృష్ణమాచార్యులు.

భక్తి TV **ఉదయం:** 06-00 శ్రీ లలితాసహస్రం, 06-30 హనుమాన్ చాలీసా, 07-00 అర్చన, 07-30 శ్రీ కనకధారస్తోత్రం 08-00 పుణ్యక్షేత్రం, 08-30 ఆరుద్ర దర్శనం (లైవ్), 11-00 ధర్మ సందేహాలు, **సాయంత్రం:** 04-30 పుణ్యక్షేత్రం, 05-00 శ్రీ కనకధారస్తోత్రం, 05-30 హనుమాన్ చాలీసా, 06-00 శ్రీ లలితాసహస్రం, **రాత్రి:** 07-00 భక్తి విశేషాలు, 07-30 అమృత కలశం 08-00 ఆరుద్ర దర్శన మహోత్సవం 08-30 శ్రీమద్భగవద్గీత, 09-00 దుర్గాసప్తశతి 09-30 మహా భారత పాత్రలు, 10-00 ధర్మ సందేహాలు, 10-30 భక్తి విశేషాలు, 11-00 గోదామృతం.

జీ తెలుగు **ఉదయం:** 07-00 టెలిషాపింగ్, 07-30 శుభోదయం, 08-30 సినిమా: చందమామ, 11-30 వారెవా, **మధ్యాహ్నం:** 12-00 రారండోయ్ వేడుకచేద్దాం, 01-00 బతుకు జట్కా బండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కోడలు బంగారం, 03-00 సూర్యవంశం రిపీట్, 03-30 కళ్యాణ వైభోగం రిపీట్, **సాయంత్రం:** 04-00 డ్రామా జూనియర్స్ రిపీట్, 05-00 జై కృష్ణా ముకుంద మురారి, 05-30 కుంకుమభాగ్య, 06-00 పక్కింటమ్మాయి, 06-30 పున్నాగ, **రాత్రి:** 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్ద మందారం, 08-00 దట్ ఈజ్ మహాలక్ష్మి, 08-30 ఎవరే నువ్వు మోహిని 09-00 కళ్యాణ వైభోగం, 09-30 ముత్యాల ముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 నా కోడలు బంగారం (రిపీట్).

మా **ఉదయం:** 06-30 సిల్వర్ స్క్రీన్, 07-00 హరహర మహాదేవ, 08-00 రాశి ఫలాలు దినఫలం, 08-30 జానకి రాముడు, 09-00 సినిమా: పోకిరి, **మధ్యాహ్నం:** 12-00 కోడలా కోడలా కొడుకు పెళ్లామా, 12-30 చిన్నారి పెళ్లి కూతురు, 01-00 కుంకుమపువ్వు (రిపీట్), 01-30 చూపులు కలిసిన శుభవేళ, 02-00 కార్తీక దీపం, 02-30 సినిమా: లీడర్, **సాయంత్రం:** 06-00 ఉయ్యాలా జంపాలా, 06-30 అగ్నిసాక్షి, **రాత్రి:** 07-00 లక్ష్మీ కల్యాణం, 07-30 కార్తీకదీపం, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమ పువ్వు, 09-00 సుందరకాండ, 09-30 పవిత్ర బంధం, 10-00 నీలికలువలు, 10-30 స్టార్ మా పరివార్ అవార్డ్స్.

జెమిని **ఉదయం:** 06-00 టెలీషాపింగ్, 07-00 అమృతకలశం, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం (రిపీట్), 08-30 సినిమా: నేనున్నాను, 11-30 నాగిని 2 (రిపీట్), **మధ్యాహ్నం:** 12-00 నువ్వు నాకు నచ్చావ్ (రిపీట్), 12-30 చక్రవాకం, 01-00 నందిని (రిపీట్), 01-30 మొగలి రేకులు, 02-00 అమ్మ నేను ఓ అమ్మాయి, 02-30 షిరిడి సాయి, 03-00 సినిమా: శంభో శివ శంభో, 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, **రాత్రి:** 07-00 నాతిచరామి, 07-30 జై జై వినాయక, 08-00 మాతృదేవోభవ, 08-30 శనీశ్వరుని దివ్యచరిత్ర, 09-00 నందిని, 09-30 జూలకటక, 10-30 సినిమా: మిస్టర్ ఫర్‌ఫెక్ట్.

HBO **ఉదయం:** 06-00 స్నిచ్, 07-54 రాక్ ఆఫ్ ఏజెస్, 09-53 టీనేజ్ మ్యుటెంట్ నింజా టర్‌టిల్స్: ఔట్ ఆఫ్ ది షాడోస్, 11-52 300: రైజ్ ఆఫ్ యాన్ అంపైర్, **మధ్యాహ్నం:** 01-24 బ్యాట్‌మ్యాన్ వర్సెస్ సూపర్‌మ్యాన్: డాన్ ఆఫ్ జస్టిస్.

3 నుంచి ప్రధాన ఓడరేవుల క్రీడలు

విశాఖ క్రీడలు: అఖిల భారత ప్రధాన ఓడరేవుల క్రీడలు ఈ నెల 3 నుంచి 5 వరకూ నగరంలోని పోర్టు స్టేడియంలో నిర్వహించనున్నట్లు పోర్టు క్రీడాధికారి ఎం.వి.మాణిక్యాలు తెలిపారు. చదరంగం, క్యారమ్స్, టేబుల్‌టెన్నిస్ పోటీలు జరుగుతాయన్నారు. దేశంలోని అన్ని ఓడరేవుల నుంచి క్రీడాకారులు పాల్గొంటారని, పోటీలను పోర్టు ఛైర్మన్ ఎం.టి. కృష్ణబాబు ప్రారంభిస్తారని తెలిపారు.

తెరపై ఈనాడు

ప్రాజెక్ట్-జెడ్
లీలామహల్, పరమేశ్వరి పిక్చర్ పేలస్
ఒక్క క్షణం : కిన్నెర, విమాక్స్-1, శ్రీలక్ష్మీనరసింహ స్క్రీన్-2
2 కంట్రీస్ : శ్రీరామా
ఇంద్రసేన: విమాక్స్-3
ఎంసీఏ (మిడిల్ క్లాస్ అబ్బాయ్)
జగదాంబ, కామేశ్వరి, శ్రీకన్య, శ్రీలక్ష్మీనరసింహ స్క్రీన్-1, ఎస్టీబీఎల్ సినీవరల్డ్ స్క్రీన్-2
టైగర్ జిందా హై: రమాదేవి
జ్యూమంజి: వెల్కమ్ టు ది జంగిల్: శారద, శ్రీవెంకటేశ్వర
ఒక్క క్షణం: విమాక్స్-1, శ్రీలక్ష్మీనరసింహ స్క్రీన్-2
హలో: జోతి, సంగం, మెలోడి, ఊర్వశి, ఎస్టీబీఎల్ సినీవరల్డ్ స్క్రీన్-3
సప్తగిరి ఎల్ఎల్‌బీ: వెంకటేశ్వర
జవాన్ : విమాక్స్-2,
రాజాది గ్రేట్ : శ్రీకాంతి
నీ ప్రేమే నా ప్రాణం : గోకుల్

చికెన్ ధరలు

బ్రాయిలర్ (బ్యాగ్) లైవ్: 98; డ్రెస్డ్: 166; స్కిన్‌లెస్: 176. వెన్‌కాబ్: ఫారం గేటు ధర: 89; లైవ్: 104; డ్రెస్డ్: 143; స్కిన్‌లెస్: 168. (కిలోకి – రూపాయలలో)

విశాఖ ఉక్కుకు ఉజ్వల భవిష్యత్తు

ఉక్కు సీఎండీ పి.మధుసూదన్

ఉక్కునగరం, న్యూస్‌టుడే: విశాఖ ఉక్కు కర్మాగారానికి ఉజ్వల భవిష్యత్తు ఉందని ఉక్కు సీఎండీ పి.మధుసూదన్ అన్నారు. నూతన సంవత్సరం-2018 సందర్భంగా ఉక్కునగరం క్లబ్‌లో సీనియర్ ఉద్యోగులు, అధికారులు, కార్మిక సంఘాల నాయకులనుద్దేశించి ఆయన మాట్లాడుతూ 2017 ఏప్రిల్ - డిసెంబర్ మధ్య అత్యంత క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొన్నా.. కర్మాగారం అన్ని రంగాల్లోనూ గణనీయమైన పనితీరు కనబరిచిందని చెప్పారు. 2017లో విస్తరణ, ఆధునికీకరణ ద్వారా ఉత్పత్తి సామర్థ్యం 7.3 మిలియన్ టన్నులకు చేరుకుందన్నారు. డిసెంబర్‌లో విశాఖ ఉక్కు స్థూల మార్జిన్‌ను సాధించిందని తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరం చివరి త్రైమాసికంలో అత్యుత్తమ ప్రదర్శన కనబరుస్తుందని స్పష్టం చేశారు. నవంబరు, డిసెంబరులో అమ్మకాలు 1 మిలియన్ టన్నులకు చేరుకున్నాయంటూ మార్కెటింగ్ విభాగాన్ని అభినందించారు. కర్మాగారం క్లిష్ట పరిస్థితుల్లో ఉన్నా.. ఉద్యోగులు బృంద స్ఫూర్తితో పనిచేస్తూ తోడ్పాటునందిస్తున్నారని ప్రశంసించారు. లేబర్ ఉత్పాదకతలో 16 శాతం వృద్ధి నమోదైందని వివరించారు. కార్యక్రమంలో ఉక్కు డైరెక్టర్లు పి.సి.మహాపాత్ర, పి.రాయ్‌చౌదరి, కె.సి.దాస్, వి.వి.వేణుగోపాలరావు, పి.కె.రత్, ఈడీలు, హెచ్‌ఓడీలు, కార్మిక సంఘాలు, ఎస్సీ,ఎస్టీ, సీ, విప్స్ తదితర సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.



ఉక్కు అధికారులు, కార్మిక సంఘాలనుద్దేశించి మాట్లాడుతున్న ఉక్కు సీఎండీ పి.మధుసూదన్

సబ్బం హరి స్వగృహంలో వేడుకలు

గురుద్వారా, న్యూస్‌టుడే : సీతమ్మధార నార్త్‌ఎక్స్‌టెన్సన్ దరి మాజీ ఎంపీ సబ్బం హరి స్వగృహంలో నూతన సంవత్సరం వేడుకలు సోమవారం ఉదయం ఘనంగా జరిగాయి. అభిమానులు, పలు సంఘాల నాయకులు ఏర్పాటుచేసిన కేక్‌ను ఆయన కోసి తినిపించారు. మాజీ కార్పొరేటర్లు, జీవీఎంసీ, బీఎస్ఎన్ఎల్ సంఘాల నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున ఆయనకు పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో పల్లా సత్యనారాయణ, చింతపల్లి పోతురాజు, బులుసు జగదీశ్, నీలి రవి, జీవీవీఎస్ కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.



సబ్బంహరికి శుభాకాంక్షలు తెలుపుతున్న అభిమానులు, పలు సంఘాల నాయకులు




నూతన సంవత్సర వేడుకల్లో స్వాతి సంస్థ అధినేత కృష్ణారెడ్డి, తదితరులు

'స్వాతి' కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు

గురుద్వారా, న్యూస్‌టుడే : బాలయ్యశాస్త్రి లేఅవుట్‌లోని స్వాతి ప్రమోటర్స్‌లో నూతన సంవత్సరం వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. సంస్థ సిబ్బంది నడుమ అధినేత మేడపాటి కృష్ణారెడ్డి కేక్ కోసి సిబ్బందికి పంచారు. అందరికీ కొత్త సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఎండీ రమేశ్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

తిరుమలదర్శిని



వసతి: రూ. 500: ఫిబ్రవరి 26 నుంచి 28 వరకు ఖాళీలున్నాయి. రూ.100: ఫిబ్రవరి 26 నుంచి 28 వరకు ఖాళీలున్నాయి, శ్రీనివాసం (రూ.200): ఫిబ్రవరి 26 నుంచి 28 వరకు ఖాళీలున్నాయి, దర్శనం: రూ.300 (శీఘ్రదర్శనం): ఫిబ్రవరి 1 నుంచి 28 వరకు ఖాళీలున్నాయి. **నోట్:** దర్శన, వసతి వివరాలు : .జనవరి 5 నుంచి 31 వరకు గల సమాచారం మాత్రమే. **కల్యాణ మండపం:** తితిదే కల్యాణ మండపం జనవరి 15 నుంచి 30 వరకు ఖాళీలున్నాయి. ప్రతీ మంగళవారం సెలవు

నగరంలో ఈనాడు

★ **ఉదయం 10.30 గంటలకు** ఏయూ టీఎల్ఎన్ ప్రాంగణంలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో యూత్ ఫెస్టివల్. ★ 11 గంటలకు పౌర గ్రంథాలయంలో జన జాగరణ సమితి ఆధ్వర్యంలో జిల్లాస్థాయి బాడీ బిల్డింగ్ కరపత్రాల ఆవిష్కరణ ★ మధ్యాహ్నం 12 గంటలకు ఆర్‌కె బీచ్‌లో ఉన్న పామ్‌బీచ్‌లో స్టీల్‌ప్లాంట్ విభాగం ఆధ్వర్యంలో సమావేశం

గుడ్ల ధరలు

ఈ క్రింది తేదీలకు NECC వైజాగ్ జోన్ వారు ప్రకటించిన గుడ్ల ధరలు
(100 గుడ్ల ధర)

తేదీ	విశాఖపట్నం	విజయనగరం & శ్రీకాకుళం
31-12-2017	360/-	364/-
01-01-2018	370/-	374/-
02-01-2018	380/-	384/-

- జోనల్ ఛైర్మన్, NECC, వైజాగ్ జోన్



ఎంవీపీకాలనీ సెక్టారు-6లో వల్లీ, దేవసేన సమేత సుబ్రహ్మణ్యస్వామి..



లాసెన్స్‌బేకాలనీ షిర్డి సాయిబాబా ఆలయంలో పూజలు



కన్యకాపరమేశ్వరికి కుంకుమార్చన



ఆశీల్‌మెట్ట సంపత్ వినాయగర్ ఆలయంలో..

ఆనందం అర్ణవమై..
కొత్త కాంతులు విరిసె..

కొత్త సంవత్సరంలో అడుగుపెట్టిన వేళ.. విశాఖ సందర్శకులతో కళకళలాడింది. ఉదయం నుంచే నగరంలోని ఆలయాలు కిటకిటలాడాయి. మధ్యాహ్నం వరకు ఆలయాల వద్ద భక్తులు బారులు తీరారు. యువతీ, యువకులు పోటెత్తడంతో తీరం జనసంద్రమైంది. విశాఖ ప్రజలే కాదు.. దూర ప్రాంతాల నుంచి వచ్చిన వారు ఇక్కడే కొత్త సంవత్సరానికి స్వాగతం పలికారు. రకరకాల ఆటలతో తీరాన్ని మైదానంగా మార్చేశారు. ఇసుకలో పిచ్చుక గూళ్లు కట్టడం, గుర్రపు స్వారీ చేస్తూ పర్యాటకులు ఆనంద సాగరంలో మునిగి తేలారు. నూతన ఏడాదిని సరికొత్త ఉత్సాహంతో ప్రారంభించారు.



బంగారు కిరీటంతో దర్శనమిచ్చిన గోదాదేవి



ఉక్కునగరం ఆంధ్ర కేసరి కళాక్షేత్రంలో సాంస్కృతిక ప్రదర్శన



ఎంవీపీకాలనీ సెక్టారు-6లోని వేంకటేశ్వరస్వామి, ప్రసన్న ఆంజనేయస్వామి ఆలయంలో ఫలాలతో అలంకరణ





రెక్కలు తొడిగి..రెపరెపలాడి.. పారాగ్లైడింగ్‌లో నిమగ్నమైన సందర్శకులు



రాళ్లల్లో..ఇసుకల్లో.. సేదతీరుతూ..

కొత్త ఏడాది మొదటి రోజు ఆకాశంలో విహరిస్తే ఎలా ఉంటుంది.. ఆ ఆనందమే వేరు.. అలాంటి విహారం కోసం బీచ్‌రోడ్డులో పారా గ్లైడింగ్‌ను ఏర్పాటు చేశారు. పర్యాటకులను గ్లైడర్‌లో సముద్రంపై 200మీ నుంచి 400మీ ఎత్తు వరకు తీసుకెళ్లడంతో వారి ఆనందానికి అవధుల్లేకుండా పోయింది.



ఉక్కునగరంలో నృత్య హేల

చిత్రాలు: గోపి, నాయుడు, ఈనాడు





ఫ్రెండ్..చేయి విడవకు సుమా..



సంబరాల వేళ ఓ సెల్ఫీ

కొత్త ఏడాదికి ఆహ్వానం పలుకుతూ అర్ధరాత్రి బీచ్ రోడ్డులో, నక్షత్రాల హోటళ్లలో నగర వాసులు పెద్ద ఎత్తున సంబరాలు జరుపుకున్నారు. చిన్నాపెద్దా తేడా లేకుండా పరస్పర శుభాకాంక్షలు తెలుపుకున్నారు. వినసొంపైన గీతాలకు నృత్యాలు చేస్తూ ఉర్రూతలూగారు..



ఇసుకతో బాలల పిచ్చుక గూళ్లు





చిన్ననాటి జ్ఞాపకాలు.. చిగురించే మందారాలు

నూతన కార్యవర్గ సభ్యుల ఎంపిక

రుషికొండ(సాగర్‌నగర్)న్యూస్‌టుడే: పెదరుషికొండ గ్రామాభివృద్ధి కమిటీ నూతన కార్యవర్గ సభ్యుల ఎంపిక ప్రక్రియ సోమవారం జరిగింది. అధ్యక్ష, గౌరవ అధ్యక్ష, ఉపాధ్యక్షులుగా ఎరుపల్లి లక్ష్మణ్, అక్కరబోయిన రాంబాబు, ముగడ చంటి, కోశాధికారిగా బర్ల శ్రీను, పలువురు సభ్యులు ఎంపికయ్యారు.

75 మంది వాహనచోదకులకు కౌన్సెలింగ్

మధురవడ, న్యూస్‌టుడే: నూతన సంవత్సరం సంబరాల్లో భాగంగా ప్రమాదాలు జరగకుండా పోలీసులు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. మద్యం తాగి వాహనాలు నడిపై వారిని అదుపులోకి తీసుకున్నారు. మధురవాడ ట్రాఫిక్ ఏసీపీ కార్యాలయ పరిధిలో ఆదివారం రాత్రి మద్యం తాగి వాహనాలు నడిపి 75 మంది పట్టుపడినట్లు ఏసీపీ కృష్ణవర్మ తెలిపారు. వారికి కౌన్సెలింగ్ నిర్వహించినట్లు పేర్కొన్నారు.

విద్యార్థులకు రాతపుస్తకాల పంపిణీ

తగరపువలస, న్యూస్‌టుడే : తగరపువలస ప్రధానరోడ్డులోని ఆంధ్రాబాప్టిస్ట్ చర్చిలో వివిధ పాఠశాలలకు చెందిన 200 మంది విద్యార్థులకు స్థానిక పీఏసీఎస్ మాజీ అధ్యక్షులు, తెదేపా నేత జీరు ఆదిబాబురెడ్డి రాతపుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లను సోమవారం పంపిణీ చేశారు. చర్చి అధ్యక్షులు జాన్ ప్రకాశ్, ఉపాధ్యక్షులు జోసెఫ్‌జేమ్స్, పాస్టరు శాఖా జయ కుమార్ పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

మధురవాడ, న్యూస్‌టుడే: మధురవాడ విశ్వకర్మ భగవాన్ కార్పెంటర్ కళాకారుల సంక్షేమ సేవా సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన క్యాలెండర్‌ను స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్రమంత్రి గంటా శ్రీనివాసరావు నివాసంలో సోమవారం ఆవిష్కరించినట్లు సంఘం అధ్యక్షుడు గిడిజాల పార్వతీశం తెలిపారు. కార్యక్రమంలో కార్యదర్శి శ్రీమంతుల వీరాచారి, కోశాధికారి మండా రమేష్, రంగ, కృష్ణచారి తదితరులు పాల్గొన్నారు.

శ్రీమహాలక్ష్మీ అలంకరణలో శ్రీనివాసుడు

అడివివరం, న్యూస్‌టుడే: ధనుర్మాస ఉత్సవాలను పురస్కరించుకుని సింహాచలం దేవస్థానం ఉప దేవాలయం శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో శ్రీనివాసుడు సోమవారం



శ్రీమహాలక్ష్మీ అలంకరణలో భక్తులకు దివ్య దర్శనం ప్రసాదించారు. ఆలయ అర్చకులు వేకువజామున సుప్రభాత సేవ, ఆరాధన, సేవా కాలం నిర్వహించారు. తిరుప్పావై పాశురాలను పారాయణం చేసి విన్నవించారు. నూతన సంవత్సరం సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు స్వామిని దర్శించుకున్నారు.

రూ. 5 లక్షలతో సిమెంటు కాలువ నిర్మాణం

కృష్ణాకాలనీ (భీమునిపట్నం), న్యూస్‌టుడే : భీమిలి శివారు ప్రాంతమైన కృష్ణాకాలనీలో మురుగునీటి పారుదల కోసం రూ.5 లక్షలతో సిమెంటు కాల్వలను నిర్మించారు. ఇటీవల కాలంలో భీమిలి నుంచి గొల్లలపాలెం మధ్య పేదల కోసం కృష్ణాకాలనీ పేరిట ఇళ్లను నిర్మించారు. ఇక్కడ 167 మంది కుటుంబాలు జీవిస్తున్నాయి. కొత్తగా ఏర్పడిన లేఅవుట్ కావడంతో వసతులు అంతంత మాత్రంగా ఉన్నాయి. ఇళ్ల నుంచి ప్రవహించే మురుగునీరు వెళ్లేందుకు కాల్వల్లేక పోవడంతో ఇళ్ల ముంగిట గోతులు తవ్వుకుని అందులోకి నీరువెళ్లే ఏర్పాట్లు చేసుకున్నారు. ఈ సమస్యలను పరిష్కరించేందుకు ఇటీవల జీవీఎంసీ రూ.5 లక్షలు కేటాయించింది. ఈ నిధులతో ఇళ్ల పక్క నుంచి మురుగునీటి కాల్వలు నిర్మించారు. సిమెంటు రోడ్లని సైతం నిర్మించడంతో కృష్ణాకాలనీ సమస్యలు దాదాపు పరిష్కారం అయ్యేందుకు అవకాశం ఏర్పడింది. త్వరలోనే ఇతర త్రా వసతులు సైతం కల్పించేందుకు ప్రాధాన్యం ఇస్తామని ప్రజాపనులు సహాయ ఇంజినీర్ వి. స్నేహ తెలిపారు.



భీమిలి కృష్ణాకాలనీలో నిర్మించిన సిమెంటు కాల్వ

కొత్త సంవత్సర వేళ.. సంబరాల హేల

ఆనందపురం, న్యూస్‌టుడే : వేములవలస గ్రామంలో భీమిలి వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ కోరాడ నాగభూషణరావు నివాసంలో నాయకులు, కార్యకర్తలు, అభిమానుల మధ్య నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు.

★ మంత్రి గంటా శ్రీనివాసరావు నివాసంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ డైరెక్టర్ బంటుబిల్లి మణిశంకర్‌నాయుడు, మండల తెదేపా అధ్యక్షుడు కోరాడ నాగభూషణ రావు, యర్రా రాము, కాకర వెంకట రమణ తదితరులు మంత్రికి శుభాకాంక్షలు తెలిపారు.



మంత్రి గంటా శ్రీనివాసరావుకి శుభాకాంక్షలను తెలుపుతున్న తెదేపా నాయకులు



భీమిలి తహసీల్దారు కార్యాలయంలో వేడుకలు

తగరపువలస/గ్రామీణభీమిలి, న్యూస్‌టుడే: పట్టణ తెదేపా అధ్యక్షులు కొప్పల రమేశ్, మాజీ మున్సిపల్ ఛైర్మన్ కొప్పల ప్రభావతి ఆధ్వర్యంలో కేక్‌ను కత్తిరించి మాజీ కౌన్సిలరు అర్జి శంకరరావు ముద్రించిన నూతన సంవత్సర క్యాలండర్లను ఆవిష్కరించారు. వలందపేటలో భీమిలి నియోజకవర్గ వైకాపా సమన్వయకర్త అక్కరమాని విజయ నిర్మల, పట్టణ అధ్యక్షులు అక్కరమాని వెంకటరావుల ఇంటివద్ద జరిగిన వేడుకలకు నియోజకవర్గం నేతలు, కార్యకర్తలు విచ్చేశారు. అక్కరమాని దంపతులు కేక్‌ను కత్తిరించి శుభాకాంక్షలు తెలిపారు.

★ భీమిలి మండల మాజీ వైస్ ఎంపీపీ పాసి నర్సింగరావు ముద్రించిన క్యాలండరును మంత్రి గంటా శ్రీనివాసరావు భీమిలిలో సోమవారం ఆవిష్కరించారు. తహసీల్దారు పీవీఎల్ఎన్ గంగాధరరావు, వీఆర్వోలతో కలిసి కేక్‌ను కత్తిరించారు. బీచ్‌రోడ్డులోని కాపులుప్పాడ, సోమన్నపాలెంలో సర్పంచి నారు సంతోషిఎల్లాజీ ఆర్థికసాయంతో 100 మంది ఆటోడ్రైవర్లకు ఏకరూపదుస్తులను అందించారు. అన్నవరం, దాకమర్రి, మంగమారిపేట, కె.నగరపాలెం, చేపలుప్పాడ, తాళ్లవలస, చిప్పాడ, తాటితూరు ప్రాంతాల్లో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా జరిపారు.



కలెక్టర్ ప్రవీణ్‌కుమార్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న రిజిస్ట్రార్ ఎం.పోతరాజు

సాగర్‌నగర్, న్యూస్‌టుడే: నూతన సంవత్సరం సందర్భంగా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ సీపీ, జేసీ, వుడా వీసీ, పలువురు ఉన్నతాధికారులను గీతం డీమ్డ్ వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య ఎం. పోతరాజు కలిసి శభాకాంక్షలు తెలిపారు.

జీవీఎంసీ ఆరో వార్డులో .... సాగర్‌నగర్, న్యూస్‌టుడే: సాగర్‌నగర్‌లోని తెదేపా కార్యాలయంలో నూతన సంవత్సరం సందర్భంగా జీవీఎంసీ ఆరో వార్డు తెదేపా అధ్యక్షుడు సీహెచ్.గోపి కేక్ కట్ చేశారు మంత్రి గంటాశ్రీనివాసరావు, ఎంపీలు కె.హరిబాబు, ఎం.శ్రీనివాసరావు తదితర ప్రజాప్రతినిధులను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. బి.దొరబాబు, రేళ్ల విద్యాసాగర్ తదితర తెదేపా నేతలు వృద్ధులు, చిన్నారులకు పండ్లు, మిఠాయిలు పంచిపెట్టారు. ★ తాటిచెట్లపాలెంలో ఎండాడ గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షుడు యు.చిన్నగోపి, సీహెచ్.సన్యాసిరావు, అలాగే ముసలయ్యపాలెం గ్రామాభివృద్ధి కమిటీ ఛైర్మన్ పంచదార్ల గోపి, కోనగోపి, రాజేష్ అగర్వాల్ తదితర ప్రతినిధుల ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు.



కేక్‌ను కత్తిరిస్తున్న వైకాపా సమన్వయకర్త విజయనిర్మల

★ పెదరుషికొండ ప్రాంతానికి చెందిన అక్కరబోయిన రాంబాబు తదితర తెదేపా నేతలు తూర్పు ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబును కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

పద్మనాభం, న్యూస్‌టుడే : పద్మనాభం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కాళ్ల పద్మ కేకు కోసి నూతన సంవత్సరం వేడుకలు నిర్వహించారు. జడ్పీటీసి సభ్యుడు కె. దామోదరరావులకు పుష్పగుచ్ఛాలు అందజేసి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు.

★ పాండ్రంగి గ్రామంలోని మాజీ ఎమ్మెల్యే ఆర్.ఎస్.డి. పి.ఎ.ఎన్.రాజుకు పలువురు ప్రముఖులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. మండల తెదేపా అధ్యక్షుడు కె.నగేష్‌కుమార్, భీమిలి మాజీ ఎంపీపీ గాడు వెంకటప్పడు తదితరులు పాల్గొన్నారు.

అంతా శుభప్రదం కావాలని ఆశిస్తూ...

కొమ్మాది, న్యూస్‌టుడే: కొత్త సంవత్సరానికి మధురవాడ వాసులు ఘనంగా స్వాగతం పలికారు. 2017లో చోటు చేసుకున్న తీపి, చేదు జ్ఞాపకాలను గుర్తుచేసుకుని. . నూతన ఏడాదిలో అంతా శుభప్రదం కావాలని ఆశిస్తూ శుభాకాంక్షలు చెప్పుకొన్నారు.

★ చంద్రంపాలెం ఉన్నత పాఠశాలలో చదువుకుని ఉన్నత స్థానంలో ఉన్న 1999-2000 బ్యాచ్ పూర్వవిద్యార్థులంతా పాఠశాలలో కలుసుకుని కేకును కోసి అభినందనలు తెలియజేసుకున్నారు.

★ బక్కన్నపాలెం ఏపీఎస్పీ 16వ బెటాలియన్‌లో ముఖ్యఅతిథిగా కమాండెంట్ ఎం.చక్రధర్‌రావు, సతీమణి ఎం.సుశీలలు పాల్గొని నూతన సంవత్సరాన్ని ఆహ్వానిస్తూ సంబరాలు చేశారు. బెటాలియన్ సిబ్బంది ప్రదర్శించిన నృత్యాలు, నాటికలు అలరించాయి. కార్యక్రమంలో ఇన్‌ఛార్జి కమాండెంట్ సీహెచ్.వి.ఎస్.పద్మనాభరాజు, సహాయ కమాండెంట్ జి.అమృతరావు, డీఎస్పీ రఘువీరరెడ్డి, ఆర్ఐ ఎస్.మన్మథరావు, డి.రాజు పాల్గొన్నారు.



ఏపీఏస్పీ 16వ బెటాలియన్‌లో కేకును కోస్తున్న కమాండెంట్ చక్రధర్‌రావు తదితరులు

ఎన్టీఆర్ హెల్త్ వర్సిటీ మహిళా టెన్నిస్ జట్టు ఎంపిక

సాగర్‌నగర్, న్యూస్‌టుడే: విశాఖలో ఈ నెల 2వ తేదీ నుంచి జరగనున్న దక్షిణ మండల అంతర్ వర్సిటీల మహిళా టెన్నిస్ పోటీల్లో పాల్గొనే ఎన్టీఆర్ హెల్త్ సైన్సెస్ జట్టును ఎంపిక చేసినట్లు గీతం దంత వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.గంగాధరప్రసాద్, క్రీడావిభాగ కార్యదర్శి కె.రామకృష్ణారావు సోమవారం తెలిపారు. జట్టు కెప్టెన్‌గా ఐ.శ్వేత, సభ్యులుగా ఎం.సత్య తదితర ముగ్గురు విద్యార్థినులను ఎంపిక చేశామన్నారు. శిక్షకుడిగా ఆంధ్ర వైద్య కళాశాల వ్యాయామ విద్యా విభాగం డైరెక్టర్ ఎం.ఎస్.ఎన్.పాత్రుడు వ్యవహరించనున్నారన్నారు. ప్రారంభ పోటీల్లో ఏపీజే ఏకే టెక్ వర్సిటీ(త్రివేంద్రం) జట్టుతో తలపడతారని పేర్కొన్నారు.



ఎంపికైన జట్టు సభ్యులతో ప్రిన్సిపల్ గంగాధరప్రసాద్

గీతం మహిళా టెన్నిస్ జట్టు సభ్యుల ఎంపిక

సాగర్‌నగర్, న్యూస్‌టుడే: విశాఖలో ఈ నెల 2వతేదీ నుంచి జరగనున్న దక్షిణ మండల అంతర విశ్వవిద్యాలయాల మహిళా టెన్నిస్ పోటీల్లో పాల్గొనే గీతం జట్టును ఎంపిక చేసినట్లు గీతం క్రీడా విభాగ కార్యదర్శి కె.రామకృష్ణారావు సోమవారం తెలిపారు. జట్టు కెప్టెన్‌గా ఎస్.రవీనారెడ్డి, సభ్యులుగా టి.ప్రజ్ఞ, ఎ.సాయిరాశి, ఎం.అలేఖ్య వ్యవహరిస్తారన్నారు. ప్రారంభ పోటీల్లో గీతం జట్టు కర్ణాటక న్యాయకళాశాల జట్టుతో తలపడనుందన్నారు.



ఎంపికైన జట్టు సభ్యులతో గీతం క్రీడా విభాగం కార్యదర్శి కె.రామకృష్ణారావు

భీమిలి

ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే : ఏయూ ఇంజినీరింగ్ కళాశాల క్రీడా మైదానంలో జరుగుతున్న డ్వాక్రా బజారుకు పెద్దఎత్తున సందర్శకులు తరలివస్తున్నారు. ఈ సందర్భంగా ప్రతి రోజూ సాయంత్రం వేళ సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతున్నాయి. ఆంగ్ల నూతన సంవత్సరం సందర్భంగా సోమవారం రాత్రి వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. వీటిని పెద్దఎత్తున స్థానికులు వీక్షించారు.

ఇలాగైతే ఎలా?

మధురవాడలో ఎక్కడ చూసినా అపరిశుభ్ర పరిస్థితులు కన్పిస్తున్నాయి. చెత్తరహిత మధురవాడగా మార్చి స్వచ్ఛభారత్ సాకారం దిశగా వెళ్లాలన్న లక్ష్యానికి పారిశుద్ధ్య సిబ్బంది తూట్లు పొడుస్తున్నారు. ఇంటింటి చెత్త సేకరణ చేపట్టకపోవడంతో ప్రజలంతా ఇళ్లల్లోని వ్యర్థాలను కుండీల వద్ద పారేస్తున్నారు. ఆ చెత్తను తరలించకపోవడంతో వీధుల్లో ఉన్న చెత్తకుండీలు అన్నీ నిండిపోయి అపరిశుభ్రత నెలకొంటోంది. కనీసం అధికారులు స్పందించి చెత్తకుండీల్లో ఉన్న వ్యర్థాలను తరలించాలని పలువురు కోరుతున్నారు.

– న్యూస్‌టుడే, కొమ్మాది



చెత్తకుండీలు నిండిన తరలించని వైనం



మధురవాడలో చెత్తకుండీ వద్ద పరిస్థితి

మార్కెట్ కమిటీ అభివృద్ధికి 7 కోట్లు



ఎ.ఎం.సి ఛైర్మన్ నాగభూషణరావు

పద్మనాభం, న్యూస్‌టుడే : భీమునిపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ పరిధిలో మార్కెట్ యార్డుల అభివృద్ధికి ఏడు కోట్ల రూపాయలతో ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు మార్కెట్ కమిటీ ఛైర్మన్ కోరాడ నాగభూషణరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఆనందపురం, పద్మనాభం, భీమునిపట్నం మండలాల పరిధిలోని మార్కెట్ యార్డు గోడౌన్లను అభివృద్ధి చేసి రైతులకు అందుబాటులోకి తీసుకురానున్నట్లు పేర్కొన్నారు. మంత్రి గంటా శ్రీనివాసరావు సహకారంతో మరిన్ని అభివృద్ధి పనులకు ప్రణాళికలు సిద్ధం చేసి భీమిలి మార్కెట్ కమిటీని దశల వారీగా అభివృద్ధి చేయనున్నట్లు నాగభూషణరావు పేర్కొన్నారు.

నేటి నుంచి సామాజిక తనిఖీలు

చిప్పాడ(గ్రామీణభీమిలి) న్యూస్‌టుడే : భీమిలి గ్రామాల్లో సోమవారం నుంచి ఈనెల పదో తేదీ వరకూ సామాజిక తనిఖీలు నిర్వహించనున్నట్లు రాష్ట్ర రిసోర్స్ పర్సన్ గోవిందు తెలిపారు. భీమిలి మండల కార్యాలయంలో సోమవారం నిర్వహించిన గ్రామస్థాయి సామాజిక ఆడిటర్ల శిక్షణా కార్యక్రమంలో మాట్లాడారు. 2016 సెప్టెంబరు నుంచి 2017 అక్టోబరు వరకూ భీమిలి మండలంలో జరిగిన రూ.5.24 కోట్ల ఉపాధి పనులు, పంపిణీ చేసిన సామాజిక భద్రతా పింఛన్లు, ఐకేపీ ఉపకార వేతనాలు సక్రమంగా అందాయా లేదో తనిఖీ చేస్తామన్నారు. ఈనెల పదో తేదీన ప్రజావేదిక ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్పీలు జయప్రకాశ్, ప్రదీప్, శ్యాం, ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.



వీఎస్ఏలకు శిక్షణను ఇస్తున్న దృశ్యం

తైక్వాండో క్రీడాకారులకు అభినందనలు



క్రీడాకారులను అభినందిస్తున్న అతిథులు

కొమ్మాది, న్యూస్‌టుడే: గత ఏడాది ఆనంద్ తైక్వాండో క్లబ్ నుంచి జాతీయస్థాయిలో 10 మంది, రాష్ట్ర స్థాయిలో 25మంది, జిల్లాలో 35మంది ప్రతిభ కనబిచారని క్లబ్ వ్యవస్థాపకులు బి.ఆనందరావు తెలిపారు. మధురవాడ శిల్పారామం (జాతర) ప్రాంగణంలో సోమవారం క్లబ్ క్రీడాకారుల విజేతల అభినందన కార్యక్రమం నిర్వహించగా ముఖ్య అతిథులుగా 5వ వార్డు తెదేపా అధ్యక్షుడు పిళ్లా నరసింగరావు, వైజా యోగా శిక్షకుడు మణి, సీఐలు వై.ఈశ్వరరావు, లక్ష్మణరావు పాల్గొని క్రీడాకారులకు ప్రశంసాపత్రాలు అందించారు. అనంతరం కేకును కోసి శుభాకాంక్షలు తెలిపారు.

శిక్షణా తరగతులకు హాజరు కావాలి

పద్మనాభం, న్యూస్‌టుడే : ఆంధ్రప్రదేశ్ ఎం.ఆర్.పి.ఎస్ ఆధ్వర్యంలో ఈనెల 6, 7 తేదీల్లో నల్గొండ జిల్లా నాగార్జున సాగర్ వద్ద నిర్వహించనున్న శిక్షణా తరగతులకు ఆసక్తిగలవారు హాజరుకావాలని ఎం.ఆర్.పి.ఎస్. ఉత్తరాంధ్ర కన్వీనర్ దేవరపల్లి గణేష్ మాదిగ అన్నారు. శిక్షణా తరగతుల గోడ పత్రికలను స్థానిక జిల్లా పరిషత్ అతిథిగృహం ఆవరణలో సోమవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో కె.దేముడు, ఎం.ఆర్.పి.ఎస్ ప్రతినిధులు ఎస్.పరదేశినాయుడు, జి.అప్పలనారాయణ, ఎస్.అప్పారావు తదితరులు పాల్గొన్నారు.



గోడపత్రికలు ఆవిష్కరిస్తున్న దృశ్యం

లక్ష్మీపురంలో పూరిల్లు దగ్ధం

లక్ష్మీపురం (గ్రామీణభీమిలి), న్యూస్‌టుడే : లక్ష్మీపురంలో ప్రమాదవశాత్తు జరిగిన అగ్నిప్రమాదంలో కాళ్ల సన్యాసికి చెందిన పూరిల్లు దగ్ధమైంది. కట్టెల పొయ్యిపై వంట చేసి పూర్తిగా ఆర్పకపోవడంతో గాలికి నిప్పులు ఇంటిపై పడి ఈ ప్రమాదం జరిగింది. భార్యాభర్తలు కూలిపనులకు, ఇద్దరు ఆడపిల్లలు పాఠశాలకు వెళ్లిపోవడంతో ఇల్లంతా కాలిపోయింది. ఇంట్లోని 14 బస్తాల ధాన్యం, రూ.15వేల నగదు అగ్నికి ఆహుతయ్యింది. చిట్టివలస అగ్నిమాపకకేంద్రం సిబ్బంది వచ్చి మంటలను పూర్తిగా అదుపుచేశారు.



దగ్ధమవుతున్న పూరిల్లు

గుర్తింపు కార్డుల పంపిణీ

అడివివరం, న్యూస్‌టుడే: శ్రీలక్ష్మీ నరసింహ భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సోమవారం కార్మికులకు గుర్తింపు కార్డులు అందజేశారు. సిటూ 72వ వార్డు అధ్యక్షుడు ముద్దాడ వరప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సిటు గోపాలపట్నం జోన్ అధ్యక్షుడు డి.అప్పలనాయుడు పాల్గొని 130 మంది కార్మికులకు గుర్తింపు కార్డులు పంపిణీ చేశారు. సిటూ నాయకుడు పి.సత్యనారాయణ, కార్మిక సంఘం అధ్యక్షుడు ఎం.రాముునాయుడు, పి.నారాయణ స్వామి, తదితరులు పాల్గొన్నారు.



భవన నిర్మాణ కార్మికులకు గుర్తింపు కార్డులు అందిస్తున్న దృశ్యం

కార్పెంటర్ల సంక్షేమంపై చిన్నచూపు

తగరపువలస, న్యూస్‌టుడే: శ్రీ విశ్వకర్మ కార్పెంటర్ల సంక్షేమ సేవాసంఘం విస్తృతస్థాయి సమావేశం తగరపువలసలో సోమవారం జరిగింది. అధ్యక్షులు జగ్గుపల్లి వెంకటరమణ మాట్లాడుతూ సంఘటితంగా సమస్యలను పరిష్కరించుకునేందుకు పదేళ్ల క్రితం సంఘాన్ని స్థాపించుకున్నామన్నారు. అప్పట్నుంచి సంఘం భవనం నిర్మాణానికి స్థలం కేటాయించాలని ఎన్నిసార్లు విన్నవించినా అధికారులు పట్టించుకోవట్లేదన్నారు. వృత్తిరీత్యా తాము ఎన్నో కష్టనష్టాలకు గురవుతున్నా ప్రభుత్వం నుంచి ఎలాంటి సంక్షేమ ఫలాలు అందడం లేదని ఆవేదన వ్యక్తంచేశారు. ఈ సమావేశంలో సంఘం ఉపాధ్యక్షులు గిడిజాల రమేష్, కోశాధికారులు కలిమెల్ల శ్రీను, బందరు శ్రీను, సహాయ కార్యదర్శి తమ్మిన అప్పారావు, కనిమెల్ల రాము, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కార్పెంటర్ల సంఘం అధ్యక్షులు వెంకటరమణ

నేటి నుంచి జన్మభూమి - మావూరు

పద్మనాభం, న్యూస్‌టుడే : జన్మభూమి మావూరు కార్యక్రమాన్ని ఉపాధ్యాయులంతా జయప్రదం చేయాలని మండల విద్యాశాఖాధికారి ఎస్.సూరిబాబు అన్నారు. మండల విద్యావనరుల కేంద్రంలో మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులతో సోమవారం మధ్యాహ్నం సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు వి.శంకరరావు, ఎం.సన్యాశిరావు తదితరులు పాల్గొన్నారు.

ఆనందపురం, న్యూస్‌టుడే : మంగళవారం నుంచి జన్మభూమి మావూరు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మండలాభివృద్ధి అధికారిని బి.అరుణశ్రీ సోమవారం వెల్లడించారు. మండలంలోని అధికారులంతా రెండు బృందాలుగా కార్యక్రమాల్లో పాల్గొంటారన్నారు. ప్రజల నుంచి వినతులను స్వీకరించడంతో పాటు ఇప్పటికే మీకోసం వైబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకున్నవారిలో అర్హులను గుర్తించి వారికి రేషన్‌కార్డులు, పింఛన్లు అందించడం జరుగుతుందన్నారు. తహసీల్దార్ ఆధ్వర్యంలో ఒక బృందం పనిచేస్తోందన్నారు.

★ మంగళవారం ఉదయం 10 గంటల నుంచి 4 గంటల వరకు జోని, పెద్దిపాలెం, ముకుందపురం పంచాయతీల్లో మొదటి జన్మభూమి మావూరు కార్యక్రమాలు ఉంటాయని ఎంపీడీవో బి.అరుణశ్రీ వెల్లడించారు.



ఉపాధ్యాయులనుద్దేశించి మాట్లాడుతున్న ఎం.ఇ.వో.

నేడు మారికవలసలో..

కొమ్మాది, న్యూస్‌టుడే: జీవీఎంసీ జోన్-1లో 5వ వార్డుకు సంబంధించి మంగళవారం మారికవలస కల్యాణమండపం వద్ద 'జన్మభూమి' కార్యక్రమాన్ని 9 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకూ నిర్వహిస్తున్నామని జెడ్సీ పిఎం.సత్యవేణి తెలిపారు. జన్మభూమి నిర్వహణపై జోనల్‌కార్యాలయంలో సాధికార మిత్ర సభ్యులతో చర్చించారు. 4వ వార్డులో ఈ నెల 4న పీఎంపాలెం రామాలయంవద్ద, అదే వార్డులో 8వ తేదీన సాయిరాంకాలనీలో, 6వ వార్డులో 10వ తేదీ ఉదయం ఎండాడ రామాలయం వద్ద, మధ్యాహ్నం రుషికొండ పోలమాంబ ఆలయం వద్ద, 11న సాగర్‌నగర్ జీవీఎంసీ వార్డు కార్యాలయం వద్ద జన్మభూమి కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు.

కొనసాగుతున్న రిలే దీక్షలు

కార్పొరేషన్, న్యూస్‌టుడే: మత్స్యకారులను ఎస్టీ జాబితాలో చేర్చాలని కోరుతూ మత్స్యకారుల ఎస్టీ సాధన సమితి ఆధ్వర్యంలో 6వ రోజు సోమవారం కూడా రిలే నిరాహార దీక్షలు కొనసాగాయి. ఏపీ మైకనైజ్డ్ బోట ఆపరేటర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు పీసీ అప్పారావు మాట్లాడుతూ దేశంలో కొన్ని రాష్ట్రాల్లో ఎస్టీలుగా, ఎస్సీలుగా కొనసాగుతోన్న మత్స్యకారులను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మాత్రం బీసీల్లో ఉంచడం సరికాదన్నారు.

పేదలకు దుప్పట్ల పంపిణీ

అగనంపూడి, న్యూస్‌టుడే: అగనంపూడిలోని శ్రీ షిర్డిసాయి సేవా సమితి ఆధ్వర్యంలో నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. నూతన సంవత్సరం సందర్భంగా ఆలయంలో బాబాకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం కన్నూరుకు చెందిన కాశీవిశ్వనాథం, రమణమ్మ ఆర్థిక సాయంతో 50 మందికి దుప్పట్లు అందజేశారు. భక్తులందరికీ అన్నసమారాధన చేశారు. షిర్డిసాయి సేవా సమితి అధ్యక్షుడు కొయ్యి వెంకటరామిరెడ్డి, ప్రతినిధులు నరసింహం, వ్యాస శర్మ, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



శ్రీనగర్‌లో ఎంపీ శ్రీనివాస్‌కు కేక్ తినిపిస్తున్న కార్యకర్తలు



మంత్రి గంటాను అభినందిస్తున్న నర్సింగరావు తదితరులు



మంత్రి అయ్యన్నపాత్రుడికి శుభాకాంక్షలు తెలియజేస్తున్న గోవిందరావు

తొలిరోజుకు ఘనస్వాగతం

అంతటా.. నూతన సంవత్సర సందడి

కొత్త సంవత్సరం తొలిరోజు సందడిగా గడిచింది. ఉదయం నుంచి ఆలయాల్లో భక్తులు దర్శనాలకు బారులు తీరారు. ప్రజాప్రతినిధుల ఇళ్లు.. కార్యాలయాల వద్ద జన సందోహం కనిపించింది. పలు ప్రైవేటు కార్యాలయాల్లో సందడి కనిపించంది. అమాత్యులకు శుభాకాంక్షలు చెప్పటానికి పెద్దఎత్తున కార్యకర్తలు, నాయకులు, అధికారులు బారులు తీరారు.

– న్యూస్‌టుడే, నియోజకవర్గ బృందం

గాజువాక, న్యూస్‌టుడే: గాజువాకలో నూతన సంవత్సర వేడుకలు సోమవారం ఉల్లాసంగా, ఉత్సాహంగా సాగాయి. ఉదయం పాతగాజువాక తెదేపా కార్యాలయం వద్ద ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు కేక్ కోసి వేడుకలు ప్రారంభించారు కొత్త సంవత్సరంలో అందరికీ మంచి జరగాలని, గాజువాక సమగ్ర అభివృద్ధికి అందకి సహకారం అవసరమన్నారు. ఇప్పటికే రూ. 130 కోట్లతో అభివృద్ధి పనులు చేశామన్నారు. తెదేపా జిల్లా నాయకులు శ్రీనివాస్, పిల్లల మోహన్‌రావు, నల్లూరి సూర్యనారాయణ, గోమాడ వాసు, సాలాపు రామారావు, దొడ్డిరమణ మాట్లాడారు. నగర తెలుగు మహిళలు ఎమ్మెల్యేను ఘనంగా సత్కరించారు.



ఎమ్మెల్యే పల్లాకు శుభాకాంక్షలు తెలుపుతున్న తెలుగుమహిళలు

మంత్రికి శుభాకాంక్షలు

ఆటోనగర్, న్యూస్‌టుడే: నూతన సంవత్సరం సందర్భంగా తెదేపా కార్యనిర్వాహక కార్యదర్శి కాకి గోవిందరెడ్డి, పప్పు రాజారావు రాష్ట్ర ఆర్థిక, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి యనమల రామకృష్ణుడిని తునిలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అర్బన్ మీసేవల సిబ్బంది కలెక్టర్ ప్రవీణ్ కుమార్, జేసీ సృజన, ఎస్‌డీసీ రాజేశ్వరి ఏఓ విజయ్‌కుమార్‌లను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కోఆర్డినేటర్ రఘు, డీబి శివకుమార్ తదితరులు ఉన్నారు.



యనమలకు శుభాకాంక్షలు తెలుపుతున్న కాకి గోవిందరెడ్డి

నేడు అమ్మవారికి అష్టదళ పాదపద్మారాధన

వన్‌టౌన్: కనకమహాలక్ష్మి అమ్మవారికి మంగళవారం అష్టదళపాదపద్మారాధన పూజలను నిర్వహించారు. ఉదయం 7 నుంచి 8 గంటల వరకూ ఆలయ అర్చకులు, వేదపండితుల సక్షమంలో పూజాదికాలు కొనసాగనున్నాయి. జనవరి 1వ తేదీ కొత్త సంవత్సర వేడుకలను పురస్కరించుకొని సోమవారం అమ్మవారిని పెద్ద సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు.

భక్తుల పట్ల మర్యాదతో మెలుగుతున్నాం : ఆలయంలో అమ్మవారి దర్శనాలకు వచ్చే భక్తుల పట్ల ఉద్యోగులు, సిబ్బంది మర్యాదతో మెలుగుతున్నారని ఈవో ఎస్‌జె మాధవి తెలిపారు. డిసెంబరు 30న మధ్యాహ్నం ఒక భక్తురాలు విధి నిర్వహణలో ఉన్న ఉద్యోగి పట్ల దురుసుగా ప్రవర్తించారని, ఈ మేరకు సీసీ కెమెరాలో నమోదైన దృశ్యాలు కూడా స్పష్టంచేస్తున్నాయన్నారు. ఈ ఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు చెప్పారు.

ఇంటక్ కార్యాలయంలో...

పెదగంట్యాడ నడుపూరు ఇంటక్ కార్యాలయంలో వేడుకలను జిల్లా ఇంటక్ అధ్యక్షుడు మంత్రి రాజశేఖర్ కేక్ కోసి ప్రారంభించారు. నీరుకొండ రామచంద్రరావు, జెర్రిపోతుల ముత్యాలు, మంత్రి శంకర్ నారాయణ, మూర్తి తదితరులు పాల్గొన్నారు.



కేక్ కోస్తున్న మంత్రి రాజశేఖర్



కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలియజేస్తున్న మీసేవల సిబ్బంది

ఉక్కునగరం, న్యూస్‌టుడే: ఉక్కునగరంలోని రెండు క్లబ్‌లు, రెండు కళాక్షేత్రాల్లో నూతన సంవత్సర వేడుకలను భారీగా నిర్వహించారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కళాక్షేత్రంలో ట్రెండీ నైట్ పేరుతో నిర్వహించిన కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. సంజయ్ మాథ్యూ కొరియోగ్రఫీలో నృత్య కళాకారులు షై సౌండ్, ప్రోపర్టీ డ్యాన్స్, రోబోటిక్ డ్యాన్స్, స్ప్రింగ్ డ్యాన్స్‌లు ఆకట్టుకున్నాయి. గుర్తింపు సంఘ నాయకులు మంత్రి రాజశేఖర్, గంధం వెంకటరావు, మురళీరాజు, విళ్ల రామ్మోహన్ కుమార్, కళాక్షేత్రం అధ్యక్షుడు పి.శ్రీనివాసులు, కార్యదర్శి ఉప్పలపాటి అశోక్ రాజు, కుడుముల ప్రసాద్, అప్పలరాజు, కూరెళ్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కూర్మన్నపాలెం, న్యూస్‌టుడే: నూతన సంవత్సర సంబరాలు ఆదివారం అర్ధరాత్రి అంబరాన్నంటాయి. పలు చోట్ల బాణాసంచా కాల్చారు. యువకులు ఉత్సాహంగా తిరుగుతూ నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు. కూర్మన్నపాలెం కూడలిలోని ఎన్టీఆర్ విగ్రహానికి మాజీ కార్పొరేటర్ లేళ్ల కోటేశ్వరరావు వంద లీటర్ల పాలతో క్షీరాభిషేకం చేశారు. అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. సోమవారం ఉదయం నుంచి ఆలయాల్లో ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేపట్టారు.



ఘనంగా పౌరాణిక పద్యనాటక పోటీలు

మద్దిలపాలెం : రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో ఉత్తరాంధ్ర పౌరాణిక పద్యకళాకారుల సంక్షేమ సేవా సంఘం ప్రథమ వార్షికోత్సవం సోమవారం పిఠాపురంకాలనీ కళాభారతి ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర వ్యాప్తంగా 45 మంది కళాకారులు వివిధ పౌరణిక పద్యనాటిక ఏకపాత్రాభినయ పోటీల్లో పాల్గొన్నారు. పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కళా హాస్పటల్ అధినేత డాక్టర్ పి.వి.రమణమూర్తి, నిర్వాహకులు బి.రాములు, వంకాయల మారుతీప్రసాద్, ఎం.దామోదరరావులు పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు.



స్టీల్ క్లబ్‌లో నేపథ్య గాయకులు మోహన, ధనుంజయ్, శివ మిమిక్రి, డ్యాన్స్ మస్తీ పేరుతో నృత్య కార్యక్రమాలు అలరించారు. కార్యక్రమాలను ఉక్కు డైరెక్టర్(పర్సనల్) కిశోర్ చంద్ర దాస్ జ్యోతి వెలిగించి ప్రారంభించారు. క్లబ్ అధ్యక్షుడు నగేష్ గుమ్మళ్ల క్లబ్ కార్యదర్శి విద్యుత్ కుమార్ వర్మ, ఎన్.వి.సత్యనారాయణ, సుమాంజలి, ఎస్.తిరుపతిరావు, సాయిరవి, వెంకటాద్రి, జయప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.



విశాఖ ఉక్కు కర్మాగారం ఆర్థిక పరిస్థితి మెరుగు పడుతోందని, నూతన సంవత్సరంలో నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవడానికి ఉద్యోగులు సమష్టిగా కృషి చేయాలని ఉక్కు సీఎండీ పి.మధుసూదన్ పిలుపునిచ్చారు. నూతన సంవత్సరం సందర్భంగా ఉక్కు ఎస్సీ,ఎస్టీ సంఘ నాయకులు ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.



పౌరాణిక పద్యనాటక, ఏకపాత్రాభినయ పోటీల్లో పాల్గొన్న కళాకారులు

గాజువాక

గాజువాక సినిమాలు

కన్య: **ఎంసీఏ (మిడిల్ క్లాస్ అబ్బాయి),** శ్రీకన్య: **2 కంట్రీస్**
లక్ష్మీకాంత్, విశేష్, అరుణ, అన్నపూర్ణ: **ఒక్క క్షణం,** లక్ష్మి: **జుమాంజీ**
మినీ మోహినీ: **జుమాంజీ,** శ్రీకన్య హెవెన్: **రాజా ది గ్రేట్**
మోహినీ (35ఎంఎం): **హలో**
మోహినీ (70ఎంఎం): **టైగర్ జిందాహై**



అలరించిన దివ్యాంగుల ఆర్కెస్ట్రా

అగనంపూడి, న్యూస్‌టుడే: అగనంపూడి సీడబ్ల్యూసీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దివ్యాంగుల ఆర్కెస్ట్రా విశేషంగా ఆకట్టుకుంది. పలువురు దివ్యాంగులు సినీ, జానపద గీతాలతో అలరించారు. అనంతరం ఆదివారం అర్ధరాత్రి ఉక్కు గుర్తింపు యూనియన్ ప్రధాన కార్యదర్శి మంత్రి రాజశేఖర్ ముఖ్య అతిథిగా హాజరై కేకు కోశారు. సీడబ్ల్యూసీ ప్రతినిధులు అందరికీ మిఠాయిలు పంచి పెట్టారు. సీడబ్ల్యూసీ అధ్యక్ష, కార్యదర్శులు దువ్వాడ రామప్రసాదు, శీరంశెట్టి గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.


పాటలు పాడుతున్న దివ్యాంగులు

జన్మభూమిని విజయవంతం చేయాలి


జన్మభూమి సమీక్ష సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు

గాజువాక, న్యూస్‌టుడే: జన్మభూమి - మా వూరు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, ఇందుకు అన్ని శాఖల అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. సోమవారం జోనల్ కార్యాలయ సమావేశ మందిరంలో జన్మభూమి సమీక్ష సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈసారి అభివృద్ధి, సంక్షేమం ప్రధాన అజెండాగా గ్రామ సభలు జరుగుతాయన్నారు. కొత్తగా అర్హులకు పింఛన్లు, రేషన్ కార్డులు అందిస్తామన్నారు. జెడ్సీ సోమన్నారాయణ అధ్యక్షత వహించి మాట్లాడుతూ ప్రతీ రోజూ ఒక్కో అంశంపై చర్చ జరుగుతుందని, వార్డుల్లో సాంస్కృతిక, క్రీడా వేడుకలు జరుగుతాయని చెప్పారు. కార్యక్రమంలో ఇ.ఇ.నాగేశ్వరరావు, ఏఎంఓహెచ్ డాక్టర్ జయరామ్, ఏసీపీ శ్రీదేవి, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

నేడు 59 వార్డులో జన్మభూమి కార్యక్రమం

ఆటోనగర్, న్యూస్‌టుడే: 59వ వార్డు పరిధిలోని తుంగ్లాం తారకరామ కల్యాణమండపంలో మంగళవారం జన్మభూమి మా ఊరు గ్రామసభ నిర్వహించనున్నారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు, జోనల్ కమిషనర్ సోమన్నారాయణ, రెవెన్యూ, వ్యవసాయ, విద్యుత్తు వంటి పలుశాఖల అధికారులు హాజరవుతారు.

చౌకదుకాణాల్లో ఆకస్మిక తనిఖీలు

గాజువాక, న్యూస్‌టుడే: చంద్రన్న సంక్రాంతి కానుకల పంపిణీ తీరును తెలుసుకోవడానికి స్టేట్ ఫుడ్ కమిషన్ సభ్యుడు బి.వెంకటరావు, సర్కిల్-3 ఏఎస్ఓ భీమశంకరరావు సోమవారం గాజువాకలో పలు చౌకదుకాణాల్లో ఆకస్మిక తనిఖీలు చేశారు. కార్డుదారుల సమస్యలను తెలుసుకున్నారు. చంద్రన్న కానుకల్లో అవకతవకలు జరిగితే ఫిర్యాదు చేయాలని సూచించారు. రేషన్ సరకుల్లో లోపాలుంటే 1100 టోల్‌ఫ్రీకి ఫోన్ చేయాలన్నారు. ఆరు డిపోల్లో తనిఖీలు జరిపి డీలర్లకు సూచనలిచ్చారు. తనిఖీలో ఆర్ఐ మహేష్, సిబ్బంది పాల్గొన్నారు.


బీసీరోడ్డులో చౌకదుకాణం వద్ద కార్డుదారులతో మాట్లాడుతున్న రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యుడు వెంకటరావు, ఏఎస్ఓ భీమశంకరరావు

కాల్వలు దాటాలంటే దడ..

పెదగంట్యాడ: ఉక్కు నిర్వాసిత కాలనీల్లో పలుచోట్ల కాల్వ మధ్యలో కల్వర్టులు, వీధి కాలువపై సిమెంటు పలకలు లేక స్థానికులు నిత్యం రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారు. కొండప్రాంత కాలనీల్లోనూ ఈ పరిస్థితి ఉంటోంది. గాజువాక 51, 52, 62 వార్డుల్లో 12 నిర్వాసిత కాలనీలున్నాయి. ఆరు కొండకాలనీలు ఉన్నా పక్కా డ్రైనేజీ వ్యవస్థల్లేక బిక్కుబిక్కుమంటున్నారు. సిద్దేశ్వరం, టీజీఆర్ నగర్, వియ్యపువానిపాలెంలో డ్రైనేజీ అవుట్‌లెట్లు నిర్మించాల్సి ఉంది. ఆయా కాలనీల్లో కాలువల మధ్య కల్వర్టుల నిర్మాణానికి జీవీఎంసీ లోగడ అంచనాలు రూపొందించింది. ప్రతిపాదన దశలో పనులు నిలిచిపోవడంతో నివాసితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పెరుగుతున్న ఆవాసాలను దృష్టిలో పెట్టుకుని కాలువలపై శ్లాబ్ కల్వర్టులు నిర్మించాలని వీరంతా కోరుతున్నారు.


నిర్వాసిత కాలనీలో కాలువపై కల్వర్టు లేని దుస్థితి

ఘనంగా సత్యసాయి పల్లకీ ఊరేగింపు

పెదగంట్యాడ, న్యూస్‌టుడే: గాజువాక 52వ వార్డు పరిధి ఏపీహెచ్‌బీకాలనీలో సత్యసాయి భజన మండలి ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం బాబా పల్లకీ ఊరేగింపు వేడుక ఘనంగా నిర్వహించారు. తొలుత బాబాను ప్రత్యేక పీఠంపై ప్రతిష్ఠించి సామూహిక పూజలు, విశేష అర్చనలు చేశారు. భజన మండలి సభ్యులు నంబారు పైడయ్య, డీటీ ఆచారి, పార్వతి, సరోజినీ, పద్మ, పెద్దలక్ష్మి ఆధ్వర్యంలో ఎంఐజీ, ఎల్ఐజీ బ్లాకుల్లో పల్లకీని ఊరేగించారు.


హెచ్‌బీ కాలనీలో పల్లకీ ఊరేగింపు వేడుక

సీటూ కరపత్ర ప్రచారం

గాజువాక, న్యూస్‌టుడే: గంగవరం పోర్టు కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సీటూ పెదగంట్యాడ జోన్ కమిటీ ఆధ్వర్యంలో కార్యకర్తలు సోమవారం ఇంటింట కరపత్ర ప్రచారం నిర్వహించారు. పోర్టు కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, కార్మిక చట్టాలు అమలు చేయాలని కార్యకర్తలు నిర్వాసిత కాలనీల్లో నినదించారు. యూనియన్ నాయకులు ఢిల్లీరావు, అప్పలరాజు, సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

హడలెత్తించిన తాచుపాము

ఉక్కునగరం, న్యూస్‌టుడే: ఉక్కునగరం సెక్టారు-4లోని 505-సిలోని వెస్టర్న్ కమోడులో సోమవారం తాచుపాము హడలెత్తించింది. అందులో నివాసం ఉంటున్న పి. పెద్దిరాజు కుటుంబం భయాందోళనకు గురైంది. వెంటనే స్నేక్ సేవర్ సొసైటీ నిర్వాహకులు పాములు పట్టే రొక్కం కిరణ్‌కుమార్‌ను పిలిచారు. వెంటనే ఆయన వచ్చి ఆ పామును పట్టుకున్నారు. ఉక్కునగరంలో పిచ్చిచెట్లు అధికంగా పెరిగిపోవడంతో ఇలా పాములు, విష పురుగులు వస్తున్నాయని నివాసితులు ఆందోళన చెందుతున్నారు.


వెస్టర్న్ కమోడ్ నుంచి పామును పట్టుకొని బయటకు తీస్తున్న కిరణ్

వినూత్నంగా ప్రదర్శన


ఉక్కునగరం : ఉక్కు ఉద్యోగులందరూ నూతన సంవత్సరంలో వినూత్నంగా మెలగాలని కోరుతూ తెలుగునాడు స్టీల్ వర్కర్స్ యూనియన్ నాయకులు పిలుపునిచ్చారు. ప్రధాన గేటు సమీపంలో సోమవారం పర్యావరణాన్ని రక్షించాలని, అందుకోసం ప్లాస్టిక్ వాడకం తగ్గించాలని, సంపూర్ణ భద్రత పాటిస్తూ పనులు చేయాలంటూ ఉక్కు ఉద్యోగులకు అవగాహన కల్పించేలా ప్లకార్డులతో ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో సంఘ నాయకులు కోగంటి లెనిన్‌బాబు, ఉప్పిలి రామకృష్ణ, నమ్మి సింహాద్రి, పల్లెటి రాజు, పెంటారావు, భాస్కర్, వర్రె అప్పారావు తదితరులు పాల్గొన్నారు.


వినూత్న రీతిలో నూతన సంవత్సరానికి స్వాగతం చెబుతున్న తెలుగునాడు స్టీల్ వర్కర్స్ యూనియన్ కార్యకర్తలు

కుండీ నిండింది.. దుర్గంధం కమ్మింది..

గాజువాక, న్యూస్‌టుడే: ఎప్పటి చెత్త అప్పుడే అప్పుడే తొలగిస్తే ఎలాంటి ఇబ్బందులు ఉండవు. గాజువాక 63వ వార్డు పైడిమాంబకాలనీలో ప్రధాన రహదారి పక్కన నిండిన చెత్తకుండీ (కంపాక్టు బిన్ను) దుర్గంధం నివాసితులను ఉక్కిరి బిక్కిరి చేస్తోంది. ఇటీవల పారిశుద్ధ్య సిబ్బంది సమ్మెతో కొండప్రాంతాల్లో ఎక్కడికక్కడ వ్యర్థాలు కొండల్లా పేరుకుపోయాయి. రోజూ పారిశుద్ధ్య సిబ్బంది వ్యర్థాలు తొలగిస్తున్నా చెత్త సమస్య తీరలేదు. రోడ్డు పక్కన వ్యర్థాలతో కుండీని ఖాళీ చేయకపోవడంతో నివాసితులు అసౌకర్యానికి గురవుతున్నారు. ఇప్పటికే డెంగీ వ్యాధి లక్షణాలతో ఆందోళన చెందుతున్న స్థానికులు తక్షణం శుభ్రత చర్యలు చేపట్టాలని, కాలువల్లో పూడికతీత పనులు నిర్వహించాలని కోరుతున్నారు.

దర్పణం



ఘనంగా భెల్ దినోత్సవం

బీహెచ్‌పీవీ (అక్కిరెడ్డిపాలెం), న్యూస్‌టుడే: భెల్ (హెచ్‌పీవీపీ) విశాఖ యూనిట్‌లో సోమవారం భెల్ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. భెల్ ఈడీ గోవిందస్వామి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ సంస్థ అభివృద్ధిలో కార్మికుల భాగస్వామ్యం కీలకమన్నారు. దేశాభివృద్ధిలో భెల్ కీలకపాత్ర పోషిస్తోందన్నారు. భద్రత, పరిశుభ్రత, సకాలంలో ఆర్డర్లను పూర్తి చేయడంలో కార్మికుల తోడ్పాటు అవసరమన్నారు. కార్మికులకు శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో భెల్ అధికారులు, కార్మికులు పాల్గొన్నారు.


భెల్ ఈడీ గోవిందస్వామికి కృతజ్ఞతలు తెలియజేస్తున్న భెల్ గుర్తింపు సంఘ నాయకులు

భెల్ ఉద్యోగులకు పదోన్నతి

బీహెచ్‌పీవీ(అక్కిరెడ్డిపాలెం): భెల్ ఉద్యోగులకు ఎంతోకాలంగా ఎదురు చూస్తున్న గ్రేడ్ల పదోన్నతి సోమవారం నుంచి అమల్లోకి వచ్చినట్లు భెల్ యాజమాన్యం సోమవారం ప్రకటించడంతో కార్మికులు సంబరాలు చేసుకున్నారు. గతంలో భెల్‌లో విలీనం చేసేందుకు గ్రేడ్లు తగ్గించడంతో కార్మికులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. దీనిపై పలు విధాలుగా నిరసనలు చేసి, యాజమాన్యంతో చర్చించారు. ఎట్టకేలకు ఇటీవల వెయిటేజీతో కూడిన గ్రేడ్లు తిరిగి ఇస్తున్నట్లు యాజమాన్యం ప్రకటించింది. సోమవారం కార్మికులకు పదోన్నతి ఉత్తర్వులను అందించింది. సోమవారం భెల్ ఈడీ గోవిందస్వామిని గుర్తింపు సంఘం, పరిరక్షణ ఫ్రంట్, తదితర సంఘాల నాయకులు వేర్వేరుగా కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. గుర్తింపు సంఘ నాయకులు వి. బాబూరావు, ఎ.వెంకటేశ్వరరావు, పీవీఎన్ రాజు, దేముడు, తోట ప్రకాశ్, సీటూ నాయకులు జీటీపీ ప్రకాశ్, ఎస్.జగన్నాధరావు, కార్మికులు పాల్గొన్నారు.

గ్రీన్‌సిటీలో శ్రీవారికి తోమాలసేవ

ఆటోనగర్, న్యూస్‌టుడే: గ్రీన్‌సిటీ వైభవ వెంకటేశ్వరస్వామివారి ఆలయంలో నిర్వహిస్తున్న ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా సోమవారం స్వామికి తోమాల సేవ చేశారు. పరిసర ప్రాంతాల నుంచి పెద్దఎత్తున భక్తులు సేవలో పాల్గొన్నారు. బుధవారం సాయంత్రం ఆలయంలో సహస్ర దీపాలతో అలంకరణ, అనంతరం స్వామివారికి ఊంజల్ సేవ ఉంటుందని ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు.

విశాఖ తూర్పు

కొనసాగుతున్న రిలే దీక్షలు

కార్పొరేషన్, న్యూస్‌టుడే: మత్స్యకారులను ఎస్టీ జాబితాలో చేర్చాలని కోరుతూ మత్స్యకారుల ఎస్టీ సాధన సమితి ఆధ్వర్యంలో 6వ రోజు సోమవారం కూడా రిలే నిరాహార దీక్షలు కొనసాగాయి. ఏపీ మైకనైజ్డ్ బోట ఆపరేటర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు పీసీ అప్పారావు మాట్లాడుతూ దేశంలో కొన్ని రాష్ట్రాల్లో ఎస్టీలుగా, ఎస్సీలుగా కొనసాగుతోన్న మత్స్యకారులను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మాత్రం బీసీల్లో ఉంచడం సరికాదన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

ఎం.వి.పి.కాలనీ, న్యూస్‌టుడే : నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా వెలగపూడి యువసేన, లెజెండ్ సెక్యూరిటీ సర్వీసెస్ ప్రతినిధులు ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబుచిత్రాలతో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఎమ్మెల్యే వెలగపూడి ఆవిష్కరించారు. సోమవారం ఉదయం తెదేపా కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.



క్యాలండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే వెలగపూడి తదితరులు

ఇదిగో కార్డు... అదిగో పింఛను

నేటి నుంచి జన్మభూమి మా ఊరు

నియోజకవర్గంలో నేటి నుంచి నాలుగో విడత జన్మభూమి సందడి మొదలవుతోంది. అన్ని వార్డుల్లోను జరుగుతున్న అభివృద్ధి, లబ్ధిదారుల వివరాలను ప్రజలకు తెలియజేయనున్నారు. ఈ కార్యక్రమంలో కొత్త రేషన్‌కార్డులు, సామాజిక పింఛన్లు, ఇంటి పన్నుల పుస్తకాలు, పట్టాలు పొందిన అర్హుల జాబితాలను అందుబాటులో ఉంచనున్నారు. ఈనెల 6న నియోజకవర్గంలో జరిగే కార్యక్రమానికి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి చినరాజప్ప పాల్గొంటారు.

– న్యూస్‌టుడే, ఎంవీపీకాలనీ





డిపోల వారీగా జాబితాలు

గత జనవరి నుంచి డిసెంబరు వరకు రేషన్‌కార్డులు అవసరమైన వారి నుంచి దరఖాస్తులు స్వీకరించారు. వీరిలో అనర్హులను తిరస్కరించగా సుమారు 3 నుంచి 4వేల మందికి కొత్తగా రేషన్‌కార్డులు మంజూరయ్యాయి. జన్మభూమి కార్యక్రమంలో లబ్ధిదారులు తమకు కార్డులు వచ్చాయా? లేదా? అని తెలుసుకునేందుకు వీలుగా ఆయా వార్డుల్లో డిపోల వారీగా స్టాల్స్‌ను ఏర్పాటు చేయనున్నారు. వార్డు పరిధిలో ఉన్న అన్ని రేషన్‌డిపోల డీలర్లను అందుబాటులో ఉంచి అక్కడ అర్హుల జాబితాను ఉంచనున్నారు. కొంతమంది లబ్ధిదారులకు నేరుగా కార్డులు అందజేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. కార్డులువచ్చిన లబ్ధిదారులకు చంద్రన్న కానుకలు ఆయా డిపోల ద్వారా పంపిణీ చేయనున్నారు. ఫిబ్రవరి నెల నుంచి నేరుగా నిత్యావసర వస్తువులు తీసుకునే సౌలభ్యం కల్పిస్తున్నారు

జన్మభూమి కార్యక్రమం జరిగే వివరాలు

- 2-1-18 9వ వార్డులో ఉదయం 9 గంటల నుంచి హెచ్.బి.కాలనీ ఎన్టీఆర్ విగ్రహం వద్ద
- 3-1-18 1వ వార్డులో ఉదయం 9 గంటల నుంచి శ్రీసాయి కల్యాణమండపం
- 4-1-18 10వ వార్డులో ఉదయం 9 గంటల నుంచి కృష్ణా కళాశాల సమీపంలోని వార్డు కార్యాలయం వద్ద
- 4-1-18 14వ వార్డులో సాయంత్రం 3 గంటల నుంచి కిన్నెర థియేటర్ వద్ద వికాస్ ఆటోమొబైల్ దరి
- 5-1-18 2వవార్డులో ఉదయం 9 గంటల నుంచి ఆరిలోవ కల్యాణమండపం
- 6-1-18 7/8 వార్డుల్లో ఉదయం 9 గంటల నుంచి ఎంవీపీకాలనీ ఆళ్వార్‌దాస్‌మైదానం (ఎ.ఎస్.రాజా కళాశాల మైదానం)
- 6-1-18 6వ వార్డులో సాయంత్రం 3 గంటల నుంచి విశాలాక్షినగర్ ఎస్సీ కాలనీ
- 7-1-18 3వ వార్డులో ఉదయం 9 గంటల నుంచి సంజయ్‌గాంధీకాలనీ సామాజిక భవనం
- 8-1-18 19వ వార్డులో ఉదయం 9 గంటల నుంచి భానోజీనగర్
- 9-1-18 18వ వార్డులో ఉదయం 9 గంటల నుంచి చినవాల్తేరు జీవీఎంసీ స్కూలు
- 9-1-18 15వ వార్డులో సాయంత్రం 3 గంటల నుంచి అమర్‌నగర్
- 10-1-18 16వ వార్డులో ఉదయం 9 గంటల నుంచి కళాభారతి దరి జీవీఎంసీ పార్కు
- 11-1-18 17వ వార్డులో ఉదయం 9 గంటల నుంచి కేడీపీఎం హైస్కూలు

పింఛన్ల అర్హుల జాబితాలు

పింఛన్లు మంజూరైన లబ్ధిదారుల వివరాలను జన్మభూమి కార్యక్రమంలో జాబితాల రూపంలో అతికించి అందుబాటులో ఉంచుతారు. యూసీడీ విభాగం సిబ్బంది పర్యవేక్షణలో ఆయా వార్డుల వారీగా లబ్ధిదారుల జాబితాలతో అక్కడ సిద్ధంగా ఉంటారు. ఈనెల నుంచి పింఛన్లు ఇవ్వకపోయినా.. మార్చి నెలలో ఉగాది నుంచి ఆయా వార్డు కార్యాలయాల ద్వారా వేలిముద్రల తీసుకొని పింఛన్లు అందజేయనున్నారు. ప్రస్తుతానికి మాత్రం అర్హుల జాబితాను మాత్రమే జన్మభూమి కార్యక్రమంలో అందరికి తెలిసేలా ఉంచనున్నారు.



ఇతర ప్రయోజనాలు

రేషన్‌కార్డులు, పింఛన్లు మాత్రమే కాకుండా లబ్ధిదారులకు ఇతర ప్రయోజనాలను కూడా అందజేయనున్నారు. నియోజకవర్గం పరిధిలో ఇటీవల ప్రభుత్వం ఉచితంగా 296 జీవో ప్రకారం మంజూరుచేసిన ఇంటి పట్టాలను కూడా అందజేయనున్నారు. జన్మభూమి కార్యక్రమంలో భాగంగా ఆయా వార్డుల వారీగా ఇంటి పన్నుల పుస్తకాలను సిద్ధం చేశారు. మహిళా సంఘాలకు రివాల్వింగ్ ఫండ్ విడుదల చేస్తే వాటిని కూడా ఆయా వార్డుల వారీగా అందజేసేందుకు అధికారులు చర్యలు చేపడుతున్నారు. ఐసీడీఎస్ ద్వారా గర్భిణీలకు, బాలింతలకు అందించే ప్రయోజనాలను కూడా ఈ కార్యక్రమంలో భాగంగా వివరించనున్నారు.



రోగులకు పండ్లు పంపిణీ

ఎం.వి.పి.కాలనీ, న్యూస్‌టుడే : నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని సామాజిక సేవా కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబు వివిధ ఆసుపత్రుల్లో రోగులకు, మానసిక వికలాంగులకు పండ్లు పంపిణీ చేశారు. సోమవారం మధ్యాహ్నం మానసిక ఆసుపత్రి, పలు ప్రైవేటు ఆసుపత్రుల్లో రోగులకు, ప్రభుత్వ విభిన్న ప్రతిభావంతుల, మానసిక వికలాంగులకు పండ్లు అందజేశారు. కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎం.వి.ప్రణవ్‌గోపాల్, తెదేపా నాయకులు అమర్‌నాథ్, బి.వి.రమణ తదితరులు పాల్గొన్నారు.

డీసీఐ ఉద్యోగుల దీక్షలు

మహారాణిపేట: డ్రెడ్జింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా(డీసీఐ) ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా ఉద్యోగులు, కార్మికులు చేస్తోన్న రిలే నిరాహార దీక్షలు సోమవారం నాటికి 35వ రోజుకు చేరుకున్నాయి. నేవల్ డాక్‌యార్డు సంఘం సభ్యులు దీక్ష శిబిరానికి వచ్చి ఉద్యోగులకు సంఘీభావం తెలిపారు. సంఘ నాయకులు వెంకటరావు మాట్లాడుతూ లాభాల్లో ఉన్న సంస్థను ప్రయివేటుపరం చేయడం తగదన్నారు. ఇలా ప్రయివేటీకరించుకుంటూ పోతే దేశంలో ప్రభుత్వ రంగ సంస్థలేవీ మిగలవన్నారు. దీనివల్ల జాతి ప్రయోజనాలకు తీవ్ర విఘాతం కలుగుతుందని అభిప్రాయపడ్డారు.

గాంధీ విగ్రహం ఆవిష్కరణ

వన్‌టౌన్, న్యూస్‌టుడే: జిల్లా పరిషత్ కూడలిలో ఏర్పాటు చేసిన గాంధీ విగ్రహాన్ని జెడ్పీ ఛైర్‌పర్సన్ లాలం భవాని భాస్కర్ సోమవారం ఆవిష్కరించారు. నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా దీన్ని ఆవిష్కరించి జాతిపిత చూపిన మార్గంలో పయనిస్తూ గ్రామాల అభివృద్ధి ఉద్యోగులంతా పాటుపడాలని ఆమె కోరారు. అనంతరం జెడ్పీ కార్యాలయ ఆవరణలో జరిగిన వేడుకల్లో పాల్గొన్నారు. పలువురు ఉద్యోగులు, అధికారులు, ఎంపీటీసీ, జెడ్పీటీసీ, గ్రామస్థాయి రాజకీయ నాయకులు జెడ్పీ ఛైర్‌పర్సన్‌ను కలిసి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో తెదేపా సీనియర్ నాయకులు లాలం భాస్కర్రావు, జెడ్పీ సీఈవో జయప్రకాష్‌నారాయణ తదితరులు పాల్గొన్నారు.



గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న జెడ్పీ ఛైర్‌పర్సన్ లాలం భవాని భాస్కర్

వేడుకగా శిక్షా దివస్

విశాలాక్షినగర్: దయాల్బాగ్ విద్యాకేంద్రం ప్రారంభ దినోత్సవం సందర్భంగా శిక్షాదివస్ (విద్యాదివస్) వేడుకలు విశాలాక్షినగర్ దయాల్‌నగర్‌లో సోమవారం విద్యార్థుల ఆనందోత్సాహాల మధ్య నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఏవీఎన్ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ ఆర్వీ రమణారావు మాట్లాడుతూ వృత్తివిద్య కోర్సులే కాక విలువలతో కూడిన విద్య అందిస్తున్న దయాల్బాగ్ విద్యాకేంద్రం సేవలు అభినందనీయమని అన్నారు. కార్యక్రమంలో కాలనీ సంఘం కార్యదర్శి ఎం.గురుప్యారా, సంస్థ ప్రతినిధులు కేఎస్ ప్రసాదరావు, దక్షిణామూర్తి, డి.ప్రేమనాథరాజు, సుధ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఏవీఎన్ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ ఆర్వీ రమణారావు

ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే : ఏయూ ఇంజినీరింగ్ కళాశాల క్రీడా మైదానంలో జరుగుతున్న డ్వాక్రా బజారుకు పెద్దఎత్తున సందర్శకులు తరలివస్తున్నారు. ఈ సందర్భంగా ప్రతి రోజు సాయంత్రం వేళ సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతున్నాయి. ఆంగ్ల నూతన సంవత్సరం సందర్భంగా సోమవారం రాత్రి వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. వీటిని పెద్దఎత్తున స్థానికులు వీక్షించారు.





డ్వాక్రాబజారు వద్ద సాంస్కృతిక వేదికపై వివిధ రకాల నృత్యాలు

నేడు అమ్మవారికి అష్టదళ పాదపద్మారాధన

వన్‌టౌన్: కనకమహాలక్ష్మి అమ్మవారికి మంగళవారం అష్టదళపాదపద్మారాధన పూజలను నిర్వహించారు. ఉదయం 7 నుంచి 8 గంటల వరకూ ఆలయ అర్చకులు, వేదపండితుల సక్షమంలో పూజాదికాలు కొనసాగనున్నాయి. జనవరి 1వ తేదీ కొత్త సంవత్సర వేడుకలను పురస్కరించుకొని సోమవారం అమ్మవారిని పెద్ద సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు.

భక్తుల పట్ల మర్యాదతో మెలుగుతున్నాం

ఆలయంలో అమ్మవారి దర్శనాలకు వచ్చే భక్తుల పట్ల ఉద్యోగులు, సిబ్బంది మర్యాదతో మెలుగుతున్నారని ఈవో ఎస్‌జే మాధవి తెలిపారు. డిసెంబరు 30న మధ్యాహ్నం ఒక భక్తురాలు విధి నిర్వహణలో ఉన్న ఉద్యోగి పట్ల దురుసుగా ప్రవర్తించారని, ఈ మేరకు సీసీ కెమెరాలో నమోదైన దృశ్యాలు కూడా స్పష్టంచేస్తున్నాయన్నారు. ఈ ఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు చెప్పారు.

విశాఖ తూర్పు

106 మద్యం కేసులు నమోదు

పెదవాల్తేరు : కొత్త సంవత్సర వేడుకల్లో పోలీసులు నిర్వహించిన వాహన తనిఖీల్లో 106 మద్యం కేసులు నమోదయ్యాయి. అప్పూఘర్, హెచ్.బి.కాలనీ పామ్‌బీచ్, ఎంవీపీ డబుల్‌రోడ్డు, ఆల్ ఇండియా రేడియో పరిసర ప్రాంతాల్లో పోలీసులు ఆదివారం రాత్రి నిర్వహించిన తనిఖీల్లో 106 మంది వాహనదారులపై కేసులు నమోదు చేసినట్లు ట్రాఫిక్ సి.ఐ దుర్గాప్రసాదరావు తెలిపారు.



తొలి రోజు ఇలా గడిచింది..

అంతటా నూతన సంవత్సర సందడి

కొత్త సంవత్సరం తొలిరోజు సందడిగా గడిచింది. ఉదయం నుంచి ఆలయాల్లో భక్తులు దర్శనాలకు బారులు తీరారు. ప్రజాప్రతినిధుల ఇళ్లు.. కార్యాలయాల వద్ద జన సందోహం కనిపించింది. పలు ప్రైవేటు కార్యాలయాల్లో సందడి కనిపించింది. అమాత్యులకు శుభాకాంక్షలు చెప్పటానికి పెద్దఎత్తున కార్యకర్తలు, నాయకులు, అధికారులు బారులు తీరారు.

– న్యూస్‌టుడే, నియోజకవర్గ బృందం


ఆదర్శనగర్ సాయిబాబా ఆలయానికి పోటెత్తిన భక్తజనం


మంత్రి గంటాకు శుభాకాంక్షలు తెలియజేస్తున్న బీసీ సంక్షేమశాఖాధికారులు

ఎం.వి.పి.కాలనీ : రాష్ట్ర మంత్రి గంటా శ్రీనివాసరావు నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని సంపత్‌వినాయగర్ ఆలయంలో పూజలు నిర్వహించారు. మంత్రికి వుడా వీసీ బసంత్‌కుమార్, రవాణాశాఖ అధికారులు వేంకటేశ్వరరావు, ఖాన్, బీసీ సంక్షేమశాఖాధికారులు నాగేశ్వరరావు, ఎ.ఎస్.ప్రకాశరావు, పర్యాటకశాఖ అధికారులు శ్రీరాములనాయుడు, పూర్ణిమాదేవి, పోలీసులు అధికారులు పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబుకు అన్నివార్డులకు చెందిన తెదేపా నాయకులు, జీవీఎంసీ జోన్-2 జెడ్సీ నల్లనయ్య, ఈ.ఈ. వెంకటి, ఇతర సిబ్బంది, మార్కెటింగ్ శాఖ డి.డి. సుధాకర్, రైతుబజార్ల ఎస్టేట్ అధికారులు శుభాకాంక్షలు చెప్పారు.


ముడసర్లోవ నైపుణ్యాభివృద్ధి కేంద్రంలో విద్యార్థులు ఉత్సాహంగా వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం


ఐసీడీఎస్ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొన్న సిబ్బంది


కేక్ కట్ చేస్తున్న వైకాపా నాయకుడు వంశీకృష్ణ శ్రీనివాస్

మద్దిలపాలెం, న్యూస్‌టుడే : నూతన సంవత్సర వేడుకలు పురస్కరించుకుని శివాజీపాలెంలో ఘనంగా నిర్వహించారు. వైకాపా నాయకుడు వంశీకృష్ణ శ్రీనివాస్ నివాసంలో సోమవారం నిర్వహించిన వేడుకల్లో అధిక సంఖ్యలో పార్టీకార్యకర్తలు, నాయకులు పాల్గొని కేక్‌కట్‌చేసి అభినందనలు తెలిపారు. ఈకార్యక్రమంలో నాయకులు పీతలమూర్తియాదవ్, మొల్లి.అప్పారావు, రవిరెడ్డి, పక్కిదివాకర్, పెసల.శ్రీను, నడింపల్లికృష్ణంరాజు, ముగడ.సురేష్, పోలారావు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.


ఎమ్మెల్యే వెలగపూడికి శుభాకాంక్షలు తెలియజేస్తున్న తెదేపా నాయకులు


వుడా పార్కులో కేక్ కట్ చేసి వేడుకలు చేసుకుంటున్న వాకర్స్


విమ్స్‌లో కేక్ కోస్తున్న డైరక్టర్ డాక్టర్ కడలి సత్యవరప్రసాద్

బాలికలకు వితరణ

ఇందిరానగర్, (విశాలాక్షినగర్) : గ్రామీణ తహసీల్దారు కార్యాలయం పక్కన గల ప్రభుత్వ బాలికల ప్రత్యేక గృహంలోని 75 మంది బాలికలకు నగరానికి చెందిన న్యాయవాది చీమలపాటి శేఖర్ సంప్రదాయ వస్త్రాలైన లంగా ఓణీలు పంపిణీ చేశారు. ముఖ్యఅతిథిగా జిల్లా అదనపు సెషన్స్ జడ్జి సుల్తానా బేగం పాల్గొని వీటిని పంపిణీ చేశారు. కార్యక్రమంలో గృహం సూపరింటెండెంట్ సునీత, ప్రకాష్ బాబు, హైమవతి, మణి తదితరులు పాల్గొన్నారు.


బాలికలకు నూతన వస్త్రాలు పంపిణీ చేస్తున్న న్యాయమూర్తి సుల్తానాబేగం


పౌరాణిక పద్యనాటక, ఏకపాత్రాయన పోటీల్లో పాల్గొన్న కళాకారులు

ఘనంగా పౌరాణిక పద్యనాటక పోటీలు

మద్దిలపాలెం : రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో ఉత్తరాంధ్ర పౌరాణిక పద్యకళాకారుల సంక్షేమ సేవా సంఘం ప్రథమ వార్షికోత్సవం సోమవారం పిఠాపురంకాలనీ కళాభారతి ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించారు. రాష్ట్రవ్యాప్తంగా 45 మంది కళాకారులు వివిధ పౌరణిక పద్యనాటిక ఏకపాత్రాభినయ పోటీల్లో పాల్గొన్నారు. పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కళా హాస్పటల్ అధినేత డాక్టర్ పి.వి.రమణమూర్తి, నిర్వాహకులు బి.రాములు, వంకాయల మారుతీప్రసాద్, ఎం.దామోదరరావులు పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు.


డ్రైనేజీ లీకేజీతో రోడ్లపై ప్రవహించిన మురికి నీరు

యూజీడీ లీకులు

పెదవాల్తేరు, న్యూస్‌టుడే : కిర్లంపూడి లేఔట్‌లో మురికి కాలువల్లో చెత్త పేరుకుపోయి భూగర్భ డ్రైనేజీలు లీకవుతున్నాయి. చినవాల్తేరు ఔట్‌గేటు వీధిలో పలు ప్రాంతాల్లో భూగర్భ డ్రైనేజీ లీకేజీ కావడంతో రహదారిపై మురికినీరు ప్రవహించి ప్రయాణికులకు ఇబ్బందిగా మారుతోంది. దీంతో వాహనదారులు సైతం ఇబ్బంది పడుతున్నారు. మురికి నీరు రహదారులపై ప్రవహించడంతో దుర్గంధంతో పాటు పరిసర ప్రాంతాల్లో దోమలు, ఈగలు ప్రబలుతున్నాయి.

రెండు తులాల గొలుసు చోరీ

పెదవాల్తేరు, న్యూస్‌టుడే : ఎంవీపీ కాలనీ సెక్టర్ 5లో నివాసముంటున్న వై.సరోజిని డిసెంబర్ 31న రాత్రి సుమారు 9.30 గంటల సమయంలో న్యూ ఇయర్ పురస్కరించుకొని ఇంటి ముందు ముగ్గులు వేస్తుండగా బైకుపై వచ్చిన ఓ వ్యక్తి ఆమె మెడలో సుమారు రెండు తులాల బంగారు నల్లపూసల తాడు తెంపుకొని పరారయ్యాడు. బాధితురాలు పోలీసులకు ఆశ్రయించింది. ఎస్.ఐ గోవిందరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



విశాఖ ఉత్తరం

ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే : ఏయూ ఇంజినీరింగ్ కళాశాల క్రీడా మైదానంలో జరుగుతున్న డ్వాక్రా బజారుకు పెద్దఎత్తున సందర్శకులు తరలి వస్తున్నారు. ఈ సందర్భంగా ప్రతి రోజు సాయంత్రం వేళ సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతున్నాయి. ఆంగ్ల నూతన సంవత్సరం సందర్భంగా సోమవారం రాత్రి వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. వీటిని పెద్దఎత్తున స్థానికులు వీక్షించారు.

వ్యక్తి అదృశ్యం



గురుద్వారా, న్యూస్‌టుడే: మతి స్థిమితం సరిగా లేని వ్యక్తి ఇంటి నుంచి వెళ్లి అదృశ్యమైన ఘటనపై నాల్గవ పట్టణ పోలీస్‌స్టేషన్‌లో ఆదివారం కేసు నమోదైంది. అక్కయ్యపాలెం నందగిరి నగర్ ప్రాంతానికి చెందిన కాకి అప్పారావు(63) కూలి పనులు చేస్తుంటాడు. గత కొద్ది కాలంగా మతిస్థిమితం సరిగా లేక ఇంట్లోనే ఉంటున్నాడు. ఈనెల 24వ తేదీన ఇంట్లో ఎవరూ లేని సమయంలో బయటకు వెళ్లి తిరిగి ఇంటికి చేరుకోలేదు. కుటుంబ సభ్యులు బంధువుల ఇళ్లల్లో వెతికినా ఫలితం లేకపోయింది. దీంతో కుమారుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఏఎస్‌ఐ భాషా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పది పరుగులో...
ప్రణాళికే కీలకం



మాధవధార, న్యూస్‌టుడే

పదో తరగతి పరీక్షలకు మరో రెండున్నర నెలల సమయం ఉంది. ఈ సమయం అత్యంత కీలకమైనది. ఇక నుంచి విద్యార్థులు సద్వినియోగం చేసుకునే ప్రతీ గంట అదనపు విజ్ఞానాన్ని, తద్వారా మార్కులను తెచ్చిపెడతాయి. ఇప్పటి వరకు చదివినది ఒక ఎత్తయితే, నేటి నుంచి పరీక్షలు జరిగే వరకూ కాలాన్ని సద్వినియోగం చేసుకోగలగడం మరో ఎత్తు. ఒక ప్రణాళికను రూపొందించుకొని ముందుకు సాగితే పరీక్షలంటే ఆందోళన తగ్గుతుంది. మంచి మార్కులు సాధించవచ్చు. ఉత్తర నియోజకవర్గంలో జీవీఎంసీకి సంబంధించి 8 ఉన్నత పాఠశాలల్లో 12 వందల మంది విద్యార్థులు ఈ ఏడాది పదో తరగతి పరీక్షలకు హాజరవుతున్నారు. ఈ సారి పదో తరగతి పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించాలనే ఉద్దేశంతో జీవీఎంసీ ముందు నుంచే ప్రత్యేక తరగతులు ప్రారంభించింది. గత ఏడాది డిసెంబర్ 1 నుంచి ప్రతి పాఠశాలల్లో ఉదయం, సాయంత్రం ప్రత్యేక తరగతులు జరుగుతున్నాయి. విద్యార్థులు ప్రణాళికను ఏర్పాటు చేసుకుని చదివితే మంచి మార్కులు సాధించవచ్చునని పలువురు ఉపాధ్యాయులు పేర్కొంటున్నారు.



ఇలా చేస్తే మంచి మార్కులు మీ సొంతం

★ విద్యార్థులు ప్రతీ పాఠ్యాంశానికీ రోజూ సమయం కేటాయించాలి. దీని వల్ల సబ్జెక్ట్‌పై శ్రద్ధ, ఏకాగ్రత పెరుగుతుంది. మంచి ఫలితాలు సాధించవచ్చు.

★ కఠినంగా ఉన్న పాఠ్యాంశాలైన ఆంగ్లం, గణితం, సామాన్య శాస్త్రంను బృంద పఠనం ద్వారా చదవాలి. దీనివల్ల ఒకరికి తెలిసిన విషయాన్ని మరొకరితో చెప్పుకొంటూ సులువుగా సందేహాలను నివృత్తి చేసుకోవచ్చు. సమయం కూడా ఆదా అవుతుంది.

✦ పాత ప్రశ్నపత్రాల్ని సాధన చేయాలి. స్వల్ప, అతి స్వల్ప ప్రశ్నల్నీ వదల కూడదు.

✦ సాంఘిక శాస్త్రంలో మ్యాప్ ప్రాధాన్యత గుర్తించాలి. రోజుకు రెండు పటాల చొప్పున సాధన చేయాలి.

✦ జీవశాస్త్రంలో పటాలకు సమయం కేటాయించాలి. జీవశాస్త్రం చదివేందుకు పటాలు వేయడానికి, భాగాలు గుర్తించడానికి సమంగా సమయాన్ని కేటాయించాలి.

★ మనం చదివే ప్రతి సబ్జెక్ట్‌కు సమయాన్ని కేటాయించుకోవాలి. వీటిలో క్లిష్టతరమైన పాఠ్యాంశాలకు సమయాన్ని అధికంగా కేటాయించుకోవాలి. దీనివల్ల సమయపాలన ఉంటుంది. విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెరిగి, పరీక్షలంటే భయం పోతుంది.

★ స్వల్ప సమాధాన ప్రశ్నలకు, వ్యాసరూప ప్రశ్నలకు సంబంధించిన ఉప శీర్షికలను గుర్తుంచుకోవాలి. ★ సరిపడా నిద్ర, పౌష్టికాహారంపై దృష్టి సారించాలి. తల్లిదండ్రులు తమ పిల్లలకు చక్కటి పౌష్టికాహారం అందించే ఏర్పాట్లు చేయాలి.

పరీక్షలకు సిద్ధమయ్యేందుకు తక్కువ కాలం ఉంది. విద్యార్థులు ఏఏ పాఠ్యాంశాల్లో బలహీనంగా ఉన్నారో ఉపాధ్యాయులు గుర్తించి వారికి ఆ అంశంలో సందేహాలను నివృత్తి చేయాలి. పిల్లల పట్ల తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని కాలాన్ని వృథా చేయకుండా చూడాలి. వేకువజాము, రాత్రి వేళల్లో సమయాన్ని సద్వినియోగం చేసుకునేలా చూడాల్సిన బాధ్యతను తల్లిదండ్రులే తీసుకోవాలి.

మంచి మార్కుల సాధనకు ఉపాధ్యాయుల మార్గనిర్దేశం

ప్రాజెక్టులతో విషయ పరిజ్ఞానం మెరుగు



భౌతికశాస్త్రం పాఠ్యాంశాలను చక్కగా ఆకళింపు చేసుకోవాలి. కృత్యాల ద్వారా పాఠాన్ని అవగాహన చేసుకోవాలి. 1,2,3,7,8,9,10,11,12 చాప్టర్లపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి. వీటిల్లో నాలుగు రెండు మార్కుల ప్రశ్నలు ఎక్కువగా వస్తాయి. ప్రాజెక్టులను చక్కగా చేయటం వల్ల విషయ పరిజ్ఞానం పెరుగుతుంది. గతం కంటే భిన్నంగా బిట్ పేపర్ ఉంది. ఎక్కువ మాదిరి ప్రశ్న పత్రాలు సాధన చేయాలి. బొమ్మలు, సమస్యల మీద దృష్టి సారించాలి.

– టి.శ్రీధర్, సైన్సు ఉపాధ్యాయుడు

కొత్తగా సమస్యల్ని సృష్టించి సాధన చేయాలి



గణితంలో ప్రతి అధ్యాయానికి సూత్రాలను గుర్తుంచుకోవాలి. సమస్యల్లో అంకెలను మార్చి ఇచ్చినా చేసే విధంగా తర్ఫీదు పొందాలి. ప్రతి సమస్యకు ముందుగా దత్తాంశం, ఏం కనుక్కోవాలో సమస్యకు సంబంధించిన సూత్రం, విలువలను ఆ సూత్రంలో ప్రతిక్షేపించడం, ఆపై సరైన విధానంలో సాధించడం, చివరిగా ముగింపు ఇవ్వడాన్ని మరిచిపోకూడదు. సమస్యలను ఎక్కువగా సాధన చేయాలి. 8వ అధ్యాయంలో ఇచ్చిన సిద్ధాంతాలు, 8, 9 అధ్యాయాల్లో ఇచ్చిన నిర్మాణాలు, 3,4 అధ్యాయాల్లో ఇచ్చిన గ్రూపులను చక్కగా అభ్యాసం చేయాలి. ప్రతి అధ్యాయంలో నిర్వచనాలు, సూత్రాలు సిద్ధాంతాలతో కూడిన భావనను ప్రణాళిక ప్రకారం చదివితే బిట్ పేపర్‌ను విద్యార్థి సమర్థంగా చేయగలుగుతారు. కొత్తగా సమస్యలను సృష్టించి వాటిని చక్కగా సాధన చేయాలి.

– బి.ఆర్.మూర్తి, గణిత ఉపాధ్యాయుడు

మాదిరి ప్రశ్నపత్రాల సాధనతో మేలు



నిరంతరం సమగ్ర మూల్యాంకనం విద్యార్థి సృజనాత్మకను అంచనా వేసేలా ఉంటుంది. ప్రశ్నపత్రం ఆసాంతం చదివి అర్థం చేసుకుని పరీక్ష రాయగలగాలి. బట్టీ విధానం పనికిరాదు. చేతి రాతను అభివృద్ధి చేసుకోవాలి. మాదిరి ప్రశ్న పత్రాలను సాధన చేయాలి. అలాగే పదికి పది పాయింట్లు సాధించాలంటే అన్ని సబ్జెక్టుల్లో 91పైగా మార్కులు రావాలి. ఒక్క సబ్జెక్ట్‌లో 91 మార్కులకు తగ్గినా 10 పాయింట్లు కేటాయించే అవకాశం ఉంటుంది. అయితే ఫార్మెటివ్, సమ్మెటివ్ అసెస్‌మెంట్లలో పూర్తి స్థాయిలో మార్కులు సాధించాలి.

– ఏ.ఎస్.నాయుడు, ప్రధానోపాధ్యాయుడు, కె.కాలనీ పాఠశాల

మంచి మార్కులకు బాటలు.. బాషాభాగాలు



ఆంగ్ల పాఠ్య పుస్తకాన్ని క్షుణ్ణంగా చదివి భాషాభాగాలను చక్కగా సాధన చేయాలి. అంతర్గత భాషా భాగాలను తెలుసుకుని చదవాలి. వ్యాకరణం, లేఖలు సంభాషణలు, డేటా ఎంట్రీపై దృష్టి సారించాలి. విషయ పరిజ్ఞానం కలిగి ఉండాలి.

–పి.లావణ్య, ఆంగ్లం ఉపాధ్యాయిని

ఆకట్టుకున్న విశాల సత్సంగం

అక్కయ్యపాలెం, న్యూస్‌టుడే: అక్కయ్యపాలెంలో సోమవారం సాయంత్రం సంత్ నిరంకారి మిషన్ ఆధ్వర్యంలో విశాల సత్సంగం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంఘం విశాఖ జిల్లా అధ్యక్షులు ప్రేమ్‌జీ ముఖ్యఅతిథిగా పాల్గొని భక్తులకు హరదేవ్‌జీ మహారాజ్ బోధనలను వినిపించారు. కొత్త ఏడాదంతా సుఖశాంతులతో సాగాలని ఆయన పేర్కొన్నారు. ప్రతి మనిషీ బ్రహ్మ జ్ఞానాన్ని, నిరంకారతత్వాన్ని తెలుసుకొని జీవించాలన్నారు. ముఖ్యంగా గురు చరణాలను స్మరించి పవిత్రమైన నీటిని చరణామృతంగా భావించాలన్నారు. పి.వి.రావు, రత్నాకర్, సత్యనారాయణరాజు, విస్సుమహాత్మ, రాము, గణేష్, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.



ప్రసంగిస్తున్న ప్రేమ్‌జీ.. పాల్గొన్న భక్తులు

నామినేటెడ్ పోస్టులు ఇవ్వాలంటూ వినతి

తాటిచెట్లపాలెం, న్యూస్‌టుడే : పార్టీ కోసం కష్టపడి పని చేస్తున్న సీనియర్ తెదేపా కార్యకర్తల సేవలను గుర్తించి వారికి నామినేటెడ్ పోస్టులు ఇవ్వాలని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి గంటా శ్రీనివాసరావుకు 35వ వార్డు తెదేపా నాయకులు విజ్ఞప్తి చేశారు. సోమవారం మంత్రిని కలుసుకున్న వార్డు తెదేపా నాయకులు పార్టీ కోసం ముప్పై ఏళ్లుగా పని చేస్తున్నా ఇంత వరకు గుర్తించి తగిన పదవులు కేటాయించ లేదని వాపోయారు. పార్టీ కోసం పనిచేసిన నాయకులు, కార్యకర్తలకు తగిన గుర్తింపు ఇస్తుందని, అవసరమైనప్పుడు నామినేటెడ్ పదవులు ఇస్తామని మంత్రి తెలిపారు. 35వ వార్డు తెదేపా నాయకులు సింగంపల్లి అమ్మోరు, దయాల్ ఈశ్వరరావు, జోగ మహేష్, సూర రమణ, బండ దేముడు తదితరులు పాల్గొన్నారు.



మంత్రి గంటా శ్రీనివాసరావును కలుసుకున్న తెదేపా నాయకులు

చెత్తకుండీ సమస్యకు పరిష్కారం

తాటిచెట్లపాలెం, న్యూస్‌టుడే : ముప్పై ఒకటో వార్డు తాటిచెట్లపాలెం గ్యాస్ గొడౌన్ వద్ద రహదారికి అడ్డంగా ఏర్పాటు చేసిన చెత్త కుండీని ఎట్టకేలకు అధికారులు తొలగించారు. ఈ చెత్తకుండీని రోడ్డు మధ్యలో అడ్డంగా పెట్టడంతో ఇక్కడ ట్రాఫిక్‌కు అంతరాయం కలుగుతోంది. దీంతో పాటు ఇక్కడ చెత్తా చెదారం పేరుకు పోవడంతో పారిశుద్ధ్యం క్షీణించి తీవ్రస్థాయిలో దుర్గంధం వెలువడుతుండేది. దీంతో ఇటువైపు పాదచారులు ముక్కు మూసుకొని రావాల్సి వచ్చేది. ఈ సమస్యపై ఇటీవల ఈనాడులో 'రాకపోకలకు నిత్యం ఇబ్బందే' శీర్షికన కథనం ప్రచురించడంతో అధికారులు స్పందించారు. ఈ చెత్తకుండీను రోడ్డు మధ్యలోంచి తీసివేసి అక్కడున్న డ్రైనేజీ పక్కన ఏర్పాటు చేశారు.



తెదేపా క్యాలెండర్ ఆవిష్కరణ

మాధవధార, న్యూస్‌టుడే: తెలుగుదేశం పార్టీ ముద్రించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను బిర్లాకూడలి ఎన్టీఆర్ విగ్రహం వద్ద 39వ వార్డు తెదేపా నాయకులు సోమవారం ఆవిష్కరించారు. నూతన సంవత్సరంలో తెదేపా చేపడుతున్న సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించి, అందరికీ అవి అందేలా ప్రతి కార్యకర్త కృషి చేయాలని నాయకులు కోరారు. కార్యక్రమంలో నగర అధికార ప్రతినిధి సనపల పాండురంగారావు, తెలుగు యువత కార్యదర్శి మూల రాము, కార్యనిర్వాహక కార్యదర్శి పేడాడ సత్యనారాయణ, బీసీ కార్యదర్శి బత్తుల చక్రవర్తి, పి.రామరాజ్యం, ఎస్.రత్నకుమారితో పాటుగా పలువురు తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



బిర్లాకూడలి ఎన్టీఆర్ విగ్రహం వద్ద క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న తెదేపా నాయకులు

విశాఖ దక్షిణం

వేడుకగా శిక్షా దివస్

విశాలాక్షినగర్: దయాల్బాగ్ విద్యాకేంద్రం ప్రారంభ దినోత్సవం సందర్భంగా శిక్షాదివస్ (విద్యాదివస్) వేడుకలు విశాలాక్షినగర్ దయాల్‌నగర్‌లో సోమవారం విద్యార్థుల ఆనందోత్సాహాల మధ్య నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఏవీఎన్ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ ఆర్వీ రమణారావు మాట్లాడుతూ వృత్తివిద్య కోర్సులే కాక విలువలతో కూడిన విద్య అందిస్తున్న దయాల్బాగ్ విద్యాకేంద్రం సేవలు అభినందనీయమని అన్నారు.

అంతర్ వర్సిటీ పోటీలకు వైద్య విద్యార్థుల ఎంపిక

వన్‌టౌన్, న్యూస్‌టుడే: గీతం డీమ్డ్ వర్సిటీ, ఆంధ్ర విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో జరగనున్న టెన్నిస్, క్రికెట్ అంతర్ యూనివర్సిటీ పోటీలకు ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ తరఫున ఆడే జట్లకు ఎంపికైన ఆంధ్ర వైద్య కళాశాల విద్యార్థులను ప్రిన్సిపల్ డాక్టర్ పి.వి.సుధాకర్ అభినందించారు. టెన్నిస్ పోటీలు ఈనెల 2 నుంచి 4 వరకూ గీతం ఆవరణలో జరగనున్నాయి. టెన్నిస్ పోటీలకు వైద్యకళాశాల విద్యార్థిని ఎం.సత్యదీప ఎంపికయ్యారు. ఈనెల 3 నుంచి 15 వరకు జరగనున్న క్రికెట్ పోటీల్లో హెల్త్ వర్సిటీ తరఫున ఆడే జట్టులో వైద్యకళాశాలకు చెందిన ఎస్.షణ్ముఖ ఎంపికయ్యారు. ఇద్దరు విద్యార్థులను ప్రిన్సిపల్ అభినందించారు. కార్యక్రమంలో ఉప ప్రిన్సిపాళ్లు డాక్టర్ పద్మావతి, డాక్టర్ సి.జయరాజ్, క్రీడల అధికారి ఎం.ఎస్.ఎన్.పాత్రుడు పాల్గొన్నారు.



పోటీలకు ఎంపికైన విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపల్ డాక్టర్ సుధాకర్, ఇతర వైద్యాధికారులు

ఇలా మారదాం...

ఆశల వసంతానికి స్వాగతం పలుకుదాం

న్యూస్‌టుడే, మహారాణిపేట

ఒక్కసారి గత ఏడాదిని నెమరు వేసుకుంటే... ఎన్నో విజయాలు.. మరెన్నో అపజయాలు.. ప్రశంసలు.. అభిశంసనలు.. ఒక అడుగు పైకి.. మరో అడుగు కిందికి.. ఇలా అందరి జీవితాల్లో కనపించే ఉత్థాన పతనాలెన్నో ఉంటాయి. ఏదిఏమైనా గతించిన కాలం మోసుకొచ్చిన అనుభవాలన్నీ ఎన్నటికీ గుణపాఠాలే. గత ఏడాదిలో ఎదురైన అనుభవాలను నవ వత్సరంలో సరైన దిశలో జోడిస్తే .. సరికొత్త ఆలోచనలతో ఆహ్వానిస్తే.. జీవితంలో కొరకరాని సమస్యలపై సునిశిత దృష్టిని సారిస్తే.. ఇంకేముంది మన జీవితాల్లోకి కొంగొత్త వెలుగులు నింపినట్లే.. అందుకే మనం మారదాం... చుట్టూ ఉన్న వాతావరణాన్ని మార్చుకుందాం...



యువత మేలుకో...

✦ "బలమే జీవితం.. బలహీనతే మరణం" అన్న వివేకానందుని మాటలను నిరంతరం గుర్తు చేసుకుంటూ ముందుకు సాగితే నిస్సహాయత మన దరిచేరదు. వ్యక్తిగతంగా, కుటుంబ, సామాజిక పరంగా యువత సాధించాల్సింది ఎంతో ఉంది. విద్య, ఉద్యోగ పరీక్షల్లో విజయదుందుభి మోగించాలంటే నితంతర ప్రయత్నం, ప్రణాళిక, ఏకాగ్రత, లక్ష్య సాధనకు బలమైన అడుగులు వేయాల్సిందే.

✦ విద్య, ఉద్యోగ పరీక్షల్లో విజయం సాధించాలంటే సులువైన దారులు ఉండవు. మనం నమ్ముకోవాల్సింది మన కష్టాన్నే. ఇందుకుగాను క్రమం తప్పకుండా ప్రతీ రోజూ చదువుకోవడం, ప్రణాళికాయుతంగా పరీక్షలకు సిద్ధం కావడం. పరీక్షలు దగ్గర పడుతున్న కొలదీ చదివే గంటలు పెంచుకుంటూ పోవడం.. ఒత్తిడికి దూరంగా ఉండడం అలవరుచుకోవాలి.

✦ స్నేహాలు, షికార్లు తగ్గిద్దాం. మద్యం, సిగరెట్ తదితర దురలవాట్లకు నూతన సంవత్సరంలో చెక్ చెప్పేద్దాం. మంచి, నీతి, నిజాయితీని అలవరుచుకుందాం. ✦ "నేనూ.. నా కుటుంబం" అనేకంటే ' 'మనం.. మన దేశం" అన్న భావాన్ని పెంచుకుందాం. మానవత్వం, సోదరభావం మన ఆయుధాలుగా మార్చుకుందాం.

పిల్లలతో ఉందామిలా..



★ పిల్లలు అభంశుభం తెలియని వాళ్లు. మట్టి ముద్దలు. వీరిని మనం ఎలా తీర్చిదిద్దితే అలా మారిపోతారు. పోటీ ప్రపంచం మాయలో పడి చదువు చదువు అంటూ వారిపై ఒత్తిడి పెంచేస్తున్నాం. ఇల్లు, పాఠశాల, పుస్తకం, హోం వర్క్‌తోనే వారి బాల్యాన్ని నింపేస్తున్నాం.

★ చదువుకు నిర్దిష్ట సమయాన్ని కేటాయిద్దాం. కాసేపు ఆటలకు సమయం కేటాయించి వారి శారీరక వికాసానికీ పాటుపడదాం. వీటి ద్వారా మానసిక ఉల్లాసానికి తోడ్పడి తద్వారా చదువులో ముందుండేందుకు సాయపడుతుంది.

★ వారంలో ఒకటి రెండు రోజులు సంగీతం, నృత్యం, అబాకస్ తదితర తరగతుల్లో శిక్షణ ఇప్పిద్దాం. ఎందుకంటే ఇలాంటి సహపాఠ్య అంశాల్లో ప్రతిభ చూపితే పాఠ్యాంశాల్లో కూడా ముందుంటారు. వీటిలో చేర్పించేటప్పుడు వారి ఇష్టాయిష్టాలకు ప్రాధాన్యమివ్వాలి. ★ పిల్లల మనోభావాలను అర్థం చేసుకుందాం. అడిగిన ప్రతీ దాన్ని కొనివ్వకపోయానా సరే.. వారానికి ఓ సారి బీచ్‌కో, పార్కుకో, సినిమాకో తీసుకుపోదాం. వారికి ఆటవిడుపుగా ఉంటూ అన్ని అంశాలపై నూతనత్వం వస్తుంది.

మహిళలూ ఇలా చేయండి...




★ ఇంటి పని, వంట పని కొందరిదైతే.. వీటితో పాటు ఉద్యోగ, ఉపాధి బాధ్యతలతో మహిళలు నిత్యం ఒత్తిడిలో గడుపుతున్నారు. మహిళలు లేచింది మొదలు నిద్రకు ఉపక్రమించేంత వరకూ ఇంటి సేవలోనే నిమగ్నమవుతున్నారు.

★ గృహ నిర్వహణలో ప్రణాళిక అవసరం. ప్రణాళికాయుతంగా పనులు చేసుకుంటే అలసట, ఒత్తిడి దరిచేరదు. పనులు వాయిదా వేస్తే ఆ పని ముందుకు వచ్చి మానసిక ఒత్తిడి పెరుగుతుంది. ఇది ఆరోగ్యంపై కూడా ప్రభావం చూపుతుంది. ★ పిల్లలు, భర్త, అత్తమామలను సాకడంలో ఓర్పు, నేర్పు అలవరుచుకుందాం. ఊరికినే మాటల తూటాలు పేల్చకుండా ప్రశాంత చిత్తంతో పనులు సాగినివ్వండి.

★ సమస్యలు ఎదురయ్యేటపుడు మనలో మనం మథనపడే కంటే సమస్యలను సావధానంగా భర్తకు తెలియజేస్తే తప్పక సహకరించే అవకాశం ఉంటుంది. వీటికితోడు పనుల్లో కూడా సహకారం అందిస్తారు.

వృద్ధాప్యం శాపం కాదు..



✦ వయసు మీద పడుతున్న కొద్దీ ఛాదస్తం పెరుగుతుంది. ప్రతీ చిన్న విషయానికి ఆందోళన చెందుతుంటాం. ఓ వైపు శరీరం సహకరించకపోవడమూ సమస్యగానే ఉంటుంది. అయితే వృద్ధాప్యం శాపం కాదని.. అదో వరమని భావించి ముందుకు సాగుదాం. ✦ మానసికంగా దృఢంగా ఉండాలంటే వయసుకు తగ్గట్టుగా కొద్దిపాటి వ్యాయామం తప్పనిసరిగా చేద్దాం. నడక, చిన్నచిన్న వ్యాయామాలను జీవితంలో భాగం చేసుకుందాం.

✦ రోజులో ఎక్కువ భాగం ఆధ్యాత్మిక భావనలతో గడుపుదాం. భక్తితత్వాన్ని బోధించే పుస్తకాలు ఎంచుకుందాం. దీనిద్వారా సమయం ఇట్టే గడిచిపోతుంది.

✦ సమ వయస్కులతో స్నేహం చేద్దాం. వారితో మన కష్టసుఖాలు పంచుకుంటే మనసుకు ప్రశాంతత చేకూరుతుంది. నచ్చని విషయాలకు, నచ్చని వ్యక్తుల వద్దకు పోకుండా ఉంటే మనస్సుకు కష్టం కలగకుండా వ్యవహరిద్దాం. ✦ ఆహారపుటలవాట్లలో జాగ్రత్త పడదాం. మందులు, ఆరోగ్య పరీక్షలు, వైద్యుని సలహాలు తు.చ.తప్పకుండా పాటిద్దాం. ✦ ఇంట్లో చిన్నారులతో సరదాగా గడుపుదాం. వారితోపాటు మనం కూడా చిన్నపిల్లలం అయిపోదాం. ఇలా మన వృద్ధాప్యం శాపం కాదని.. వరమని నిరూపిద్దాం.

సంక్రాంతి కానుకల పంపిణీ

మహారాణిపేట, న్యూస్‌టుడే: పాతనగరంలోని 20వ వార్డు దండుబజార్‌లో సోమవారం లబ్ధిదారులకు చంద్రన్న సంక్రాంతి కానుకల పంపిణీ కార్యక్రమం జరిగింది. వార్డు తెదేపా అధ్యక్షుడు బొట్టా పరదేశియాదవ్ లబ్ధిదారులకు కానుకలు అందజేశారు. ఇందులో కిలో గోధుమ పిండి, అరకిలో చొప్పున కందిపప్పు, సెనగపప్పు, అరలీటర్ పామాయిల్, వంద గ్రాముల నెయ్యి తదితరాలను కార్డుదారులకు అందజేస్తున్నామన్నారు. వీటిని సంక్రాంతి పండుగ వరకు అందజేయనున్నట్లు తెలిపారు. కొత్తగా మంజూరైన కార్డుదారులకు కూడా వీటిని అందజేస్తామన్నారు. కార్యక్రమంలో నాయకులు వినయ్, సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.



సంక్రాంతి కానుకలు అందజేస్తున్న వార్డు అధ్యక్షుడు బొట్టా పరదేశియాదవ్

గాంధీ విగ్రహం ఆవిష్కరణ

వన్‌టౌన్, న్యూస్‌టుడే: జిల్లా పరిషత్ కూడలిలో ఏర్పాటు చేసిన గాంధీ విగ్రహాన్ని జెడ్పీ ఛైర్‌పర్సన్ లాలం భవాని భాస్కర్ సోమవారం ఆవిష్కరించారు. నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా దీన్ని ఆవిష్కరించి జాతిపిత చూపిన మార్గంలో పయనిస్తూ గ్రామాల అభివృద్ధి ఉద్యోగులంతా పాటుపడాలని ఆమె కోరారు. అనంతరం జెడ్పీ కార్యాలయ ఆవరణలో జరిగిన వేడుకల్లో పాల్గొన్నారు. పలువురు ఉద్యోగులు, అధికారులు, ఎంపీటీసీ, జెడ్పీటీసీ, గ్రామస్థాయి రాజకీయ నాయకులు జెడ్పీ ఛైర్‌పర్సన్‌ను కలిసి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో తెదేపా సీనియర్ నాయకులు లాలం భాస్కర్రావు, జెడ్పీ సీఈవో జయప్రకాష్‌నారాయణ తదితరులు పాల్గొన్నారు.



గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న జెడ్పీ ఛైర్‌పర్సన్ లాలం భవాని భాస్కర్

పార్టీ బలోపేతానికి కృషిచేయాలి

జగదాంబకూడలి, న్యూస్‌టుడే: పార్టీ బలోపేతానికి శక్తి వంచన లేకుండా కృషిచేయాలని వైకాపా నగర అధ్యక్షుడు మళ్ల విజయప్రసాద్ పిలుపునిచ్చారు. సోమవారం నగర పార్టీ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. వైకాపా 27వ వార్డు అధ్యక్షుడు బత్తిన నాగరాజు వెంకటేశ్వరస్వామి చిత్రపటాన్ని అందజేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు రాముమాస్టారు, సుందరం, కన్నస్వామి, వీరుబాబు, గంటా శ్రీను, నాయుడు పాల్గొన్నారు.



వైకాపా నగర అధ్యక్షుడు మళ్ల విజయప్రసాద్‌కు వెంకటేశ్వరస్వామి చిత్రపటాన్ని అందజేస్తున్న పార్టీ నాయకులు బత్తిన నాగరాజు

నేడు అమ్మవారికి అష్టదళ పాదపద్మారాధన

వన్‌టౌన్, న్యూస్‌టుడే: కనకమహాలక్ష్మి అమ్మవారికి మంగళవారం అష్టదళపాదపద్మారాధన పూజలను నిర్వహిస్తారు. ఉదయం 7 నుంచి 8 గంటల వరకూ ఆలయ అర్చకులు, వేదపండితుల సక్షమంలో పూజాదికాలు కొనసాగనున్నాయి. జనవరి 1వ తేదీ కొత్త సంవత్సర వేడుకలను పురస్కరించుకొని సోమవారం అమ్మవారిని పెద్ద సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు.

భక్తుల పట్ల మర్యాదతో మెలుగుతున్నాం: ఆలయంలో అమ్మవారి దర్శనాలకు వచ్చే భక్తుల పట్ల ఉద్యోగులు, సిబ్బంది మర్యాదతో మెలుగుతున్నారని ఈవో ఎస్‌జే మాధవి తెలిపారు. డిసెంబరు 30న మధ్యాహ్నం ఒక భక్తురాలు విధి నిర్వహణలో ఉన్న ఉద్యోగి పట్ల దురుసుగా ప్రవర్తించారని, ఈ మేరకు సీసీ కెమెరాలో నమోదైన దృశ్యాలు కూడా స్పష్టంచేస్తున్నాయన్నారు. ఈ ఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు చెప్పారు.



బియ్యం పంపిణీ చేస్తున్న ట్రస్ట్ సభ్యులు

పేదలకు బియ్యం పంపిణీ

నేరెళ్లకోనేరు(అల్లిపురం), న్యూస్‌టుడే: నగరంలోని అల్లిపురం దరి నేరెళ్లకోనేరు ప్రాంతంలో కె.ఎన్.ఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పేద వృద్ధ మహిళలకు బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ట్రస్ట్ ఛైర్మన్ కందుల నాగరాజు సోమవారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ తమ సంస్థ ఆధ్వర్యంలో ప్రతి నెలా 200 మంది వృద్ధ మహిళలకు బియ్యం అందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులకు కె.నళినీదేవి, పలువురు సభ్యులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న రిలే దీక్షలు

కార్పొరేషన్: మత్స్యకారులను ఎస్టీ జాబితాలో చేర్చాలని కోరుతూ మత్స్యకారుల ఎస్టీ సాధన సమితి ఆధ్వర్యంలో 6వ రోజు సోమవారం కూడా రిలే నిరాహార దీక్షలు కొనసాగాయి. ఏపీ మైకనైజ్డ్ బోటు ఆపరేటర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు పీసీ అప్పారావు మాట్లాడుతూ దేశంలో కొన్ని రాష్ట్రాల్లో ఎస్టీలుగా, ఎస్సీలుగా కొనసాగుతోన్న మత్స్యకారులను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మాత్రం బీసీల్లో ఉంచడం సరికాదన్నారు.

విశాఖ దక్షిణం



నేటి నుంచి జన్మభూమి సభలు

పూర్ణామార్కెట్, న్యూస్‌టుడే: 'జన్మభూమి-మావూరు' ద్వారా ప్రజల సమస్యలను పరిష్కంచడమే ధ్యేయంగా పని చేస్తామని దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ అన్నారు. మంగళవారం ఉదయం నుంచి ఇందిరా ప్రియదర్శిని మైదానంలో జరగనున్న అయిదో విడత జన్మభూమి కార్యక్రమానికి ఏర్పాట్లను దగ్గరుండి పరిశీలించారు. సుమారు 2 గంటల పాటు పరిసర ప్రాంగణాన్ని పరిశీలించిన ఆయన జీవీఎంసీ అధికారులతో సమావేశమయ్యారు. అన్ని ఏర్పాట్లు సక్రమంగా పూర్తి చేయాలని, ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అనంతరం 25వ వార్డు నాయకురాలు కొల్లి సింహాచలం ఆధ్వర్యంలో ముద్రించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జీవీఎంసీ పీడీ శ్రీనివాసన్, జోనల్ కమిషనర్ చక్రధర్ రావు, ఈఈ గణేష్‌కుమార్, డీఈఈ రమేష్, ఏఈ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.


జీవీఎంసీ అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వాసుపల్లి

పనిచేయని బోరింగ్... గతుకులమయమైన రహదారులు... ప్రమాదకరంగా మారిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్... రోడ్లపై చెత్తాచెదారం... తరచి చూస్తే ఎన్నెన్నో సమస్యలు. వీధికొకటి.. సందుకొకటిగా అల్లుకుపోయాయి. 'వాటిని పరిష్కరించరూ..'' అంటూ అధికారులకు కానీ, ప్రజాప్రతినిధులకు కానీ ఫిర్యాదుచేస్తే.. పట్టించుకునే నాథుడే లేడని స్థానికులు ఆవేదన చెందుతున్నారు. జగదాంబ కూడలి, సూర్యబాగ్ ప్రాంతాల్లో తిష్ఠవేసిన సమస్యల వైపు ఒక్కసారి చూస్తే...

– న్యూస్‌టుడే, జగదాంబకూడలి

పట్టించుకునేదెవరు? పరిష్కరించేదెవరు?

సమస్యలతో సతమతమవుతున్న ప్రజలు


నిరుపయోగంగా ఉన్న చేతిపంపు

జీవీఎంసీ 27వ వార్డు సింగ్‌హోటల్ కూడలి వద్ద గల 27/11 నెంబరు గల చేతిపంపు గత కొద్దికాలంగా పనిచేయడం లేదు. స్థానికంగా మురికవాడల ప్రాంతం ఉంది. సుమారు 50 కుటుంబాలు జీవిస్తున్నాయి. అలాగే ఎదురుగా దేవాలయం ఉంది. ఈ ప్రాంతానికి ఉన్న ఒకేఒక్క బోరు పనిచేయకపోవడంతో నీటి కోసం స్థానికులు కటకటలాడుతున్నారు. ఈ బోరును బాగుచేయాలని లేదా కొత్తదాన్నయినా నిర్మించాలని స్థానికులు కోరుతున్నారు.


విశ్వనాథ్‌రోడ్డు రహదారిలో చెత్తకుప్పలు

వీధుల్లో చెత్తకుప్పలు

డాబాగార్డెన్స్, అమరావతి హోటల్ సమీపాన విశ్వనాథ్ రోడ్డులో చెత్తకుండీ లేనికారణంగా వ్యర్థాలను రహదారులు, పక్కనే ఉన్న మురుగుకాల్వల్లో వేసేస్తున్నారు. దీంతో నడవడానికి వీల్లేకుండా పరిస్థితి నెలకొంది. చెత్తకుప్పలు ఈగలు, దోమల ఉత్పత్తి కేంద్రాలుగా తయారవుతున్నాయి. తీవ్ర దుర్గంధం వెలువడుతోంది. ఇక్కడ చెత్తకుండీ ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

ప్రమాదకరంగా విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్

లీలామహల్ థియేటర్ నుంచి సరస్వతి పార్కుకు వెళ్లే రహదారిలో ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ప్రమాదకరంగా ఉంది. ఇక్కడ ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌కు ఎటువంటి రక్షణగోడ లేదు. ట్రాన్స్‌పార్మర్‌కు ఉన్న విద్యుత్ తీగలు చిన్నారులకు అందినంత ఎత్తులో వేలాడుతున్నాయి. పైగా నిత్యం వందలాది మంది ఈ రోడ్డు గుండా నడుస్తుంటారు. అలాగే స్థానికంగా సినిమా థియేటర్లు కూడా ఉన్నాయి. సినిమాలు విడిచిపెట్టేటప్పుడు జనాలు గుంపులుగా ట్రాన్స్‌ఫార్మర్ వైపే వస్తుంటారు. ఎప్పుడు ఎలాంటి ప్రమాదం జరుగుతుందోనని స్థానికులు భయాందోళనలు చెందుతున్నారు.



గతుకుల రోడ్డును పట్టించుకోండి

డాబాగార్డెన్స్‌లోని లలితాకాలనీ రోడ్డు పూర్తిగా గతుకులమయంగా మారింది. సుమారు మూడు కిలోమీటర్ల మేర ఇలాగే ఉంది. దీంతో వాహన రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. సాక్షాత్తు మాజీ ఎమ్మెల్యే నివాసముంటున్న రోడ్డులోనే పరిస్థితి ఇలా ఉంటే.. ఇక సామాన్యులు బతికే వీధులను ఎవరు పట్టించుకుంటారని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.


గతుకులమయంగా మారిన లలితాకాలనీ రోడ్డు

పలకలు లేకుండా ఎలా?

జీవీఎంసీ 20వ వార్డు ప్రకాశరావు వద్ద ఉన్న సెయింట్‌ఆంథోని చర్చి, పాఠశాల ప్రహరీకి ఆనుకొని ఉన్న అరకిలోమీటరు మురుగు కాల్వకు ఎక్కడా పలకలు లేవు. దీంతో కొన్నిసార్లు కాల్వలు పొంగిపోయి మురుగునీరు రోడ్ల పైకి ప్రవహిస్తోంది. చిన్నారులు స్కూల్‌కు వెళ్లేటప్పుడు ఈ కాల్వకు ఆనుకొని ఉన్న కాలిబాట మీద నడుస్తుంటారు. వర్షాలు పడేటప్పుడు మురుగు కాల్వలు నిండిపోతుంటాయి. దీంతో చిన్నారులు కాల్వలో పడి ప్రమాదాల పాలవుతున్నారు.

డీసీఐ ఉద్యోగుల దీక్షలు

మహారాణిపేట, న్యూస్‌టుడే: డ్రెడ్జింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా(డీసీఐ) ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా ఉద్యోగులు, కార్మికులు చేస్తోన్న రిలే నిరాహార దీక్షలు సోమవారం నాటికి 35వ రోజుకు చేరుకున్నాయి. నేవల్ డాక్‌యార్డు సంఘం సభ్యులు దీక్ష శిబిరానికి వచ్చి ఉద్యోగులకు సంఘీభావం తెలిపారు. సంఘ నాయకులు వెంకటరావు మాట్లాడుతూ లాభాల్లో ఉన్న సంస్థను ప్రయివేటుపరం చేయడం తగదన్నారు. ఇలా ప్రయివేటీకరించుకుంటూ పోతే దేశంలో ప్రభుత్వ రంగ సంస్థలేవీ మిగలవన్నారు. ఈ సందర్భంగా 'సేవ్ డీసీఐ' అంటూ దీపాలతో ప్రదర్శన ఆకట్టుకుంది.


నిరసన కార్యక్రమంలో పాల్గొన్న ఉద్యోగులు

పూజలు... శుభాకాంక్షలు

నియోజకవర్గంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

ఆశీలుమెట్ట(కార్పొరేషన్), న్యూస్‌టుడే: నూతన సంవత్సర వేడుకలు దక్షిణ నియోజకవర్గంలో ఘనంగా జరిగాయి. దేవుడి ఆశీస్సుల కోసం ఆశీలుమెట్టలోని సంపత్ వినాయగర్ ఆలయానికి భక్తులు పోటెత్తారు. సోమవారం ఉదయం 5 గంటల నుంచి భక్తులు భారీగా చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంత్రి గంటా శ్రీనివాసరావు కుటుంబ సమేతంగా ఆలయానికి విచ్చేసి పూజలు చేశారు. కలెక్టర్ ప్రవీణ్‌కుమార్, సీఎంఆర్ అధినేత మావూరి వెంటక రమణ, ఇతర అధికారులు, వీజేఎఫ్ అధ్యక్షుడు గంట్ల శ్రీనుబాబు తదితరులు స్వామివారిని దర్శించుకున్నారు.


కమిషనర్ హరినారాయణన్‌ను కలిసి శుభాకాంక్షలు తెలుపుతున్న గుర్తింపు సంఘం నాయకులు

జీవీఎంసీ కమిషనర్‌కు శుభాకాంక్షలు

కార్పొరేషన్: నూతన సంవత్సరం సందర్భంగా కమిషనర్ హరినారాయణన్‌ను అధికారులు, అనధికారులు, గుత్తేదారులు, కార్మిక, ఉద్యోగ సంఘాల నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ప్రధాన ఇంజినీరు దుర్గాప్రసాద్, ప్రధాన పట్టణ ప్రణాళికాధికారి విద్యుల్లత, రాష్ట్ర పట్టణ ప్రణాళిక సాంకేతిక అధికారుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు వెంకటేశ్వరరావు, డీసీపీలు సురేష్, ప్రభాకర్, రాంబాబు, యూసీడీ పీడీ శ్రీనివాసన్, ఇతర అధికారులు కమిషనర్‌ను కలిసినవారిలో ఉన్నారు. గుర్తింపు సంఘం అధ్యక్షుడు ఎం.ఆనందరావు, వీఎంసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వి.వి.వామనరావు, సీఐటీయూ నాయకులు సుబ్బారావు, వెంకటరెడ్డి, గుత్తేదారుల సంక్షేమ సంఘం నాయకులు వీరారెడ్డి, గొంప చంద్రమౌళి, సాధూరావు తదితరులు కమిషనర్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

మరిన్ని విజయాలు సాధించాలి

వన్‌టౌన్: కొత్త సంవత్సరంలో కాంగ్రెస్ పార్టీ మరింతగా పుంజుకుని విజయాలు సాధిస్తుందని పీసీసీ ప్రధాన కార్యదర్శి ద్రోణంరాజు శ్రీనివాస్ ఆకాంక్షించారు. సోమవారం తన నివాసంలో జరిగిన నూతన సంవత్సర వేడుకల్లో పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు. నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు బెహరా భాస్కర్రావు, నగర మహిళా విభాగ అధ్యక్షురాలు పేడాడ రమణకుమారి, యువజన విభాగం, ఇతర అనుబంధ విభాగాల నాయకులు ద్రోణంరాజును కలిసి పుష్పగుచ్ఛాలు అందించి వేడుకలు జరిపారు.

క్రీస్తు మార్గంలో నడవాలి

జ్ఞానాపురం, న్యూస్‌టుడే: క్రీస్తు క్రీస్తు జీవించి చూపిన సన్మార్గంలో ప్రతిఒక్కరూ నడవాలని పునీత పేతురు ప్రధాన దేవాలయం విచారణకర్తలు ఫాదర్ సిహెచ్.రాజ్‌కుమార్ పేర్కొన్నారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని చర్చిలో ప్రత్యేక దివ్యబలిపూజ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. సాయంత్రం చర్చి మైదానంలో ఫ్యాన్సీ ఫేట్‌ను పీపీసీ అధ్యక్షుడు బి.శేషుబాబు, కార్యదర్శి బి.జోసఫ్, కోశాధికారి నమ్మి మరియదాసు ఆధ్వర్యంలో నిర్వహించారు.


దివ్యబలిపూజను అర్పిస్తున్న ఫాదర్ రాజ్‌కుమార్

విశాఖ పశ్చిమం

కొనసాగుతున్న రిలే దీక్షలు

కార్పొరేషన్, న్యూస్‌టుడే: మత్స్యకారులను ఎస్టీ జాబితాలో చేర్చాలని కోరుతూ మత్స్యకారుల ఎస్టీ సాధన సమితి ఆధ్వర్యంలో 6వ రోజు సోమవారం కూడా రిలే నిరాహార దీక్షలు కొనసాగాయి. ఏపీ మెకనైజ్డ్ బోట్ ఆపరేటర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు పీసీ అప్పారావు మాట్లాడుతూ దేశంలో కొన్ని రాష్ట్రాల్లో ఎస్సీలుగా, ఎస్టీలుగా కొనసాగుతోన్న మత్స్యకారులను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మాత్రం బీసీల్లో ఉంచడం సరికాదన్నారు.

ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే : ఏయూ ఇంజినీరింగ్ కళాశాల క్రీడా మైదానంలో జరుగుతున్న డ్వాక్రా బజారుకు పెద్దఎత్తున సందర్శకులు తరలి వస్తున్నారు. ఈ సందర్భంగా ప్రతి రోజు సాయంత్రం వేళ సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతున్నాయి. ఆంగ్ల నూతన సంవత్సరం సందర్భంగా సోమవారం రాత్రి వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. వీటిని పెద్ద ఎత్తున స్థానికులు వీక్షించారు.

పాకెట్ క్యాలెండరు విడుదల

సింధియా, న్యూస్‌టుడే: హిందుస్థాన్ షిప్‌యార్డులో తెదేపాకి అనుబంధ సంఘంగా కొనసాగుతున్న తెలుగునాడు ట్రేడ్ యూనియన్ పాకెట్ క్యాలెండరుని సోమవారం పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. తెదేపాకి అనుబంధంగా కార్మికసంఘ విభాగం నిరంతరం శ్రమించాల్సి ఉందని పేర్కొన్నారు. అనంతరం కార్యవర్గ సభ్యులు ఎమ్మెల్యేకి కొత్త ఏడాది శుభాకాంక్షలు తెలిపారు. టీఎన్‌టీయూసీ అధ్యక్షులు ఎం.వి.రమణమూర్తి అధ్యక్షతన కార్యకర్తలు వెలగ నాగేశ్వరరావు, పాత్రో, గొట్టి వాడ నరసింగరావు, పాత్రో, రమేష్, నారాయణరావు, రామకృష్ణ, ఆదిబాబు తదితరులు ఉన్నారు.



పాకెట్ క్యాలెండరుని విడుదల చేస్తున్న ఎమ్మెల్యే గణబాబు

సీఎం సహాయ నిధి అందజేత

మర్రిపాలెం, న్యూస్‌టుడే: నగరంలోని మర్రిపాలెం 40వ వార్డు మహారాణివీధిలో గత ఏడాది వినాయకచవితి రోజున హత్యకు గురైన కీసెట్టి రాజు కుటుంబానికి సోమవారం పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు చేతుల మీదుగా ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రూ.80,000 నగదు చెక్కుని అందించారు. రాజు భార్య కీసెట్టి స్వర్ణకుమారికి చెక్కు, ధ్రువపత్రాల్ని అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆపత్కాలంలో తెదేపా ప్రభుత్వం పేదల వెన్నంటి ఉంటుందన్నారు. కార్యక్రమంలో 40వ వార్డు తెదేపా కార్యదర్శి ఎస్.జ్ఞానేష్, నాయకులు హాజరయ్యారు.

నేటి నుంచి పశ్చిమంలో జన్మభూమి

సింధియా, న్యూస్‌టుడే: విశాఖ పశ్చిమ నియోజకవర్గంలో మంగళవారం నుంచి జనవరి 11 వరకు 12 వార్డుల్లో జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహించేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. ఇందుకోసం అధికారులు తేదీల వారీగా వార్డుల్లో జన్మభూమి షెడ్యూల్‌ని విడుదల చేశారు. షెడ్యూల్‌లో వివరాలు ఇలా ఉన్నాయి.

తేదీ	వార్డులు	ప్రాంతాలు
02 జనవరి	43/36	ఉదయం: ఆర్టీపేట, సాయంత్రం: కంచరపాలెం మెట్టు
03 జనవరి	67	బాజీ జంక్షను
04 జనవరి	49	త్రినాథపురం
05 జనవరి	41	తుమ్మడిపాలెం
06 జనవరి	66	వెంకటాపురం (వెంకటపాలెం)
07 జనవరి	42	న్యూ కరాస సాయిబాబా గుడి
08 జనవరి	48	జనతాకాలనీ దుర్గాగుడి
09 జనవరి	45/46	ఉదయం: ఏకేసీ కాలనీ, సాయంత్రం: అజంతా కాలనీ
10 జనవరి	47	కొత్తనక్కవానిపాలెం
11 జనవరి	68	ప్రశాంతి నగర్



పశ్చిమ నియోజకవర్గ చిత్రపటం

పేదలకు వస్త్రదానం

మర్రిపాలెం, న్యూస్‌టుడే: పశ్చిమ నియోజకవర్గంలోని 41వ వార్డు ఊర్వశి కూడలిలోని మీట్‌యు ఛారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో సోమవారం నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా సేవా కార్యక్రమాలు నిర్వహించారు. 120 మంది పేదలకు దుప్పట్లు, మహిళలకు చీరల పంపిణీ చేపట్టారు. ట్రస్టు సేవా కార్యక్రమాల్లో భాగంగా ఊర్వశికూడలి, కంచరపాలెం ప్రాంతాల్లోని పేదలకు ప్రస్తుత చలిగాలుల నుంచి రక్షణగా దుప్పట్లు, పేద మహిళలకు చీరలు అందించామని తెలిపారు. కార్యక్రమంలో ట్రస్టు ప్రతినిధులు, సభ్యులు పాల్గొన్నారు.



పేదలకు దుప్పట్లు అందిస్తున్న మీట్‌యు ఛారిటబుల్ ట్రస్టు ఛైర్మన్ కె.సుదర్శన్

శిరస్త్రాణ వినియోగంపై అవగాహన

సింధియా, న్యూస్‌టుడే: పారిశ్రామిక ప్రాంతంలో శ్రీహరిపురానికి చెందిన యువకుడు ధర్మేంద్ర శిరస్త్రాణం ధరించాలని కోరుతూ సోమవారం ద్విచక్ర వాహనంపై హైదరాబాద్‌కి ప్రయాణం మొదలెట్టాడు. ఈ సందర్భంగా ఆ యువకుడు మాట్లాడుతూ చాలామంది శిరస్త్రాణం కొనింట్లో దాచుకుంటున్నారని, ధరించకపోవడం వల్లే పలువురు ప్రాణాలను పోగొట్టుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశాడు. దీనివల్ల ఒనగూరే ప్రయోజనాలను పౌరులకి అవగాహన కలిగించడమే ఉద్దేశంగా ఈ పర్యటన సాగుతుందని తెలిపాడు. మార్గమధ్యంలో ముఖ్య పట్టణాల్లో స్థానికులకి అవగాహన కలిగించేందుకు కృషి చేస్తానని చెప్పాడు.



శిరస్త్రాణంపై అవగాహన కల్పనకు ప్రయాణిస్తున్న ధర్మేంద్ర

రోగుల సేవలకి వాహనం వితరణ

సింధియా, న్యూస్‌టుడే: రోగులకి సేవలందించేందుకు గాను పీవీ ఛారిటబుల్ ట్రస్టు సోమవారం ప్రత్యేక వాహనాన్ని వితరణ ఇచ్చింది. మధ్యాహ్నం గుల్లలపాలెం పార్కు రహదారి వద్ద నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో మల్కాపురం సీఐ ఇ.కేశవరావు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సంపాదనే ధ్యేయంగా కాకుండా కష్టార్జితంలో కొంత మొత్తాన్ని పేదల సంక్షేమానికి వెచ్చించడం పీవీఎస్ ట్రస్టుకే దక్కుతుందని పేర్కొన్నారు. రాజకీయాలకి అతీతంగా గత మూడేళ్ల నుంచి విద్య, వైద్యం కోసం నిరీక్షించిన పేదలకి అండగా నిలవడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం రోగులను తరలించడానికి ప్రత్యేకంగా కొనుగోలు చేసిన వాహనాన్ని ఆయన ప్రారంభించారు. ప్రథమ చికిత్స కోసం ఫస్ట్ ఎయిడ్ బాక్స్‌ను, మందులను వాహనంలో ఉంచారు. కార్యక్రమంలో ట్రస్టు అధినేత పీవీ సురేష్, సభ్యులు ఎం.పెంటారావు, దుర్గాజీమ్ నిర్వాహకులు జి.శ్రీనివాసరావు, అనిల్, సంతోష్, భరత్, నాగూర్ తదితరులు పాల్గొన్నారు.



రోగుల కోసం వాహనాన్ని ప్రారంభించిన సీఐ కేశవరావు

షిప్‌యార్డు సీఎండీకి వినతి

సింధియా, న్యూస్‌టుడే: హిందుస్థాన్ షిప్‌యార్డు సీఎండీ రియర్ అడ్మిరల్ శరత్‌బాబుని సోమవారం రిటైర్డ్ ఎంప్లాయిస్ కొత్త ఏడాది సందర్భంగా కలిసి సమస్యలపై విజ్ఞప్తి చేశారు. తొలుత సోమవారం 48వ వార్డు వెంకన్నపాలెంలోని సీటూ కార్యాలయంలో రిటైర్డ్ ఎంప్లాయిస్ సంఘ సభ్యులు కొత్త ఏడాదిని పురస్కరించుకుని ప్రత్యేక విందుని ఏర్పాటు చేసుకున్నారు. ఈ సమావేశంలో వారి సమస్యలపై కాసేపు చర్చించుకున్నారు. అనంతరం సంఘ సభ్యులు సీఎండీని కలిసి కొత్త ఏడాది శుభాకాంక్షలు తెలిపారు. రావాల్సిన బకాయిలను గుర్తుచేశారు. సమస్యలపై సీఎండీ సానుకూలంగా స్పందించి పదిహేను రోజుల్లో భరోసాకి హామీ ఇచ్చారని సంఘ సభ్యులు తెలిపారు. ఎస్కే హుస్సేన్ అధ్యక్షతన సీఎండీని కలిసిన వారిలో సంఘ పెద్దలు బి.సత్యానందరావు, టి.తాతారావు, సన్యాసిరావు, వెంకటేశ్వరరావు తదితరులు ఉన్నారు.



షిప్‌యార్డు సీఎండీని కలిసిన రిటైర్డ్ ఎంప్లాయిస్

చంద్రన్న కానుక తనిఖీ

సింధియా, న్యూస్‌టుడే: చంద్రన్న కానుక సామాగ్రి పంపిణీని సోమవారం పారిశ్రామిక ప్రాంతంలో రాష్ట్ర ఆహార సంఘం తనిఖీలు చేపట్టింది. సాయంత్రం జీవీఎంసీ 46వ వార్డు పిలకవానిపాలెంలోని చౌకడిపో 291ని సంఘ సభ్యులు ఎల్.బి.వెంకటరావు సందర్శించారు. చంద్రన్న కానుకల పంపిణీలో తలెత్తుతున్న సమస్యలపై లబ్ధిదారులను నేరుగా అడిగి తెలుసుకున్నారు. కానుకలో సామాగ్రి వస్తువుల నాణ్యత, పరిమాణం తదితర అంశాలను పరిశీలించారు. ఆయన వెంట విశాఖ నగర సర్కిలు-3 పౌర సరఫరాల విభాగం సహాయ అధికారి భీమశంకర్‌తోపాటు రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు యోగి, మహేష్ తదితరులు ఉన్నారు.



పిలకవానిపాలెంలో చంద్రన్న కానుక సామగ్రిని పరిశీలిస్తున్న ఫుడ్ కమిషన్ సభ్యుడు వెంకటరావు

మద్యం తాగిన వాహనదారులపై కేసుల నమోదు

సింధియా, న్యూస్‌టుడే: కొత్త ఏడాది సందర్భంగా ఆదివారం రాత్రి నుంచి సోమవారం తెల్లవారుజాము అయిదు గంటల వరకు పారిశ్రామిక ప్రాంతంలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టారు. ఉదయం వరకు జరిగిన తనిఖీల్లో మూడు కార్లు, ఒక వ్యానుతోపాటు మరో 17 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకుని యజమానులపై కేసులు నమోదు చేశామని మల్కాపురం ట్రాఫిక్ పోలీసులు తెలిపారు. ఈ తనిఖీల్లో మల్కాపురం సీఐ ఇ.కేశవరావు, ఎస్సైలు త్రినాథరావు, నెమరంబాబు, దాలిబాబు, ఇతర సిబ్బంది ఉన్నారు.

పెదవాల్తేరు : కొత్త సంవత్సర వేడుకల్లో పోలీసులు నిర్వహించిన వాహన తనిఖీల్లో 106 మద్యం కేసులు నమోదయ్యాయి. అప్పూఘర్, హెచ్.బి.కాలనీ పామ్‌బీచ్, ఎంవీపీ డబుల్‌రోడ్డు, ఆల్ ఇండియా రేడియో పరిసర ప్రాంతాల్లో పోలీసులు ఆదివారం రాత్రి నిర్వహించిన తనిఖీల్లో 106 మంది వాహనదారులపై కేసులు నమోదు చేసినట్లు ట్రాఫిక్ సి.ఐ దుర్గాప్రసాదరావు తెలిపారు.

ఘనంగా పౌరాణిక పద్యనాటక పోటీలు

మద్దిలపాలెం : రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో ఉత్తరాంధ్ర పౌరాణిక పద్యకళాకారుల సంక్షేమ సేవా సంఘం ప్రథమ వార్షికోత్సవం సోమవారం పిఠాపురం కాలనీ కళాభారతి ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించారు. రాష్ట్రవ్యాప్తంగా 45 మంది కళాకారులు వివిధ పౌరాణిక పద్యనాటిక ఏకపాత్రాభినయ పోటీల్లో పాల్గొన్నారు. పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కళా హాస్పిటల్ అధినేత డాక్టర్ పి.వి.రమణమూర్తి, నిర్వాహకులు బి.రాములు, వంకాయల మారుతీప్రసాద్, ఎం.దామోదరరావులు పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు.



పౌరాణిక పద్యనాటక, ఏకపాత్రాభినయ పోటీల్లో పాల్గొన్న కళాకారులు

విశాఖ పశ్చిమం

గోపాలపట్నంలో సినిమాలు

నరసింహ: **జుమాంజీ,** శ్రీనరసింహ: **2 కంట్రీస్**
శంకర: **ఎంసీఏ (మిడిల్ క్లాస్ అబ్బాయి),** సుకన్య: **మళ్లీరావా,**
సౌజన్య: **హలో,** సత్యం: **ఒక్క క్షణం,** మౌర్య: **ప్రాజెక్ట్-జెడ్**
శ్రీహరిపురంలో సినిమాలు : ఎస్వీసీ లిఖిత: **ఎంసీఏ (మిడిల్ క్లాస్ అబ్బాయి)**



నూతనోత్సాహం

2018కి కేరింతలతో స్వాగతం పలికిన యువత



ఆదివారం అర్ధరాత్రి వేళ నృత్యం చేస్తున్న యువతీయువకులు

మల్కాపురం, న్యూస్‌టుడే: కొత్త సంవత్సరానికి ఘనంగా స్వాగతం పలుకుతూ పారిశ్రామిక ప్రాంతం ప్రకాష్‌నగర్ అంబేడ్కర్ కల్చరల్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో యూత్ సభ్యుల సందడి చేశారు. ఆదివారం అర్ధరాత్రి ఆనందం తారస్థాయికి చేరింది. కొందరు రోడ్లపై ద్విచక్రవాహనాలతో రయ్యిమంటూ తిరిగితే.. మరికొందరు వీధుల్లో ఆటపాటలతో అదరగొట్టారు. మహిళలు, యువతులు ఇళ్ల ముందు రంగవల్లులను తీర్చిదిద్ది ఆకట్టుకున్నారు.

కుర్రకారు కబడ్డీ కేక

49వ వార్డు మల్కాపురం గాంధీజీ వీధిలో యంగ్ బాయ్స్ ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి కబడ్డీ టోర్నీ నిర్వహించారు. వ్యాపారవేత్త అప్పలరెడ్డి, బూస సుకన్య, వార్డు తెదేపా మహిళా అధ్యక్షురాలు సర్వసిద్ధి శ్రీలక్ష్మి ముఖ్య అతిథులుగా హాజరై టోర్నీని ప్రారంభించారు. ఆరు జట్లు పాల్గొన్న ఈ పోటీలు అర్ధరాత్రి దాటేంతవరకూ కొనసాగాయి. గాంధీజీ వీధి మైదానంలో విద్యుత్తు కాంతుల నడుమ కుర్రకారు కబడ్డీ కేక పెట్టించారు. విజేతలుగా నిలిచిన మల్కాపురం యాదవ్‌వీధి యంగ్ బాయ్స్ యువకులకు నిర్వాహకులు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు కాకి పోలిరెడ్డి, సర్వసిద్ధి శ్రీనివాసరావు, ఆర్మీ శ్రీను, బాబురావు, పైడిరాజు పాల్గొన్నారు.

సింధియా, న్యూస్‌టుడే: కొత్త ఏడాదిని పురస్కరించుకుని సోమవారం హిందూ దేవాలయాలు, క్రైస్తవ మందిరాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీహరిపురం గణేష్ మందిరం, గుల్లలపాలెం హరిహర క్షేత్రంలో ఉదయం నుంచి కొత్త ఏడాది నేపథ్యంలో భక్తులు సందర్శించారు. పారిశ్రామిక ప్రాంతంలో హిమాచల్‌నగర్, ములగాడ కాలనీ, కొత్తనక్కవానిపాలెం, ఆర్కేపురంలోని చర్చిల్లో ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం కొన్ని చర్చిల్లో కొత్త ఏడాది వేడుకల్లో ప్రేమపూర్వక విందుని ఏర్పాటు చేశారు. చర్చిల్లో పోటీలు నిర్వహించి పిల్లలకి, యువకులకి ప్రత్యేకంగా బహుమతులను అందజేశారు. ఆర్కేపురం మిలీనియం క్లాసిక్ వద్ద హెచ్‌పీ మార్కెటింగ్ విభాగం ప్రతినిధి ఎం.సత్యవాసు కేకుని కోసి సిబ్బందికి పంచారు.



ఇరుజట్ల మధ్య ఉత్సహంగా సాగుతున్న కబడ్డీ టోర్నీ



మిలీనియం క్లాసిక్ వద్ద కొత్త ఏడాది వేడుకల్లో పాల్గొన్న సిబ్బంది

ఎన్ఏడీ కూడలి, న్యూస్‌టుడే: ఎన్ఏడీ కొత్తరోడ్డులోని రామకృష్ణ పాఠశాలలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. పాఠశాల డైరెక్టర్ కృష్ణారెడ్డి కేకును కోసి సిబ్బంది, విద్యార్థులకు పంచి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. పాఠశాల ప్రిన్సిపల్ రవీంద్రుడు, సిబ్బంది పాల్గొన్నారు.

క్రీడా స్ఫూర్తిని పెంపొందించుకోవాలి

మల్కాపురం, న్యూస్‌టుడే: ప్రతిఒక్కరూ క్రీడాస్ఫూర్తిని పెంపొందించుకోవాలని వార్డు తెదేపా అధ్యక్షుడు మజ్జి సోమేష్ అన్నారు. 49వ వార్డు పరిధిలోని అంబేడ్కర్ ఎస్సీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కొత్త సంవత్సరాన్ని పురస్కరించుకొని ఆదివారం అర్ధరాత్రి వరకూ చిన్నారులు, యువత, మహిళలకు ఆటలపోటీలు నిర్వహించారు. ప్రతిభ కనబర్చిన వారికి సోమవారం సాయంత్రం బహుమతులు ఇచ్చారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన సోమేష్, వైకాపా రాష్ట్ర ఎస్సీసెల్ కార్యదర్శి మాటూరి చిన్నారావు పాల్గొన్నారు. కార్యక్రమంలో రావాడ అప్పారావు, పూండి మల్లేశ్వరావు, జీజే ప్రసాద్, డి.త్రినాథ్ పాల్గొన్నారు.



లక్ష్మీకి బహుమతిని అందిస్తున్న తెదేపా నేత సోమేష్, ఇతర ప్రముఖులు

గాంధీ విగ్రహం ఆవిష్కరణ

వన్‌టౌన్, న్యూస్‌టుడే: జిల్లా పరిషత్ కూడలిలో ఏర్పాటు చేసిన గాంధీ విగ్రహాన్ని జెడ్పీ ఛైర్‌పర్సన్ లాలం భవాని భాస్కర్ సోమవారం ఆవిష్కరించారు. నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా దీన్ని ఆవిష్కరించి జాతిపిత చూపిన మార్గంలో పయనిస్తూ గ్రామాల అభివృద్ధి ఉద్యోగులంతా పాటుపడాలని ఆమె కోరారు. అనంతరం జెడ్పీ కార్యాలయ ఆవరణలో జరిగిన వేడుకల్లో పాల్గొన్నారు. పలువురు ఉద్యోగులు, అధికారులు, ఎంపీటీసీ, జెడ్పీటీసీ, గ్రామస్థాయి రాజకీయ నాయకులు జెడ్పీ ఛైర్‌పర్సన్‌ను కలిసి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో తెదేపా సీనియర్ నాయకులు లాలం భాస్కర్రావు, జెడ్పీ సీఈవో జయప్రకాష్‌నారాయణ తదితరులు పాల్గొన్నారు.



గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న జెడ్పీ ఛైర్‌పర్సన్ లాలం భవాని భాస్కర్

పార్టీ బలోపేతానికి కృషిచేయాలి

మల్కాపురం, న్యూస్‌టుడే: వైకాపా బలోపేతానికి కార్యకర్తలు కృషిచేయాలని పార్టీ నగర అధ్యక్షులు మళ్ల విజయప్రసాద్ అన్నారు. సీతమ్మధారలోని పార్టీ కార్యాలయంలో పలువురు నాయకులు, కార్యకర్తలు సోమవారం మళ్లకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో 45వ వార్డు వైకాపా అధ్యక్షులు గుండపు నాగేశ్వరావు, కలిదిండి బద్రీనాథ్, రామ్మోహన్‌రెడ్డి, పీలా అనంత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం మళ్ల మాట్లాడుతూ పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు.

ఎన్ఏడీ కూడలి: కష్టపడి పనిచేసేవారికి పార్టీలో గుర్తింపు ఉంటుందని వైకాపా నగర అధ్యక్షుడు మళ్ల విజయప్రసాద్ అన్నారు. 67వ వార్డు వైకాపా నాయకులు ఆధ్వర్యంలో నగరంలో ఆయన కార్యాలయంలో సోమవారం నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన కేకు కోసి అందరికీ పంచారు.

క్రీస్తు మార్గంలో నడవాలి

జ్ఞానాపురం, న్యూస్‌టుడే: క్రీస్తు క్రీస్తు జీవించి చూపిన సన్మార్గంలో ప్రతిఒక్కరూ నడవాలని పునీత పేతురు ప్రధాన దేవాలయం విచారణకర్తలు ఫాదర్ సిహెచ్.రాజ్‌కుమార్ పేర్కొన్నారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని చర్చిలో ప్రత్యేక దివ్యబలి పూజ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. సాయంత్రం చర్చి మైదానంలో ఫ్యాన్సీ ఫేట్‌ను పీపీసీ అధ్యక్షుడు బి.శేషుబాబు, కార్యదర్శి బి.జోసఫ్, కోశాధికారి నమ్మి మరియదాసు ఆధ్వర్యంలో నిర్వహించారు.

జీవీఎంసీ కమిషనర్‌కు శుభాకాంక్షలు

కార్పొరేషన్: నూతన సంవత్సరం సందర్భంగా కమిషనర్ హరినారాయణన్‌ను అధికారులు, అనధికారులు, గుత్తేదారులు, కార్మిక, ఉద్యోగ సంఘాల నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ప్రధాన ఇంజినీరు దుర్గాప్రసాద్, ప్రధాన పట్టణ ప్రణాళికాధికారి విద్యుల్లత, రాష్ట్ర పట్టణ ప్రణాళిక సాంకేతిక అధికారుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు వెంకటేశ్వరరావు, డీసీపీలు సురేష్, ప్రభాకర్, రాంబాబు, యూసీడీ పీడీ శ్రీనివాసన్, ఇతర అధికారులు కమిషనర్‌ను కలిసినవారిలో ఉన్నారు. గుర్తింపు సంఘం అధ్యక్షుడు ఎం.ఆనందరావు, వీఎంసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వి.వి.వామనరావు, సీఐటీయూ నాయకులు సుబ్బారావు, వెంకటరెడ్డి, గుత్తేదారుల సంక్షేమ సంఘం నాయకులు వీరారెడ్డి, గొంప చంద్రమౌళి, సాధూరావు తదితరులు కమిషనర్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ 4 నుంచి నగరంలో నిర్వహించనున్న స్వచ్ఛ సర్వేక్షణ్‌కు సహకరించాలని, బహిరంగ విసర్జన జరగకుండా చూడాలని ఆయన ఆకాంక్షించారు.

మరిన్ని విజయాలు సాధించాలి

వన్‌టౌన్: కొత్త సంవత్సరంలో కాంగ్రెస్ పార్టీ మరింతగా పుంజుకుని విజయాలు సాధిస్తుందని పీసీసీ ప్రధాన కార్యదర్శి ద్రోణంరాజు శ్రీనివాస్ ఆకాంక్షించారు. సోమవారం తన నివాసంలో జరిగిన నూతన సంవత్సర వేడుకల్లో పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

కాలనీ కబుర్లు

★ నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకొని ఎన్ఏడీ కొత్తరోడ్డు పరిసర ప్రాంతాల్లో ఉన్న పలు చర్చ్‌లలో క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.

★ సాకేతపురంలో కుక్కలు గుంపులుగా తిరుగుతూ స్థానికులపై దాడి చేస్తున్నాయి. వాటిని అరికట్టాలని అధికారులను స్థానికులు కోరుతున్నారు.

★ ఏపీఎస్ఈబీ కాలనీలో కాల్వల్లో పూడికలు తొలగించకపోవడంతో అవి దుర్వాసనను వెదజల్లుతున్నాయి.

★ వినోద్‌నగర్‌లో గెడ్డ ఆధునికీకరణ పూర్తయ్యి ప్రజలకు అందుబాటులోకి వచ్చాయి.

★ గాంధీనగర్‌లో రహదారి మరమ్మతులు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

– న్యూస్‌టుడే, ఎన్ఏడీ కూడలి

డీసీఐ ఉద్యోగుల దీక్షలు

మహారాణిపేట, న్యూస్‌టుడే: డ్రెడ్జింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా(డీసీఐ) ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా ఉద్యోగులు, కార్మికులు చేస్తోన్న రిలే నిరాహార దీక్షలు సోమవారం నాటికి 35వ రోజుకు చేరుకున్నాయి. నేవల్ డాక్‌యార్డు సంఘం సభ్యులు దీక్ష శిబిరానికి వచ్చి ఉద్యోగులకు సంఘీభావం తెలిపారు. సంఘ నాయకులు వెంకటరావు మాట్లాడుతూ లాభాల్లో ఉన్న సంస్థను ప్రయివేటుపరం చేయడం తగదన్నారు. ఇలా ప్రయివేటీకరించుకుంటూ పోతే దేశంలో ప్రభుత్వ రంగ సంస్థలేవీ మిగలవన్నారు. దీనివల్ల జాతి ప్రయోజనాలకు తీవ్ర విఘాతం కలుగుతుందని అభిప్రాయపడ్డారు. కేంద్ర పభుత్వం స్పందించకుంటే ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ సందర్భంగా 'సేవ్ డీసీఐ' అంటూ దీపాలతో ప్రదర్శన ఆకట్టుకుంది.



నిరసన కార్యక్రమంలో పాల్గొన్న ఉద్యోగులు

నేడు అమ్మవారికి అష్టదళ పాదపద్మారాధన

వన్‌టౌన్, న్యూస్‌టుడే: కనకమహాలక్ష్మి అమ్మవారికి మంగళవారం అష్టదళపాదపద్మారాధన పూజలను నిర్వహించారు. ఉదయం 7 నుంచి 8 గంటల వరకూ ఆలయ అర్చకులు, వేదపండితుల సక్షమంలో పూజాదికాలు కొనసాగనున్నాయి. జనవరి 1వ తేదీ కొత్త సంవత్సర వేడుకలను పురస్కరించుకొని సోమవారం అమ్మవారిని పెద్ద సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు.

భక్తుల పట్ల మర్యాదతో మెలుగుతున్నాం

ఆలయంలో అమ్మవారి దర్శనాలకు వచ్చే భక్తుల పట్ల ఉద్యోగులు, సిబ్బంది మర్యాదతో మెలుగుతున్నారని ఈవో ఎస్‌జే మాధవి తెలిపారు. డిసెంబరు 30న మధ్యాహ్నం ఒక భక్తురాలు విధి నిర్వహణలో ఉన్న ఉద్యోగి పట్ల దురుసుగా ప్రవర్తించారని, ఈ మేరకు సీసీ కెమెరాలో నమోదైన దృశ్యాలు కూడా స్పష్టంచేస్తున్నాయన్నారు. ఈ ఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు చెప్పారు.